ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 15.04.2025 | సంపుటి : 11 సంచిక : 266 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## తెలంగాణలో పోరాటాలన్నీ
# భూమికోసమే



హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ధరణి పోర్టల్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొంగులేటి తదితరులు..

### భూరికార్డు అత్యంత ప్రాధాన్యం

'ధరణి'తో ఎన్నో సమస్యలు.. అందుకే 'భూభారతి' తెచ్చాం

పోర్టల్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్

రైతులకు నష్టం చేసిన చేసిన 'ధరణి'ని పక్కన పడేశాం: మంత్రి పొంగులేటి

ఈ పోర్టల్ ఓ మైలురాయి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



### అంబేడ్కర్‌కు సీఎం ఘన నివాళి

'గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్' బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలి

అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

పై వార్తల వివరాలు 2 లో

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో జరిగిన పోరాటాలన్నీ భూమి చుట్టూ తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'జల్.. జంగిల్.. జమీన్' నినాదంతో కుమురంభీమ్ పోరాడితే.. భూమి కోసం, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య,

మిగతా 2లో..



ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం..

# తెలంగాణ

దీనిపై అన్ని పార్టీలు ప్రగల్భాలు పలికాయి.. కానీ ఏదీ ముందుకెళ్లలేదు

మా ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టి సాధించాం

మంత్రులు ఉత్తమ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ

హైదరాబాద్(జనంసాక్షి): సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు మాట్లా డారు. తొలుత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవో విడుదల చేసి మొదటి కాపీని సీఎం రేవంత్‌రెడ్డికి అందించామన్నారు. "ఎస్సీ వర్గీకరణపై గతంలో అసెంబ్లీలో అన్ని పార్టీల వారు మాట్లాడారు. కానీ ఏ పార్టీ కూడా దీన్ని ముందుకు తీసుకెళ్లలేదు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చాక ప్రక్రియను వేగవంతం చేశాం. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసుకుని ముందుకెళ్లాం. కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయి.. వాటిని ఎంతో అధ్యయనం చేశాం"

మిగతా 2లో..

## భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, తాగునీటి సరఫరాల్లో
# నిర్లక్ష్యం సహించబోం

ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు 3500 మందిని ఎంపిక చేయండి

కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి):భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సీఎం రేవంత్ కలెక్టర్లను వివరించారు. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమావేశం ముగిసింది. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని, జిల్లాలోని ప్రతీ మండలంలో

మిగతా 2లో..

# ఎన్నోఏళ్ల పోరాటం వల్ల ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

అమలు చేస్తూ మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర్వులు



హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం

మిగతా 2లో..

## 15న తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం

సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన భేటి

భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు,ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చ

పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు సమాచారం

హైదరాబాద్(జనంసాక్షి): ఈ నెల 15న కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా

మిగతా 2లో..

# ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తిచేస్తాం

ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు తాగు,సాగు నీరందిస్తాం

కులగణన దేశానికి రోల్‌మోడల్ • బీసీలకు 42% రిజర్వేషన్‌పై తీర్మానం

రూ. 9వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఉపాధి

56 వేల నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చాం : ఉపముఖ్యమంత్రి భట్టి

మంచిర్యాల ప్రతినిధి (జనంసాక్షి):గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు, బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరాదరణకు గురైన ప్రాణహిత, చేవెళ్ల సాగు నీటి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్క ప్రారంభించారు. పూలమాల వేసి నివాళులర్పించారు.

మిగతా 2లో..





కంచగచ్చిబౌలి భూముల వివాదం

## సుప్రీంలో రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ-, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల

మిగతా 2లో..

## పర్యావరణ విధ్వంసంలో
# కాంగ్రెస్ బిజీ


మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు

హైదరాబాద్ కంచగచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు

అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది

హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

చండీఘడ్(జనంసాక్షి):అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని మోదీ స్పందించారు.



మిగతా 2లో..



### గచ్చిబౌలి భూములపై ప్రధాని అసత్యాలు మాట్లాడుతున్నారు

వివరాలు తెలుసుకోకుండా విమర్శలు సరికాదు

మండిపడ్డ ఎంపి చామల కిరణ్

2లో



## కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు నరకలేదు

జంతువులను కూడా చంపలేదు

తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని సమాధానం చెప్పాలి

రాష్ట్ర భాజపా నేతలు ఆయనకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు

రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని బద్నాం చేయొద్దు :శ్రీధర్‌బాబు

హైదరాబాద్(జనంసాక్షి):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్పికొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా

మిగతా 2లో..

బెల్జియంలో భారత వజ్రాల వ్యాపారి

# మెహుల్ ఛోక్సీ అరెస్టు



భారత్ అభ్యర్ధన మేరకు అదుపులోకి తీసుకున్న ఆ దేశ పోలీసులు

బ్రస్సెల్స్(జనంసాక్షి): ప్రముఖ వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని బెల్జియం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఒక నివేదికలో వెల్లడించారు. భారత సీబీఐ అధికారులు కోరిక మేరకు మెహుల్ ఛోక్సీ బెల్జియం పోలీసులు శనివారం అరెస్ట్ చేసినట్టు తెలిపారు. రూ. 13,500 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసం కేసులో మెహుల్‌పై అభియోగాలు ఉన్న నేపథ్యంలో అతడిని అప్పగించాలని భారత్ కోరింది. ఈ నేపథ్యంలోనే అతడిని అరెస్ట్ చేసినట్టు తెలిసింది.

మిగతా 9లో..

## విదేశాల్లో ఛోక్సీ స్టోరీలు అంతాఇంతాకాదు

9లో

## నిప్పుతో చెలగాటమాడొద్దు

యూనస్‌కు హసీనా హెచ్చరిక

న్యూఢిల్లీ(జనంసాక్షి):బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చర్యలను మాజీ ప్రధాని షేక్ హసీనా దుయ్యబట్టారు. నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్నే దహించి వేస్తుందని హెచ్చరించారు.

మిగతా 2లో..

## భాజపా- ఆర్‌ఎస్‌ఎస్‌లు అంబేడ్కర్‌కు శత్రువులు

మోదీ ప్రభుత్వంలో రాజ్యాంగ నిర్మాతకు గౌరవం అనేది మాటలకే పరిమితం: ఖర్గే



న్యూఢిల్లీ(జనంసాక్షి):కేంద్రంలోని మోదీ సర్కార్, ఆర్‌ఎస్‌ఎస్‌లపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు.అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం నరేంద్రమోదీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. భాజపా- ఆర్‌ఎస్‌ఎస్‌లు రాజ్యాంగ

మిగతా 2లో..

## భారాసపై కక్షతో కాళేశ్వరంను నిర్లక్ష్యం చేస్తున్నారు

ఇది కాలం పెట్టిన శాపం కాదు.. కాంగ్రెస్ శఠగోపం

అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం

దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి : కేటీఆర్



హైదరాబాద్(జనంసాక్షి):కాంగ్రెస్ అంటే కరవు.. కరవు అంటే కాంగ్రెస్ అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ఎద్దేవా చేశారు. భారా సపై కక్షతో కాళేశ్వరం పంపులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. "సాగునీరు లేక పొలాలు ఎండుతున్నాయి.. తాగునీరు లేక గొంతులు తడారుతున్నాయి. నిర్లక్ష్యంతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పక్కన పెట్టారు. పక్కన కృష్ణమ్మ ఉన్నా ఫలితమేమీ లేకపాయె. ఇది కాలం పెట్టిన శాపం కాదు.. తెలంగాణకు కాంగ్రెస్ పెట్టిన శఠగోపం. జాగో తెలంగాణ.. జాగో" అని కేటీఆర్ పేర్కొన్నారు.కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్

మిగతా 2లో..

## సుంకాల యుద్ధంలో విజేతలుండరు



వాణిజ్య విధానాలు కాపాడుకోవాలి: జిన్‌పింగ్

బీజింగ్(జనంసాక్షి):

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల చర్యలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్న నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇతర దేశాల సహకారం కూడగట్టేందుకు ప్రయత్ని స్తున్నారు. ఆగ్నేయాసియాలో పర్యటనలో భాగంగా సోమవారం వియత్నాం వెళ్లిన ఆయన వాణిజ్య, సుంకాల యుద్ధంలో విజేతలుండరని వ్యాఖ్యానించారు.ప్రపంచంలోనే భారీగా ఎగుమతులు చేస్తున్న దేశాల సరసన ఉన్న చైనాకు ట్రంప్ సుంకాల ప్రభావం అధికంగా ఉంటుంది. తాజాగా ట్రంప్ ఫోన్లు, కంప్యూటర్లు వంటి కొన్ని వస్తువులను సుంకాల నుంచి మినహాయించినప్పటికీ, రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాపై సుంకాలు తీవ్ర పరిణామాలను చూపుతాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. యూఎస్ చైనాపై 145% సుంకాలను

మిగతా 2లో..

## వాణిజ్య యుద్ధం మరింత తీవ్రం

అమెరికాకు కీలక ఎగుమతులు నిలిపేసిన చైనా

అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాల సరఫరా బంద్



బీజింగ్(జనంసాక్షి):అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రమైంది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది.దీంతో పశ్చిమ దేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్,

మిగతా 2లో..

### భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, తాగు నీటి సరఫరాల్లో

## నిర్లక్ష్యం సహించబోం

భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలని, ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్?ను అమలు చేయాలని, నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించండని అన్నారు. ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని, ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు.

### ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

అని తెలిపారు. ఇవాళ్టి నుంచి ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చిందని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. దళితుల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు ఉండకూడదన్నారు. "ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేసుకున్నాం. కొన్నివేల విజ్ఞప్తులు అందుకుని అధ్యయనం చేశాం. విద్య, ఉద్యోగాల్లో ఇకపై ఇచ్చే నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అమలవుతుంది. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నాం"అని రాజనర్సింహ తెలిపారు.

### ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తిచేస్తాం

అనంతరం మంచిర్యాల ఐబీ స్థలంలో నిర్మిస్తున్న మాతా,శిశు , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సందర్శించారు. మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించారు. ఆసుపత్రి ఎలా ఉండబోతోందో ఎమ్మెల్యే మంత్రులకు వివరించారు. మాతా శిశు ఆసుపత్రి గోదావరి సమీపాన కట్టవద్దని కోరినా గత పాలకులు వినిపించుకోలేదని భట్టి అన్నారు. పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఐబీ స్తలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చామని అనుకున్నట్లే నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. అక్కడ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ర్యాలీగా తీయగా ఆ ర్యాలీలో భట్టివిక్రమార్క పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభ లో ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్క ప్రసంగించారు . టీఆరెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తామని భరోసాను ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి కుల గణన చేపట్టి 42% బీసీలకు రిజర్వేషన్లు అమలు చేశామని పేర్కొన్నారు. కులగణన దేశానికి రోల్‌మోడల్ అని పేర్కొన్నారు. దళిత సామాజికవర్గ అభివృద్ధి కోసం ఎస్సీ వర్గీకరణ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చిన అతి తక్కువ కాలంలో 56వేల ఉద్యోగాలు నిరుద్యోగులకు ఇచ్చామని పేర్కొన్నారు .నిరుద్యోగ యువతకోసం తొమ్మిది 1000 కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్కీము తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. 13525 కోట్ల తో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు 2675 కోట్ల తో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు 500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంపై తనకు ఎంతో మమకారం ఉందని తన నియోజకవర్గ ము మధిర ఎంతో ఈ సెగ్మెంట్ అంతే ఇస్తామన్నారు. ప్రేమ్ సాగర్ రావుతో ఉన్న సాన్నిహిత్యంతో అభివృద్ధి కి తప్పకుండా సహకరిస్తామని అన్నారు. 765 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఐటి శాఖ మంత్రులు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ...ఏడాదిలోపు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాపాలనను తీసుకువచ్చామని తెలిపారు. మంచిర్యాల లో ఐటీ పార్కు కు నిధులు కేటాయిస్తామని చెప్పారు. మంచిర్యాల ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈసమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పాల్గొనగా, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ అధ్యక్షత వహించారు.

### భారాసపై కక్షతో కాళేశ్వరంను నిర్లక్ష్యం చేస్తున్నారు

ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం÷-ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశామన్నారు.

### తెలంగాణ పోరాటాలన్నీ

# భూమికోసమే



చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా శిల్పకళావేదికలో సీఎం మాట్లాడారు. భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించిందని గుర్తు చేశారు. సేకరించిన మిగులు భూములను ఇందిరాగాంధీ ప్రభుత్వం పేదలకు పంచిందని చెప్పారు."కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అధ్యయనం చేసి భూ చట్టాలను చేసింది. కానీ, గత పాలకులు ఉన్నపళంగా మంచి చట్టాన్ని రద్దు చేసి 'ధరణి' తీసుకొచ్చారు. అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైంది. అంబేడ్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాల రైతులకు అంకితం చేస్తున్నాం. రెవెన్యూ సిబ్బందిని గత సీఎం ఎన్నో రకాలుగా అవమానించారు. రెవెన్యూ సిబ్బంది అంటే.. ప్రజలను దోచుకునే వారిగా చిత్రీకరించారు. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. గ్రామాల్లో రైతుల సమస్యలను పరిష్కరించే ఉద్యోగులను తొలగించారు.'కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. 'ధరణి'ని బంగాళాఖాతంలో వేస్తుంద'ని ఆనాడే చెప్పాం. రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నా. రెవెన్యూ సిబ్బందిని దోషులుగా చూపే విధానానికి నేను పూర్తి వ్యతిరేకం. వారిని ఈ ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుంది. రైతుల హక్కులు కాపాడేందుకు అహర్నిశలు కృషి చేసిన రెవెన్యూ ఉద్యోగులు కూడా ఉన్నారు. ప్రభుత్వం, అధికారులు వేర్వేరు కాదు. రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వం కలిసి నడిస్తేనే ఏదైనా విజయవంతమవుతుంది. ప్రతి మనిషికి ఆధార్ వలే.. ప్రతి భూమికి భూధార్ తెస్తాం. ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో రిజిస్ట్రేషన్ చేద్దాం" అని సీఎం అన్నారు. కాగా ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ప్రయోగాత్మకంగా 4 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. మద్దూరు (నారాయణపేట జిల్లా), లింగంపేట (కామారెడ్డి), వెంకటాపూర్ (ములుగు), నేలకొండపల్లి (ఖమ్మం) మండలాలను ఎంపిక చేశారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు.

అందుకే 'ధరణి'ని పక్కన పడేశాం: పొంగులేటి

గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా ఉండలేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని ఆరోపించారు. "ధరణి ఆరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తెచ్చాం. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పడేశాం. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశాం. వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమ చట్టం రూపొందించాం. హరీశ్‌రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించాం. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు పెట్టాం" అని పొంగులేటి తెలిపారు.

'భూభారతి' ఓ మైలురాయి: భట్టి విక్రమార్క

ఏప్రిల్ 14 చరిత్రాత్మకమైన రోజని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అంబేడ్కర్ జయంతి రోజునే భూభారతి చట్టం అమల్లోకి వస్తోందని చెప్పారు. "దేశ చరిత్రలో ఇప్పటివరకు ఎన్నోచట్టాలు వచ్చాయి. తెలంగాణ చరిత్రలో భూభారతి చట్టం ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ధరణి పోర్టల్ రైతుల పాలిట శాపంగా మారింది. రైతుల హక్కులను కాలరాసేలా ధరణి పోర్టల్ ఉందని ఎన్నిసార్లు చెప్పినా.. భారాస ప్రభుత్వం వినలేదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

### మరింత సమర్థవంతంగా 'ప్రజాపాలన'

హైదరాబాద్(జనంసాక్షి): ప్రజల అర్జీలను పరిష్కరించడంలో విజయవంతంగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మరింత పారదర్శకమైన విధానాలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజాభవన్‌లో కొనసాగుతున్న ప్రజావాణి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయాలని చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమంపై డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిల్లో పరిష్కారమైనవి, పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలను ముఖ్యమంత్రి సమీక్షించారు. అర్జీల వివరాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వాటి అమలు పురోగతి పారదర్శకంగా అందరూ తెలుసుకునేందుకు వీలుగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించాలని సూచించారు.

### అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

**హైదరాబాద్(జనంసాక్షి):**భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు.

#### 15న తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం

చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు సమాచారమిచ్చారు.

### ఎన్నో ఏళ్ల పోరాటం వల్ల ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్-ఎ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్-బి లో మధ్యస్థ లబ్ధిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్- సిలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 'గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్' బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలి

**హైదరాబాద్(జనంసాక్షి):**

'గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్' బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలని కార్మిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా బిల్లు రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వారికి బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలన్నారు. బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టాలని.. ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని సీఎం ఆదేశించారు.సూచనలను తీసుకొని, వాటిని పరిశీలించి తుది ముసాయిదాను రూపొందించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్‌వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. కంపెనీలు, అగ్రిగేటర్లను సమన్వయం చేసేలా కొత్త చట్టం ఉండాలని చెప్పారు. ఈ నెల 25 నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలన్నారు. మే డే రోజున చట్టం అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మిక శాఖ ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

### సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు

స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు-మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-విద్యార్థులతో పాటు- ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు- నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

### భాజపా- ఆర్ఎస్ఎస్‌లు అంబేద్కర్‌కు శత్రువులు

నిర్మాతకు శత్రువులని కీలక వ్యాఖ్యలు చేశారు."మోదీ ప్రభుత్వంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితం. ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం వారికి లేదు. ఆయన వారసత్వంపై పెదవి విరుస్తున్నారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ ఏ డాంగే, వీడీ సావర్కర్‌లు కారణం. ఈ విషయాన్ని అంబేద్కర్ ఓ లేఖలో పేర్కొన్నారు" అని ఖర్గే వ్యాఖ్యానించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.దేశవ్యాప్తంగా కులగణన అవసరాన్ని ఖర్గే నొక్కి చెప్పారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలని అన్నారు. "రాజ్యాంగం.. పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుంది. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళుతున్నామన్నారు.

## కంచగచ్చిబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధాన మన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీ-ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

#### కంచగచ్చిబౌలి భూములపై ప్రధాని అసత్యాలు మాట్లాడుతున్నారు

**హైదరాబాద్(జనంసాక్షి):**కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని మోదీ వాస్తవాలకు దూరంగా మాట్లాడారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఇక్కడి బిజెపి నేతలు ఇచ్చిన తపపుడు సమాచారంతో మాట్లాడడం సరికాదన్నారు. నిజాలు తెలుసుకుని ఉంటే ఇలా మాట్లాడేవారు కాదన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంలో అందరూ అవాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. ఫేక్ వీడియోలు సృష్టించిన వారిపై ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ వేయగానే.. అందరూ వాటిని డిలీట్ చేశారని తెలిపారు. హరియాణా ప్రజలను ప్రధాని మోదీ తప్పుదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని దూషించాలని మోదీ ఈ విధంగా మాట్లాడుతున్నారు. తెలిసీ తెలియని సమాచారంతో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు మీ కార్యాలయం ద్వారా తెలుసుకొని మాట్లాడండి. సన్న బియ్యం, భూభారతి లాంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. బీసీ ప్రధాని అంటారు కదా.. మరి బీసీ కులగణన మీద మోదీ ఎందుకు మాట్లాడటం లేదని ఎంపి చామల ప్రశ్నించారు.

### పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావం్ణాన్ని కాపాడేం దుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంప దను నాశనం చేస్తు న్నారని మండిప డ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చి పోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమా నించిందని మండిపడ్డారు. రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసింద ని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు.

### సుంకాల యుద్ధంలో విజేతలుండరు

అమలు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో చైనా కూడా వెనక్కి తగ్గకుండా యూఎస్‌పై 125 శాతం సుంకాలు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆగ్నేయాసియాలోని వియత్నాంలో షీ జిన్‌పింగ్ పర్యటన ఆసక్తికరంగా మారింది. వియత్నాంపై కూడా యూఎస్ అధిక సుంకాలను అమలు చేస్తున్నట్లు తెలిపింది. 'ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రపంచంపై అమలు చేస్తున్న విధానానికి విరుద్ధంగా బాధ్యతాయుతమైన సూపర్ పవర్‌గా చైనా అవతరిస్తుంది' అని సింగపూర్‌కు చెందిన ఐఎస్ఈఏఎస్-యూసోఫ్ ఇషాక్ ఇన్‌స్టిట్యూట్ విజిటింగ్ ఫెలో గుయెన్ ఖాక్ గియాంగ్ అన్నారు.ఎగుమతులపై అమెరికా వాణిజ్య విధానాల వల్ల కలిగే నష్టాలను భర్తీ చేసుకోవడానికి చైనా ఇతర దేశాల సహకారాన్ని కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. వియత్నాం, చైనా అధికారిక మీడియాలో సంయుక్తంగా ప్రచురితమైన సంపాదకీయంలో షీ జిన్‌పింగ్ 'వాణిజ్య యుద్ధం లేదా సుంకాల యుద్ధంలో విజేతలు ఉండరు' అని రాశారు.

### వాణిజ్య యుద్ధం మరింత తీవ్రం

ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్లు కంపెనీలకు సమస్యలు ఎదురుకానున్నాయి. ఎగుమతులకు సంబంధించిన నిబంధనలను చైనా రూపొందిస్తోంది. అప్పటి వరకు చైనా పోర్టుల నుంచి మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేశారు. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఈ నిబంధనలు అమల్లోకి వస్తే కొన్ని కంపెనీలకు శాశ్వతంగా వీటి సరఫరా నిలిచిపోనుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదలు పెట్టిన వాణిజ్యయుద్ధానికి ప్రతి స్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెళుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి బీజింగ్ వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. అప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం టారిఫ్‌లను ట్రంప్ విధించారు. వీటిని కాకుండా పర్మినెంట్ మాగ్నెట్లు, ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేశారు. ఈ లోటును భర్తీ చేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది.

### నిప్పుతో చెలగాటమాడొద్దు..

అధికార దాహంతో విదేశీయులతో కలిసి దేశ పత నానికి యత్నించారని తీవ్ర ఆరోపణలు చేశారు బంగ్లాలోని తన మద్దతుదారులను ఉద్దేశించి హసీనా వర్చువల్‌గా మాట్లాడారు. ఈసందర్భంగా యూనస్‌ను స్వార్థపూరిత రుణదాత అని దుయ్యబట్టారు. "బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి అన్ని గుర్తులను చెరిపేస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు. వారికి గుర్తుగా అన్ని జిల్లాల్లో నిర్మించిన భవనాలను తగలబెడుతున్నారు. ఈ చర్యలను యూనస్ సమర్థించుకుంటున్నారా..? మీరు నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్ని దహించివేస్తుంది. ఆ వడ్డీ వ్యాపారి, అధికార, ధన దాహం కలిగిన స్వార్థపరుడు విదేశీయులతో కలిసి కుట్ర పన్నాడు. దేశాన్ని నాశనం చేయడానికి విదేశీ సంపదను ఉపయోగించాడు. అక్కడి రాజకీయ పార్టీలు అవామీ లీగ్ నాయకులపై దారుణాలకు ఒడిగడుతున్నాయి" అని మండిపడ్డారు. గతంలో కూడా ఆమె ఈతరహా వ్యాఖ్యలు చేశారు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని అన్నారు.

# సమసమాజ స్వాప్నికుడు అంబేద్కర్

- మంత్రి కొండా సురేఖ..
- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘనంగా నివాళులు...



**వరంగల్ ప్రతినిధి: ఏప్రిల్ 14(జనంసాక్షి):** సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ లతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమానత్వానికి శిల్పి,రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమేనని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక చారిత్రాత్మక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని అన్నారు. పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని సాధించు కుందామన్నారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని మంత్రి పిలుపునిచ్చారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను అగౌరవపరచడమా?

- కేసీఆర్ పై అక్కసుతోనే సీఎం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించలేదు
- ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహనీయులను అగౌరవ పరచడం ఏమాత్రం మంచిది కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహానికి బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ యాదవ్ మండల్, ఇతర నాయకులతో కలిసి ఆమె నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కేసీఆర్ గారి మీద అక్కసుతోనే ముఖ్యమంత్రి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి నివాళులర్పించలేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ గారి ఆనవాళ్లు చెరిపేస్తానని ముఖ్యమంత్రి చెప్పారు.. అందుకే ఆయన విగ్రహం వద్దకు రాలేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదన్న విషయం ముఖ్యమంత్రి గమనంలోకి తీసుకొని అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలని కేసీఆర్ ప్రభుత్వంలో అడుగులు వేశామన్నారు. అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నగరం నడిబొడ్డున కేసీఆర్ గారి ప్రభుత్వం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయించిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించలేదని, ముఖ్యమంత్రి, మంత్రులు అంబేద్కర్ విగ్రహానికి దండ వేయకుండా ఆయనను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మహనీయుడు విగ్రహం వద్ద లైట్లు కూడా వేయకుండా చీకట్లో మగ్గేలా చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం తీరును ప్రజాస్వామికవాదులంతా తప్పుబట్టిన తర్వాత ఈరోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా కేబినెట్ మంత్రులంతా వచ్చి దండవేయడాన్ని హర్షిస్తున్నామని అన్నారు.

# కోట్లాది మందికి అంబేద్కర్ జీవితం ఆదర్శణీయం

- బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రపంచ మేధావి భారతదేశ మొదటి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా దేశంలోనే మొదటిసారిగా ఏర్పాటుచేసిన 125 ఫీట్ల విగ్రహానికి ఘనమైన నివాళులు అర్పించిన మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర ...నేటి యువత అంబేద్కర్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు వారి పుస్తకాలను చదివి జీవితంలో ఉన్నత ఆశయాలు ఏర్పరుచుకుని అవి సాధించే క్రమంలో ముందుకు సాగాలని నిరాశ నిస్పృహలతో జీవితంలో వెనుకడుగు వేయవద్దని చెడు అలవాట్లకు బానిసలు కావద్దని ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రత్యేకత ఉంటుందని అది తెలుసుకొని లక్ష్యం కోసం ముందుకు సాగితే తప్పకుండా విజయం వస్తుందని ఆయన అన్నారు ప్రపంచంలో కోట్లాదిమందికి అంబేద్కర్ జీవితం ఆదర్శమని ఆయన అన్నారు.

# ఉప ముఖ్యమంత్రిని కలిసిన రామగుండం సీపీ



**నస్పూర్, ఏప్రిల్ 14, (జనంసాక్షి):** మంచిర్యాల పట్టణంలో పలు శంకుస్థాపనలు, జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనేందుకు హెలికాప్టర్ లో కలెక్టరేట్ లోని హెలిపాడ్ వద్దకు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.అనంతరం రామగుండం కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలపై పోలీసులు అవలంబిస్తున్న విధానాలను ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

# ఆదర్శ విద్యా సంస్థ విద్యార్థులు అన్ని రంగాల్లో వెలుగుతున్న వేళ



- పల్లె ప్రాంతాల్లో 35 సంవత్సరాలుగా రాణిస్తున్న విద్యాసంస్థ
- ఆదర్శలో అలరించిన వార్షికోత్సవ వేడుకలు

**కాటారం ఏప్రిల్ 14( జనం సాక్షి ):** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆదర్శ విద్యాసంస్థల అధినేత జనగామ కర్ణాకర్ రావు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ లో నిర్వహించిన 36వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఈ సందర్భంగా చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. యూకేజీ విద్యార్థులు ప్రీస్కూల్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా ఆదర్శ విద్యా సంస్థల అధినేత జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. 35 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ విద్యనందిస్తూ ఎంతో మంది విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

- పశువులకు సరైన దాణా పెట్టలేదు
- దాణా పేరుతో 78 లక్షలు నొక్కేశారు
- టిటిడి ఇవో శ్యామల రావు ఆరోపణ



**తిరుపతి,ఏప్రిల్14 (జనంసాక్షి) :** గత ప్రభుత్వ హయాంలో ... తిరుమల గోశాలలో గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టిటిడి ఈఓ శ్యామలారావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈఓ మాట్లాడుతూ ... గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారునీ, వ్యాధి సోకిన గోవులను...మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్‌ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి ... గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండుసార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని ఈవో శ్యామలరావు అన్నారు.నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు. పురుగులు పట్టేసి వినియోగించుకోలేని నీళ్లు పట్టిస్తారా విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమతించలేదు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా.. గోశాల ఆవరణలో చెల్లాచెదురుగా మెడిసిన్స్ పడేశారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు.గత ప్రభుత్వ హయాంలో తితిదే ఐటీ విభాగంలో ఉన్నతస్థాయి అధికారి నియామకంలో నిబంధనలు గాలికొదిలేశారు. జీఎం స్థాయి అధికారి నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐటీ విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయి. ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు. ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయి. అన్న ప్రసాదంలో నాణ్యత లోపించింది. స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు. రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు– చెల్లించారు. జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా. తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు. పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం. భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచామని ఈవో శ్యామలరావు తెలిపారు.

# ప్రేమించి పెళ్లి చేసుకున్నా.. చిత్రహింసలే

- గర్భిణి గొంతు నులిమి హత్యచేసిన భర్త

**విశాఖపట్టణం, ఏప్రిల్14 (జనంసాక్షి):** విశాఖనగరంలోని మధురవాడలో దారుణం చోటు చేసుకుంది. నిడు గర్భణిజ భరత్ చేతిలో హత్యకు గురయ్యింది. స్థానిక ఆర్టీసీ కాలనీలో నిండు గర్భిణి హత్యకు గురయ్యారు. పీఎంపాలెం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో జ్ఞానేశ్వర్, అతడి భార్య అనూష (27) నివసిస్తున్నారు. మూడేళ్ల క్రితం ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె 8 నెలల గర్భిణి. ఏదో విషయంలో సోమవారం ఉదయం వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో జ్ఞానేశ్వర్.. ఆమె గొంతు గట్టిగా నొక్కేశాడు. దీంతో ఆమె ఊపిరి అందక అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వెంటనే స్థానికుల సాయంతో ముందుగా ప్రైవేటు ఆస్పత్రికి, అక్కడి నుంచి కేజీహెచ్‌కు అతడే తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు– వైద్యులు ధ్రువీకరించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మనస్పర్థలు కారణంగా భార్య అనూషకు భర్త జ్ఞానేశ్వర్ మధ్య గొడవ తలెత్తింది. రెండు ఏళ్ల క్రితం వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. అంతలో ఈ ఘటన చోటు చేసుకుంది. కాగా.. ఈ అంశంపై తాజాగా ఆమె స్నేహితులు కీలక విషయాలు వెల్లడించారు. రెండేళ్ల క్రితం సింహాచలంలో లవ్ మ్యారేజ్ చేసుకున్నారని చెప్పారు. మృతురాలు అనూష తండ్రి చనిపోయారు, తల్లికి ఆరోగ్యం బాగోలేక మూడేళ్లగా కోమాలో ఉందన్నారు. జ్ఞానేశ్వర్ అతని కుటుంబ సభ్యులకు తెలియకుండా పెళ్లి చేసుకున్నాడు.. భార్యను బయటకు ఎక్కడికి తీసుకువెళ్లినా సరదాగా మెలిగేవాడు కాదు. జంటగా ఫొటోలు దిగుదామన్నా వద్దనేవాడు. గతంలో కూడా పలుమార్లు చంపడానికి ప్రయత్నించాడు.. ఫలుదాలో ఓసారి టాబ్లెట్స్ కలిపి చంపాలి అనుకున్నాడు.. మాకు సమాచారం వచ్చి వెళ్లే చూసే సరికి బెడ్ మీద విగత జీవిగా పడి ఉంది.. ఈ రోజు డెలివరీ ఉందని నిన్న ఫ్రెండ్స్ అందరికీ వీడియో కాల్ చేసింది.. రాత్రికి రాత్రి చున్నీతో గొంతు బిగించి చంపేశాడు. భర్త జ్ఞానేశ్వర్ ముఖంపై గోర్లతో రెక్కేసిన ఆనవాలు ఉన్నాయి.. అని బాధితురాలి స్నేహితులు వెల్లడించారు.

### భారీ వర్షాలతో వరదల్లో కొట్టుకుపోయిన కుటుంబానికి

# 5 లక్షల చెక్కు అందజేత



**భూపాలపల్లి , ఏప్రిల్ 14 (జనం సాక్షి):** అంబేద్కర్ జయంతి ఉత్సవాల సభలో మొరంచపల్లి గ్రామంలో 2023 జులై 27 తేదీన భారీ వర్షాలతో వరదల్లో కొట్టుకపోయినా గడ్డం మహాలక్ష్మి కుటుంబానికి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెక్కును అందజేయడం జరిగింది.నిబంధనల మేరకు ఏడు సంవత్సరాల వరకు శవం దొరకకపోతే ఎక్స్ గ్రేషియా ఇవ్వని నిబంధనలు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవచూపి ముఖ్యమంత్రి కి వారి కుటుంబ దీన పరిస్థితిని చెప్పి ఒప్పించి వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా ఐదు లక్షల చెక్ మంజూరు చేయించి ఇవ్వడం జరిగింది.ఈ విషయం తెలిసి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి చుక్క రమేష్ సూదాటి దేవేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి స్మార్ట్ పాయింట్‌పై కేసు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మంజూరునగర్ శివారులో గల రిలయన్స్ కంపెనీకి చెందిన స్మార్ట్ పాయింట్ పై వరంగల్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ కోర్టులో కేసు నమోదైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ కు చెందిన తడుక సుధాకర్ అనే కొనుగోలుదారుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మంజూరునగర్ లో గల రిలయన్స్ స్మార్ట్ పాయింట్ లో గత ఫిబ్రవరి నెలలో సరుకులు కొనుగోలు చేయగా, వస్తువుల బిల్లులో అదనంగా రూ.1285లు వేయడాన్ని గుర్తించడం జరిగింది. ఈ విషయమై స్మార్ట్ పాయింట్ మేనేజర్ ను, సిబ్బందిని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వలేదు. వెంటనే వినియోగదారుల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ సిరంగి గోవర్ధన్ ను ఫిర్యాదు చేయగా, స్మార్ట్ పాయింట్ కు వచ్చి తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా బిల్లులో ఉన్న రైస్ బ్యాగ్ కొనుగోలు దారునికి అప్పగించినట్లుగా లేదు. దీనిపై కొనుగోలుదారుడు అడ్వకేట్ చిర్ర రాధాకృష్ణ ను సంప్రదించి వరంగల్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ కోర్టులో కేసు వేయడం జరిగింది. అడ్వకేట్ చిర్ర రాధాకృష్ణ కొనుగోలు దారుని తరుపున వాదనలు వినిపించగా వాదనలు విన్న వినియోగదారుల ఫోరం కోర్టు చైర్మన్ సిసి నం. 51/25 నంబర్ గా కేసు నమోదు చేయడం జరిగింది. తదుపరి వాదన గురించి వచ్చే నెల 16 తేదీకి వాయిదా వేశారు.

# అమ్మాయిల్లో ఆనందానికి అవకాశం తగ్గుతోంది.!?



ఆనందానికి మించిన ఆరోగ్యం లేదు, సంతోషానికి మించిన సంపద లేదు. అంతే కాదు సేవకు మించిన స్వర్గం లేదు. ఎన్ని విజయాలు సాధించిన అంతిమ లక్ష్యం సంతోషమే కావాలి, అదే నిజమైన విజయం అవుతుంది.అమ్మాయిలకు ఎందులో సంతోషం ఉంటుందంటే? బాల్యము ఆహ్లాదకరంగా, ఆనందంగా సాగాల్సిన దశలో అనేక కట్టుబాట్లు నిబంధనలతో సంతోషానికి స్వేచ్ఛకు ఆ దశ స్థానం లేకుండా సాగిపోతుంది. పోనీ పెండ్లి అయిందంటే ఇక అంతా హ్యాపీనే అనుకుంటారు.కానీ సామాజిక అసమానతలు,లింగ వివక్ష అమ్మాయిల సంతోషానికి గండి కొడుతున్నాయని పరిశోధనలు చెబుతున్నాయి.కాబట్టి బాధ్యతలు సమానంగా పంచుకున్నప్పుడే ఆడవాళ్లకు అసలైన ఆనందం. ఆర్ట్ బెస్ట్ థెరపీలు గ్రూప్ యాక్టివిటీలో పాల్గొనడం వంటివి ఆడవాళ్ళలో సంతోషాన్ని పెంచుతాయి అంటున్నారు. ఒక హాస్య సన్నివేశాన్ని ఒక అబ్బాయి, ఒక అమ్మాయి చూస్తున్నా వేళ.. అబ్బాయి అది చూస్తూ పడి పడి నవ్వుకున్నాడు, పక్కనే ఉన్న అమ్మాయి ముఖంలో ఓ చిన్న చిరునవ్వు తప్ప పెద్దగా ఆస్వాదించలేదు. ఆ దృశ్యం అమ్మాయిని ఎందుకు అంతగా నవ్వించలేకపోయింది అనే సందేహం శాస్త్రవేత్తలకు వచ్చింది. దీంతో ఆడ,మగవారిలో ఎవరు ఎక్కువ ఆనందంగా ఉంటారని అధ్యయనం చేశారు. మహిళల్లో హ్యాపీనెస్ గ్రాఫ్ తగ్గుతోందని తేల్చారు..

"అందుకు కారణాలు ఏంటి? ఏం చేయాలో! పరిశీలిద్దాం.. "గత నలభై ఏళ్లుగా మహిళల జీవితాల్లో ఎన్నో మార్పులు, కోరిన చదువులు, నచ్చిన కొలువులు, ఆర్థిక భద్రత, స్వేచ్ఛ ఉన్నా ఆనందం మాత్రం తగ్గిందంటున్నారు. వాటన్నింటితో పాటే ఆందోళన,

ఒత్తిడి,డిప్రెషన్ ,కోపం ఒంటరితనం ,నిద్రలేమి వంటి వన్నీ అంతే పాలలో పెరగడమే ఇందుకు కారణం. ముఖ్యంగా కెరియర్ తో పాటు ఇంటిని పిల్లల్ని చూసుకోవాల్సి రావడంతో ఒక లాంటి స్తబ్దత నెలకొంది. దానితో వయస్సు పెరిగే కొద్దీ ఆనంద స్థాయిలు మరింత తగ్గుతున్నాయి. అదే సమయంలో స్వచ్ఛంద సంస్థల్లో చేరడం సాయం చేయడం ద్వారా ఇతరులను ఆనందంగా ఉంచే ప్రయత్నంలో మహిళలే ముందుంటూ ఇందులోనే తమ ఆనందాన్ని వెతుక్కుంటున్నారని చెబుతున్నాయి పరిశోధనలు. ఆ అంశాన్నే ఐక్యరాజ్యసమితి ఈ ఏడాది "అంతర్జాతీయ ఆనందదినోత్సవం–"కోసం కేరింగ్ అండ్ షేరింగ్ "థీమ్ గా ఎంచుకొంది."ఎందుకు తగ్గింది అంటే?" మగవాళ్ళతో పోలిస్తే మహిళలే సంతోషంగా జీవితాన్ని ప్రారంభించాలి అనుకుంటారు. కౌమార దశలోకి ప్రవేశించగానే ఎన్నో కలలు, ఊహలు కానీ జీవితం అలా ఉండదు కదా! పనిలో, వేతనంలో, లింగ వివక్ష, కట్టుబాట్లతో అవమానాల్ని ఎదుర్కొంటున్నారు. దాంతో అసంతృప్తికి లోనవుతున్నారు.

అంతేకాదు! నిరంతర శ్రమ ఒకప్పుడు పిల్లల పెంపకం ఇల్లు దిద్దుకోవడం మహిళల లక్ష్యంగా ఉండేది.కానీ ఇప్పుడు వీటితోపాటు వృత్తి ఉద్యోగాలు అవసరంగా మారాయి, వాటిలో విజయం కోసం శక్తిని మించి కష్టపడడంతో అలసిపోతున్నారు. అదీ పురుషులకే వరంగా మారింది. స్త్రీల సంపాదనతో కుటుంబాల భారాన్ని తగ్గించుకునే వాళ్ళు హ్యాపీగా ఉంటున్నారు.

మహిళలల్లో స్వీయ విమర్శ నిజానికి మంచిదే కానీ తమ బలహీనతల్ని సరిదిద్దుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి, అసంతృప్తికి, అసహనానికి గురై ఆనందానికి దూరం అవుతున్నారు. ఇలాంటి దశలో "సంతోషానికి కొన్ని సూత్రాలు".. ఉదయాన్నే బాల్కనీలోకి వచ్చిన బుల్లి పిట్టల్ని చూస్తూ నచ్చిన కాఫీ రుచిని ఆస్వాదించండి. అది రోజంతా ఆనందంగా ఉండేలా చేస్తుంది. అమ్మో ఎంతపనో అంటూ వంట ఇంటి పనుల్ని ముందే ఊహించుకొని భారంగా ఫీల్ కావద్దు. అన్ని మనమే చేయాలనుకోవద్దు పని విభజన చేయండి, అప్పటికి కుదరకపోతే నచ్చిన పాటల్ని పాడుతూనో, వింటూనో ప్రశాంతంగా పూర్తి చేయండి. ఇదీ నాకు మంచి వ్యాయామం అను కుంటే ఒత్తిడి తగ్గి హుషారుగా అనిపిస్తుంది. మీలోని భావోద్వేగా లని అణచి పెట్టొద్దు.కుటుంబీకులు,స్నేహితులతో పంచుకోండి భారం తగ్గి సంతోషంగా అనిపిస్తుంది. ప్రతి రోజు వృత్తి ఉద్యోగాల్లో విజయం కోసం మీరంతా కష్టపడగలరు. ఉదయము సాయంత్రం అరగంట వ్యయం చేయండి. సెరటోనిన్, డోపమైన్, ఎండార్ఫిన్లూ విడుదలై ఆనందాన్ని పెంచుతాయి. వీలైనంత ఎక్కువగా ప్రకృతిలో గడపండి కదిలే మేఘం, గాలికి ఊగే చెట్ల కొమ్మలు, ఎండుటాకుల శబ్దం, సెలయేటి గలగలలు ఇవన్నీ మనసుకు స్వాంతన కలిగించి ఆనందాన్నిస్తుంది.నచ్చిన సినిమా మళ్లీ చూడండి, ఇష్టమైన పుస్తకం మళ్ళీ చదవండి. ఇలా మీతో మీరు ఆనందంగా ఉండే ప్రయత్నం చేయండి. ఏరులన్నీ కలిసి నదులై పారినట్లే చిన్న చిన్న సంతోషాలే చిరకాల ఆనందమార్గాలవుతాయి. అంతే కాదండి ఈ మధ్యలో జరుగుతున్నలి"ఆడపిల్లలపై అత్యాచారాలు ఎక్కువైపోతున్న వేళ"లి.. ఇంకొన్ని జాగ్రత్తలు అవసరం. ఆడపిల్లలు తెలిసిన ప్రదేశమైనా ఏళ్లగా తిరిగిన చోటైన చీకటి వేళ మగమృగాలు తచ్చాడుతుంటాయి. నాలుగు అడుగులు వేస్తే ఆరోగ్యం అనుకొని ఆటోకు డబ్బులు దండగనుకొని రాత్రి వేళ నడుస్తూ వెళ్లాల్సి వస్తే ఫోన్ చూస్తూ పాటలు వింటూ వెళ్లొద్దు. అప్రమత్తంగా ఉండండి, చీకటి దారులైతే ఎంతో షార్ట్ కట్ అయినా వెళ్లొద్దు. వెళ్లాల్సివస్తే దూరమైన జనాలు కనిపించే, సీసీటీవీలో, ఇల్లు ఎక్కువగా ఉండే ప్రాంతాలు అయితే సురక్షితం. అలాంటి స్నేహితులతో నేను నడుచుకుంటూ వెళుతున్నాను. నేను వెళ్లే వరకు గమనించు, అంటూ లైవ్ లొకేషన్ షేర్ చేయండి. కాల్ చేసి ఇంటికి చేరాను అని చెప్తేనే సురక్షితమైన గ్రహించమనండి. వీలుంటే ఒక కోడ్ను పెట్టుకుంటే మేల్ చేతిలో పట్టేలా సులువుగా తీసుకునేలా పెప్పర్ స్ప్రే పక్కన బటన్ ని నొక్కి వదిలితే అత్యవసర పోలీస్ విభాగానికి కాల్ వెళ్లేలా ఫోన్ సెట్టింగ్లో పెట్టుకోండి. నైట్ డ్యూటీ షిఫ్ట్ చేసేఆడవాళ్లు మరింత జాగ్రత్తగా ఉండాలి. రోజు ఒకే దారిలో కాకుండా తరుచూ దారి మారుస్తూ వెళ్తే మేలు .అలాగే క్యాబ్ బుక్ చేశారా.. వచ్చిన డ్రైవర్ వాహనం వివరాలు యాప్లో చూపెట్టినట్టుగానే ఉన్నాయా ఒకసారి అక్కడ చూపించే వివరాలని వచ్చిన వారికి సంబంధం ఉందా.. పగలైతే పర్లేదు కానీ రాత్రుల్లో రిస్క్ తీసుకోవద్దు. క్యాబ్లో ప్రయాణిస్తున్న వేళ సోషల్ మీడియానో, కాలక్షేపం కోసం సినిమానో చూసుకుంటూ ప్రయాణించకండి.

చుట్టూ పరిసరాలను గమనించుకోండి. వేరే మార్గంలో తీసుకెళ్తే వెంటనే ప్రశ్నించండి. భయపడకుండా మీ వాళ్లకు ఫోన్ చేసి ఏ దారిలో తీసుకెళ్తున్నారో చెప్తూ ఉండండి.

ఇవన్నీ స్వీయ రక్షణ చర్యలే.. ఫ్రెండ్స్ మధ్యలో దిగే స్త్రారని ఎవరైనా మధ్యలో ఎక్కించుకుంటే ఒప్పుకోవద్దు. ప్రవర్తనల్లో తేడా కనిపిస్తే మధ్యదారి అయినా సరే కాస్త జనాలు ఉన్నచోట చూసుకొని దిగిపొండి. డబ్బుల కంటే భద్రతే ముఖ్యం. కొత్త చోటుకెళ్తే బస్సు, రైలైనా తెల్లవారక ముందే దిగాల్సి వస్తే!. మీ వాళ్లను ఎవరో ఒకరిని తీసుకెళ్లడానికి రమ్మని చెప్పండి. ఆ అవకాశం లేకపోతే రైల్వేస్టేషన్లో అయితే సేద తీరే గదులు బుక్ చేసుకోవడం మంచిది. ఎంత ధైర్యవంతులైన కొత్త ప్రదేశానికి వెళ్తున్న వేళ కాస్త కంగారు మామూలే, దాన్ని ఆపద తలపెట్టాలను కొనేవాళ్ళు ఇట్టే గమనిస్తారు. నమ్మకం కల్పించడానికి అక్క, చెల్లి అని మాట కలుపుతారు.అలా అన్న వాళ్లంతా చెడ్డవాళ్ళు అనుకోవద్దు, మన జాగ్రత్తలో మనం ఉండాల్సిందే.తప్పనిసరిగా వెళ్లాల్సిన పరిస్థితి అయితే ఏ దారిలో వెళ్లొచ్చు మ్యాపుల లొకేషన్స్ పెట్టుకోండి. పేరు ఉన్న క్యాబ్ సర్వీస్ లో నుంచి బుక్ చేసుకోవడానికి మొగ్గు చూపండి. వీలుంటే బస్సు, షేరింగ్ ఆటోలను ఆశ్రయించిన మేలుగా ఉంటుంది. ఆడవాళ్ల పై జరిగిన సంఘటనలన్నీ వేరే చోట్ల, మన దగ్గర అలాంటి వాటికి ఆస్కారం లేదన్న ధీమా మంచిది కాదు. ముప్పెప్పుడైనా ఎక్కడైనా పొంచి ఉండవచ్చు, కాబట్టి అలసత్వం వదిలి జాగ్రత్తలు పాటించాలి.స్నేహితుడని నమ్మి అత్యాచారానికి గురైన అమ్మాయిల పరిస్థితి చూస్తుంటే!. అమ్మాయిలు బయటకు వెళ్లీ, మళ్లీ ఇంటికి చేరే దాకా అమ్మాయిలకు వారి తల్లిదండ్రులకు రాత్రివేళలైతే వాళ్ళ మనోవేదన వెలకట్టలేనిది. అమ్మాయిలూ.. జాగ్రత్తలు పాటిస్తూనే, నైరశ్యంలోకి వెళ్ళకుండా చరిత్రలో, ప్రస్తుతం మహిళల హక్కులకై విరోచితంగా పోరాడుతున్న వారి నుండి స్ఫూర్తిని పొందండి. ధీరోదత్తతో పడిలేచిన కెరటంలా మహిళా శక్తిని చూపించు సమాన హక్కుల పోరాట ప్రయాణానికి సహకరించే బాధ్యత ముమ్మాటికీ సమాజానిదే.

ప్రభుత్వాలు ఆలసత్వం వహిస్తే సృష్టికే ప్రమాదం సుమా!.



**మేకిరి దామోదర్**
సోషల్ అనలిస్ట్,వరంగల్,
ఫోన్:9573666650.



# మంత్రి పదవి కోసం ఆగమాగం!

మంత్రి పదవి ఇప్పుడు తెలంగాణ లో పదవి ఆశిస్తున్న ఎమ్మెల్యేలకు ఒక ప్రతిష్టగా మారింది. ఎవరికి వారే ఒకమంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో మరో ఆరు మంత్రి పదవులు ఖాళీ ఉన్నాయి. వీటి భర్తీ సీఎం రేవంత్ రెడ్డికి మాత్రం తల నొప్పి తో బొప్పి కట్టే పరిస్థితి ఏర్పడింది. తాజాగా మంచిర్యాలలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు తదితరుల సమక్షంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగరం మంత్రి పదవి ప్రస్తావన ఎత్తారు. ఇంద్రవెల్లి సభ మంచిర్యాల సభ తానే విజయ వంతం చేశానని పార్టీని కాపాడుకుంటూ వచ్చానని తనకు కాకుండా మరొకరికి మంత్రి పదవి ఇవ్వ డం అంటే ఉమ్మడి జిల్లాకు అన్యాయం చేసినట్లు అవుతుందని అన్యాయన్నీ తాను సహించేది లేదని చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగింది .తనకు వ్యక్తిగతంగా అన్యాయం జరిగితే పర్వాలేదు అని కానీ జిల్లాకు జరిగితే ఊరుకునేది లేదని పేర్కొనడం జరిగింది. నిన్న మొన్న పార్టీలో చేరిన వారికి పలు పార్టీలు మారిన వారికి మంత్రి పదవులు కావాలట అంటూ పరోక్షంగా మంత్రి పదవి కోసం ప్రయ త్నం చేస్తున్న చెన్నూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యే పేరు ప్రస్తావించకుండానే ఆయన పేర్కొనడం జరిగింది.

**మంత్రి పదవిపై ఆశలు**

మొత్తానికి ఒక మంచిర్యాల జిల్లాలోనే కాకుండా ఆటో నల్గొండ హైదరాబాద్ ఉమ్మడి జిల్లాలో కూడా మంత్రి పదవిపై ఎమ్మెల్యేలు ఆశలు పెట్టుకున్నారు మంత్రి పద వి కొంతమందికి నోట పెదవులకు ఆశపడ్డట్టు అనే అనే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రయత్నాలు మాత్రం మానడం లేదు. ఇదంతా ఒక్క ఎత్తు అయితే కాంగ్రెస్ పార్టీ దగ్గర దగ్గర రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల దగ్గర పడుతున్నప్పుడు ఇంకా ఆరు మంత్రి పదవులను ఇవ్వకుండా పెండింగ్లో పెట్టడం అత్యంత ఆందోళనలను కార్యకర్తల్లో పార్టీలో కల్పిస్తున్నారు అనక తప్పదు. ఎవరికి ఇస్తారు వారికి ఇచ్చేయాలి పెండింగ్లో పెట్టి ఎమ్మెల్యేల ను వారి అనుచర వర్గాన్ని టెన్షన్లో పెట్టడం సరైన పద్ధతి కాదని సీనియర్ కేడర్ కాంగ్రెస్ పార్టీలో బాహాటంగా పేర్కొంటున్నారు. ఆదివారం మంచిర్యాల సభలో ప్రేమ్ సాగర్ రావు ఓపెన్గా మంత్రి పదవి తనకు తప్ప మరొకరికి ఇస్తే ఊరుకునేది లేదని స్పష్టంగా పేర్కొన్నట్లు కనిపించింది ఆయన లోపట ఆవేశం ఉక్రోషం కూడా కనిపించింది. ఇదే సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సభలో మాట్లాడుతూ మంచిర్యాలకు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు తనకు వీడని అను బంధం ఉందని చాలా స్పష్టంగా పేర్కొన్నారు ఇక్కడ తన ఓటు తన మద్దతు నీకే అనే విధంగా పరోక్షంగా ప్రేమ్సాగర్ రావు మద్దతు పలికినట్లు కనిపించింది కాంగ్రెస్ పార్టీలో చాలా కాలంగా మంత్రి పదవులను పెండింగ్లో పెట్టడం ఇకపై పార్టీకి గడ్డుకాలం వచ్చినట్టేనని చాలా స్పష్టంగా పరిస్థితులు కనబడుతున్నాయి. మంత్రి పదవి ఎవరికి ఇస్తారు ఏమోగాని పరిస్థితులు ఆందోళన కరంగా తయారవుతున్నాయి రాను రాను ఈ మంత్రి పదవుల లొల్లి అంతా కాంగ్రెస్కు గంపెడు లొల్లి పుట్టించే పరిస్థితి కనిపిస్తున్నది అందుకే మంత్రి పదవి ఎవరికి ఇస్తారు ఇచ్చి పడేయడం చాలా ముఖ్యం మంత్రి పదవిని ఆశిస్తున్న వారు ఎవరు ఉన్నారు వారిని పిలిపించి మాట్లాడి ఒక నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వర్గం రావాల్సిన అవసరం ఉంది.

**క్యారెక్టర్, డిసిప్లిన్ అవసరం.**

వ్యక్తిగత క్యారెక్టర్, పార్టీ సేవలు ,డిసిప్లిన్, లాంటివి పరిగణలోకి తీసుకొని పరిగణలోకి తీసుకొని మంత్రి పదవి ఇస్తారా? అలాగే ఇవ్వాలి అనే డిమాండ్ కూడా మొత్తం గా రాష్ట్రంలో ఉంది. ఆయన ఈయనకు దగ్గర దగ్గరనో ,దూరముమనో దృష్టి కోణంతో చూడకుండా పార్టీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంత్రి పదవిని కేటాయిస్తే మంచిదని సీనియర్ క్యాడర్ పేర్కొంటున్నారు. ఇంకా మంత్రి వర్గ విస్తరణ ఆలస్యం చేస్తే మొదటికే గండం ఏర్పడే పరిస్థితి స్పష్టంగా మంచిర్యాలలో ఆదివారం కనిపించింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అటు కేంద్రంలో మంత్రివర్గ విస్తరణ కు సంబంధించి తెలంగాణలో ఎలా చూస్తున్నారు తెలియదు. కానీ ఇక్కడ నేల మీద మాత్రం చాలా ఆందోళనకర పరిస్థితులు నెలకొని కనిపిస్తున్నాయి.

**ఎమ్మెల్యేలు పార్టీ వీడే పరిస్థితి లేదు.**

పార్టీని కాదని దూరానికి వెళ్లిపోయే పరిస్థితి కూడా కాంగ్రెస్లో ప్రస్తుతం లేదు. పార్టీ నిర్ణయానికి కచ్చితంగా ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందే అలాంటి పరిస్థితి తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాలలో కనిపిస్తున్నాయి. ఒకరు ఇద్దరు తమకు మంత్రి పదవి ఇవ్వలేదని అలిగి బయటికి వెళ్లిపోయే ధైర్యం కూడా అధికారపక్షంలో ఉండే వారికి కాస్త తక్కువే కనిపిస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రాష్ట్రంలో అలాగే ఉంది. పిసిసి అధ్యక్షునిగా మహేష్ గౌడ్ వచ్చిన తర్వాత ఆమేరకు పార్టీలో ఒక నిర్మాణం జరుగుతుందని పేర్కొనవచ్చు. అధికారాన్ని వదిలి పెట్టి వదిలిపెట్టి పార్టీ నుంచి ఎమ్మెల్యేలు బయటకు పోయే పరిస్థితి ఏమాత్రం లేదు.

**రేవంత్కు ఫరక్ పడేది లేదు.**


అలా తమకు మంత్రి పదవి ఇవ్వలేదని ఎవరైనా పార్టీ వదిలిపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫరక్ పడేది కూడా ఏమాత్రం లేదు. కాబట్టి ఆలస్యం విషం కాకుండా ఆది స్థాను వర్గమైన రాష్ట్ర పార్టీ అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా వెంటనే మంత్రివర్గ విస్తరణకు సిద్ధం కావాలి! లేని పక్షంలో 6 మంత్రి పదవులు భర్తీకి ఇంత కసరత్తు దేనికి అనే విషయం ఇప్పటికే బయటపడి అందరూ ఆగమాగం అవుతున్నారు. మరింత కేడర్ ఎమ్మెల్యేల ఓపికను పరీక్షించినట్లు అవుతుంది అంటే అతిశయోక్తి కాదు. బి అలర్ట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీ.



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

## నాకో విషయం కావాలి

నాకో విషయం కావాలి నిజమై ఉండాలి
నమ్మేలా ఉండాలి నిత్యమైనిలిచేలా ఉండాలి
నూతనంగా ఉండాలి నచ్చేలా ఉండాలి
నలుగురూ మెచ్చేలా ఉండాలి
నోర్లల్లోనానేలా ఉండాలి చెవ్వుల్లోమారుమ్రోగేలా
ఉండాలి
నిరంతరం గుర్తుండేలా ఉండాలి రుచిగా
ఉండాలి
శుచిగా ఉండాలి పసిగా ఉండాలి
సాటిలేనిదిగా ఉండాలి మేటియైనదిగా ఉండాలి
మదుల మీటేలా ఉండాలి ముచ్చట్లుచెప్పుకొనేలా
ఉండాలి



చప్పట్లుకొట్టించేలా ఉండాలి బొబ్బట్లువడ్డేంచేలా
ఉండాలి
తేనెచుక్కలు చల్లేలాగుండాలి తియ్యదనం
ఇచ్చేలాగుండాలి
తృష్ణను తీర్చేలాగుండాలి నిరంతరం
తలచేలాగుండాలి
నరాల్లో ప్రవహించేలాగుండాలి గుండెల్లో
కొట్టుకొనేలాగుండాలి
అందంగా ఉండాలి ఆనందమిచ్చేలా ఉండాలి
అంతరంగాల్లో వసించేలాగుండాలి నవ్యతను
చాటేలాగుండాలి
శ్రావ్యతను ఇచ్చేలాగుండాలి రమ్యతను
కూర్చేలాగుండాలి
నేను
విషయలోలుడిని విషయాన్వేషిని
విషయవిశదీకరుడిని విషయతపస్విని
విషయమాంత్రికుడిని విషయప్రేమికుడిని


**గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,**
భాగ్యనగరం

## వా ! నరులు

ఆయన కథలు వ్యధలు వధలు
వానరులు
ఆయన
సిరులు మరులు వనరులు
వానరులు
వాయు వేగమున జలధిని దాటి
సీత జాడ తెలిపినవారు
సాదరసంయుత సంజీవనితో
సోదర ప్రాణం నిలిపినవారు
వానరులు
వానరుడి పరిచయంతోనే
భాగ్యం సౌభాగ్యం
లాభం శుభం
అందలం అదృష్టం
సహచరులై అనుచరులై వనచరులై
వెలుగొందిన
స్వేదాశ్రువు హిమఝురులై నరభావన
ప్రవహించిన
ఆ వానరుల పరిశ్రమే సీతాయణం
ఆ వానరుల పరిక్రియే రామాయణం
ఆహా ! వా ! నరులు సమ్మోదమే
ప్రేమాయణం

**కోటం చంద్రశేఖర్ 9492043348**

# వాగ్భూషణం భూషణం




1000 మందిలో ఒకడు కవి కాగలిగితే, లక్ష మందిలో ఒకడు వక్త కాగలడని సూక్తి. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది అంటా రు. "త్రీ ని రత్నా నీ పృథివ్యాం, జలమన్నం సుభా షితం" అన్నారు. అలాగే కేయూరాని.... వాగ్భూషణం భూషణం అన్నారు. ఆధునిక సాంకేతిక యుగంలో ఉన్నతంగా రాణించాలంటే కార్యనిర్వహణ సామర్థ్యంతో పాటు సంభా షణా చాతుర్యం, ఆత్మవిశ్వాసం అనేవి అత్య వసరమైన నైపుణ్యాలు. కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారు నేడు వివిధ ఉద్యోగ, ఉపాధి రంగాలలో దూసుకెళ్తున్నారు. ఆదికవి వాల్మీకి రాసిన రామాయణంలో తొలిసారిగా హనుమం తుడు సుగ్రీవుని దూతగా రామలక్ష్మణులను కలిసినప్పుడు జరిపిన సంభాష ణను గమనించి రాముడు అవిస్తరం, అసందిగ్ధం, అవ్యథం, అవిలంబితం అన్నాడు. అనగా ఇతడు సంక్షిప్తముగా తన అభిప్రా యములను స్పష్టపరిచినాడు, ఇతని మాటలతో సందేహమునకు తావు లేదు. ఆగుచుగాని అర్థరహితముగా పదములను విడగొట్టుచు మాట్లాడలేదు. తొందరపాటు లేక ఆత్మవిశ్వాసంతో మాట్లాడినాడు అని లక్ష్మణునితో చెబుతూ, "చివరకు చంపుటకు కత్తి ఎత్తిన క్రూరు డు కూడా ఈయన పలుకులకు చల్లబడి ఆ కత్తిని దించవలసిందే" అని హనుమంతుని సంభాషణా చాతుర్యాన్ని గురించి మహర్షి వాల్మీకి రాముని నోట పలికించాడు. అందుకే వాక్కు అనేది "వజ్రాదపి కఠోరాని కోమలాని కుసుమాదపి" అన్నారు.

వక్తృత్వ కళలో నిష్ణాతులైన నాయకులు, పండితులు, అధ్యాపకులు, న్యాయవాదులు, ప్రవచనకర్తలు, ఉద్యమకారులు సమాజంపై చెప్పుకోదగిన ముద్ర వేయగలుగుతున్నారు. అలాగే కొంతమంది ప్రతిభావంతులైనా చెప్పాలనుకున్న విషయాన్ని చెప్పలేక శాఖ సంక్రమణం చేస్తూ విఫలమవుతున్న విష యాన్ని కూడా మనం గమనించవచ్చు. ఇటీవల అనేకమంది వ్యక్తిత్వ వికాస నిపుణు లు విద్యాసంస్థలలో కమ్యూనికేషన్ స్కిల్స్ గురించి అనేక సభలు సమావేశాలు నిర్వహి స్తున్నారు. వక్తలాంటి కార్యక్రమం కూడా అలాంటిదే దీనికి పూర్వ రంగంలోనే ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ పూర్వ ఆచార్యులు, నాటి యువభారతి అధ్యక్షులు డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి గారు వాగ్భూషణం భూషణం పేరుతో విద్యార్థులకు, యువతకు అవసరమైన ఉపన్యాస కళలోని మెళకువలను వివరిస్తూ లఘు గ్రంథం రాశారు. 1983లో యువ భారతి తరపున తొలిసారిగా వెలుగులోకి వచ్చిన ఈ పుస్తకం ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముచ్చటగా మూడవసారి అచ్చయి ంది. దీనిని బట్టి ఈ పుస్తక ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవచ్చు.

డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి గారు గొప్ప పండితులు, తెలుగులో కవి సమయములు అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ డిగ్రీ ని పొందారు వారు రచించిన ఈ గ్రంథంలో మంచి వక్తగా రాణించటానికి అనేక సూచనలు చేశారు. ముఖ్యంగా చదువెంతగా వస్తే అంత యోగ్యత ఉంటుంది, తర్కబద్ధంగా భావాలను వ్యక్తం చేయవచ్చు. అప్పుడు చెప్పిన మాటల్లో గాంభీర్యం, సంస్కారం ఉంటుంది. కళలు, సాహిత్యం, ఇతిహాసం, దర్శన శాస్త్రాలు, రాజకీయాది సాంఘిక శాస్త్రాల పరిచయం, పరిశోధన పటిమ ఇవన్నీ ఒక ఉపన్యాసాన్ని సజీవంగాను ప్రభావం చేస్తాయన్నారు. చాలామంది వివిధ హోదాలు, పదవుల కారణంగా వేదికలను అలంకరిస్తుంటారు. అక్కడ జరిగే సభకు అతిథులుగా వారు చేసే ప్రసంగాలకు ఏమాత్రం సంబంధం ఉండదు. పైగా అలాంటి వ్యక్తు లు శ్రోతల కాలాన్ని హరించే భోక్తులవుతారు. కాబట్టి ఇటువంటి వారు వకీలు కేసును గూర్చి వాదించటానికి కోర్టుకు వెళ్లే ముందు తన వాదాన్ని బలపరిచే సామగ్రినంత సమకూర్చుకొంటాడో, అలాగే వక్త కూడా తన ప్రసంగ అంశాన్ని గూర్చిన పరిజ్ఞానాన్ని సమగ్రంగా సంపాదించుకోవాలి అని చెప్పారు. ఉపన్యాసం రక్తి కట్టాలనన్నా, శ్రోతల్లో ఆసక్తిని కలిగించాలన్నా, ఆనంద వర్ధనుడు చెప్పిన ధ్వని ప్రధానంగా వాచ్యార్థం వల్ల కలిగే ఆనందం కంటే వ్యంగ్యార్థం వల్ల కలిగే ఆనందం గొప్పదన్నారు. విషయం ప్రసంగానికి ఆత్మ వంటిది కాబట్టి మంచి వక్త కావాలంటే ముందు మంచి శ్రోత కావాలి. అతనికి జ్ఞాపక శక్తి చాలా అవసరం. ముఖ్యంగా సాహిత్యంలోనే పలు రచనల్ని బాగా చదివితే మంచి వచో వైఖరి అలవడుతుంది. ఈ కళను అభ్యసించడం వల్ల శ్రోతలతో, పరిసరాలతో మన అనుబంధం మెరుగవుతుంది. చెప్పాలనుకున్న విషయాన్ని స్పష్టంగా చెప్పగలుగుతాము. వృత్తిపరమైన అభివృద్ధిని సాధించగలము. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవటానికి ఇదొక సోపానంగా ఉపయోగపడుతుంది. సహచరులను ప్రేరేపించటానికి, నిర్ణీత లక్ష్యాలను సాధించడానికి వక్తృత్వ కళ ఉపయోగపడుతుంది. ఒకప్పుడు విద్యార్థులలో ఈ లక్షణాన్ని పెంపొందించడానికి పాఠశా లల్లో కళాశాలలో వక్తృత్వ పోటీలను, చర్చలను నిర్వహించేవారు. అలాగే జాతీయ పర్వదినాల సందర్భంగా జాతీయ నాయకుల జయంతి ఉత్సవాల సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించే వారు. కాలక్రమంలో అవన్నీ మరుగుపడుతున్నాయి. భావి భారత పౌరులు స్వామి వివేకానంద, అబ్రహం లింకన్, పండిట్ నెహ్రూ, బిపిన్ చంద్రపాల్, అంబేద్కర్, అబ్దుల్ కలాం లాగా ఎదగాలంటే చిన్నప్పటి నుండే ఈ కళను శ్రద్ధతో ఉపాసించాలి. అందుకు చక్కని ప్రాతిపదికను సమకూరుస్తున్న గ్రంథం వాగ్భూషణం భూషణం.



**డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్**
99 891 48 305

# ఆధికారిక హింసకు చట్టబద్ధతనిచ్చే వ్యవస్థ

భారతదేశంలో పోలీసుల అఘాయిత్యాలు, కస్టడీ హత్యలు, ఎన్కౌంటర్లు వంటి ఘటనలు తరచూ వార్తలలో కనిపిస్తున్న ఈ సమయంలో,"పోలీసింగ్ అండ్ వాయిలెన్స్ ఇన్ ఇండియా" (Policing and Violence in India) అనే పుస్తకం సకాలంలో వచ్చిన బహుళ వివరణాత్మక గ్రంథంగా నిలుస్తుంది. దీన్ని డీనా హీత్, జినీ లోకనీతా కలిసి సంపాదకత్వాన్ని వహించారు. ఈ గ్రంథం పోలీసు వ్యవస్థ ఎలా అణచివేతకు మారు పేరుగా మారిందో, ప్రజల రక్షణకోసం కాదు, శాసనానికి మార్గం కల్పించేందుకు ఎలా తయారైందో అనే విషయాలను చారిత్రకంగా, న్యాయపరంగా, రాజకీయ దృష్టి కోణంలో విశ్లేషిస్తుంది.

బ్రిటిష్ పాలనలో 1861లో ఏర్పడిన ఇండియన్ పోలీస్ యాక్ట్ ఇప్పటికీ మార్చకుండా కొనసాగుతున్న వాస్తవం భారతదేశంలో పోలీసు వ్యవస్థలోని వలస పునాదుల ప్రభావాన్ని చూపుతుంది. ప్రజాస్వామ్య దేశంగా మారిన భారత్లోనూ పోలీసులు ప్రజల రక్షకులుగా కాకుండా, ప్రజలపై నిఘా పెట్టే, వారిని నియంత్రించే శక్తిగా పనిచేస్తున్నారు. ఈ చట్టం ఆధారంగా ఏర్పడిన వ్యవస్థలో, పోలీసులకు శిక్షణా విధానం, నిర్బంధం, శారీరక హింస సహజంగా మారాయి. 2019లో నేషనల్ క్యాంపెయిన్ అగెయినస్ట్ టార్చర్ ఇచ్చిన నివేదిక ప్రకారం, ఆ సంవత్సరం దేశవ్యాప్తంగా 1,731 కస్టడీ మరణాలు చోటుచేసుకున్నాయి. అంటే ప్రతి రోజూ ఐదు మందికి పైగా పోలీసులు కస్టడీలో చనిపోతున్నారు. 2020లో జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలిపిన ప్రకారం, ఈ మరణాల్లో 80 శాతం పైగా శారీరక హింసకు గురైనవే. అయినప్పటికీ బాధ్యులపై గట్టిగా చర్యలు తీసుకునే సందర్భాలు అరుదే. చాలా సందర్భాల్లో పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని, చట్టాన్ని ఉల్లంఘించి నందుకు పురస్కారాలు అందుకున్నారు . అంతేకాక వారికి చట్టపరంగా, డిపార్ట్మెంట్ పరంగా శిక్షలు ఉండవు.పైగా అవార్డులు, రివార్డులు దక్కుతాయి. ఈ మధ్య అన్ని భాషల్లో విడుదల అవుతున్న సినిమాల్లో చట్టాన్ని ధిక్కారించిన పోలీస్ హీరోలకు ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. ప్రజలు కూడా పోలీసులు చట్టాలు, కోర్టులు అంటూ కాలయాపన కంటే ఇనిస్టింట్ న్యాయం (సత్వర న్యాయం)కావాలని కోరుకొనేలా సినిమాలు వస్తున్నాయి. ఇప్పుడు సినిమా హీరోలు కూడా స్మగ్లర్ల వేషాలతో ప్రజలు మన్నన పొందుతున్నారు.

అయితే ఈ పుస్తకంలో కాశ్మీర్, ఛత్తీస్గఢ్, ఉత్తరప్రదేశ్ వంటి ఘర్షణాత్మక ప్రాంతాల నుంచే కాకుండా, ఢిల్లీ, ముంబయి వంటి నగరాల్లో కూడా పోలీసుల హింస ఏలా సాధారణంగా మారిందో వివరణాత్మకంగా ఉంది. పేదలు, దళితులు, ఆదివాసీలు, ముస్లింలు పోలీసుల ఆగ్రహానికి ముఖ్యమైన లక్ష్యంగా మారుతున్న వాస్తవాన్ని పరిశీలిస్తారు. ఇది వ్యక్తిగత విద్వేషం వల్ల కాదు, కానీ వ్యవస్థాపిత రీతిలో క్రిమినలైజ్ చేయబడిన సమాజ నిర్మాణమే ఇందుకు కారణమని రచయితలు విశ్లేషిస్తారు.

ఒక ప్రముఖ అంశం ఏమిటంటే, పోలీసుల హింసను చట్టాలు ఏ విధంగా సమర్థిస్తున్నాయన్నదే. ఉదాహరణకు యుఏపీఏ (అన్ లా ఫుల్ ఆక్టివిటీస్ ప్రివెన్షన్ ఆక్ట్), పబ్లిక్ సేఫ్టీ యాక్ట్, ఆర్మ్డ్ ఫోర్సెస్ స్పెషల్ పవర్స్ యాక్ట్ వంటి చట్టాలు ప్రజల రక్షణకే కాదు, దమనకాండకి మార్గం కల్పించడానికే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయని రచయితలు వివరించగా, బాధితుల అనుభవాలు దీనిని నిరూపిస్తాయి. అలాంటి స్థితిలో శిక్షణా లోపాలు, ఒత్తిడి, రాజకీయ వత్తిళ్లు, కుటుంబ సమస్యలు, సెలవులు దొరక్క పోవడంతో చికాకు, అసహనం, మానసిక ఒత్తిళ్ళు ఈ వ్యవస్థను మరింత భయానకంగా మారుస్తున్నాయి. పోలీసులలో రాక్షసత్వం పెరగటానికి పని పరిస్థితులు కూడా కారణమే.

ఇప్పుడు సమాధానం శిక్షణలతోనో సాంకేతిక పరికరాలతోనో సాధ్యపడదని రచయితలు అంటారు. ఇది ప్రజల హక్కులను గౌరవించేలా, బాధ్యత కలిగిన ప్రజాస్వామ్య పోలీసు వ్యవస్థగా మారాలంటే, వలస హింసా సంస్కృతిని పూర్తిగా తొలగించాల్సిందే. స్వతంత్ర పర్యవేక్షణ, హింసపై గట్టి శిక్షలు, సామాజిక న్యాయంపై దృష్టి ఉండే విధంగా పోలీస్ వ్యవస్థను పునర్నిర్మించాల్సిన అవసరం ఉంది."పోలీసింగ్ అండ్ వాయిలెన్స్ ఇన్ ఇండియా" పుస్తకం ఒక విద్యావంతమైన అధ్యయనంగా మాత్రమే కాకుండా, భారతదేశపు ప్రభుత్వ యంత్రాంగానికి చూపించే అద్దంలా పనిచేస్తుంది. ప్రజాస్వామ్యం అనే మాటను గౌరవించాలంటే, 'శాంతి కాపాడటానికి హింస అవసరం' అనే న్యాయీకరణను వ్యతిరేకిస్తూ, సత్యం, న్యాయం, సమానత్వం అనే విలువలను సమర్థించాల్సిన అవసరం ఉన్నదని ఇది స్పష్టం చేస్తుంది.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
9849328496.

# మహనీయులు ఇచ్చిన స్ఫూర్తి భవిష్యత్ తరానికి అందిద్దాం





- రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత అందరిది
- అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు శక్తి
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 (జనం సాక్షి):** రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబేద్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డిలతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడు తూ... .మహనీయులు ఇచ్చిన స్ఫూర్తి భవిష్యత్తు సమాజానికి సామాజిక బాధ్యత, సమాజ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.

రాజ్యాంగమే ఈ దేశానికి, ప్రజలకు రక్ష, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి మీద ఉందని స్పీకర్ తెలిపారు. రాజ్యాం గం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో రాజ్యాంగ పరిరక్షణ కు ఎలా వ్యవహరించాలో భవిష్యత్తు తరాలకు తెలవాలని సూచించారు. ఈ రోజు దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందు తూ, రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ గారే కల్పించిన రిజర్వేషన్లు మాత్రమేనని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే నేను ఈ రోజు రాష్ట్రంలో అత్యున్నత పదవి అయిన శాసనసభ సభాపతి అయ్యాను. భారతదేశంలో ఉన్న భిన్నత్వం ప్రపంచంలో ఏ దేశంలో లేదు . భిన్న కులాలు, విభిన్న భాషలు, భిన్న జాతులు, భిన్న మతాలు భిన్న సంస్కృతులు ఉండడం వల్ల మన రాజ్యాంగం రాయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని, ప్రపంచంలోని దాదాపు 60 ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలను పరిశీలన చేసి అతి విలువైన మన రాజ్యాంగాని రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించడం జరిగిందని తెలిపారు.అణగారిన వర్గాల ప్రజలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో నడవడానికి డా. బీ. ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు ఒక కారణమని ఆయన తెలిపారు. జీవనది ఎల్లప్పుడూ ఎలా ప్రవహిస్తుందో అలాగే అంబేద్కర్ విజ్ఞానం శతాబ్దాల పాటు ఈ దేశ యువతకు స్ఫూర్తిని ఇస్తుందని ఆయన తెలిపారు. రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు రెండు అటు పాలకులను, ఇటు ప్రజలను, క్రమశిక్షణమైన పద్ధతుల్లో దేశ ప్రగతికి తోడ్పడుతున్నాయి. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడుకి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సమానమైన అవకాశాలు కల్పించిందని ఆయన పేర్కొన్నారు.పూరి గుడిసెలో, గిరిజన గూడేలల్లో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నారంటే అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ల పుణ్యమే అని ఆయన తెలిపారు.రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు, స్వేచ్ఛ స్వాతంత్ర్యం, సంక్షేమ కార్యక్రమాల అమలు అందరికీ అందాలి అప్పుడే అంబేద్కర్ కన్న కలలు నెరవేరుతాయని స్పీకర్ తెలిపారు.జయంతి ఉత్సవాల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె కాలే యాదయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, ఎస్సిడి డబ్ల్యూఓ మల్లేశం, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, దళిత సంఘాల నాయకులు భీమయ్య, శంకర్, పెండ్యాల అనంతయ్య, ఆనంద్, అశోక్, కృష్ణయ్య, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 14 జనంసాక్షి :** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిసిసిబి చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర సంఘ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలని, బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే అంబేద్కర్ ఆశయ సాధన అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలి, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహం గొప్పగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని విద్యలో అందరికీ సమాన, ఉన్నత అవకాశాలు కల్పించేందుకు వనపర్తిలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేన రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, మతానికో దేవుడు కాదని, ప్రతి ఒక్కడికి దేవుడని కొనియాడారు. ప్రతి పేదవారికి న్యాయం జరగాలని, సమాన హక్కులు కల్పించాలని అంబేద్కర్ కలలు కన్నాడని అన్నారు. అందుకే ప్రతి ఇంటికి అంబేద్కర్ ఆశ యాలను తీసుకువెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ లండన్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్ లో డాక్టరేట్ పొందిన తొలి భారతీయుడు డా. బిఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.

విద్యార్థులు ప్రతి ఒక్కరు కనీసం పోస్ట్ గ్రాడ్యూట్ వరకు చదువుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు మరింత అభివృద్ధి సాధించి తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని కోరారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని సూచించారు. అనంతరం కుల సంఘం నాయకులను శాలువాలతో సత్కరించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిసిసిబి చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, ఉపాధ్యక్షుడు భోజరాజు, ఈ.డి. ఎస్సీ కార్పొరేషన్ అధికారి మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ వెంకటే శ్వర్లు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్, కుల సంఘాల నాయకులు గంధం నాగరాజు, కిరణ్ కుమార్, బోయ వెంకటేష్, రాజారాం, కేశవులు, మహేష్, అక్కమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

*పేదల వైద్య సేవలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రా బాద్ నియోజకవర్గంలోని ఐదుగురు రోజులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.8.55 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.*

# రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలి

**మనవాదాన్ని తిప్పి కొట్టాలి... బీజేపిని ఒంటరిని చేయాలి**



**హైదరాబాద్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ రోజు హైదరాబాద్‌లోని ట్యాంకుబండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద, చార్మినార్ ముందు జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసారు. ఈ నేపథ్యంలో సామాజిక న్యాయం కోసం, లౌకిక భావాలను, రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడం కోసం ఏప్రిల్ 11నుండి ఈ రోజు అంబేద్కర్ జయంతి వరకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన సభలు, అనేక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ... బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాం గం కంటే మనుధర్మ శాస్త్రాన్నే ముందుకు తెస్తున్నది. దళితులు కుల వివక్షకు, దాడులకు, హత్యలకు గురవుతున్నారు. కొన్ని చోట్ల ఇప్పటికీ దేవాలయం ప్రవేశం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రకుల పేదల కు కూడా రిజర్వేషన్లు అమలవుతన్న ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రయివేటుపరం చేసి, రిజర్వేషన్లు లేకుండా చేస్తున్నది. పేద, ధనిక వ్యత్యాసాలు కొనసాగుతున్నాయి. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో లోపం ఉంది. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను, ప్రభుత్వ రంగం సంస్థల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదు. ఆరు గ్యారెంటీల అమలుకు కావాల్సిన నిధులను బడ్జెట్‌లో కేటాయింపు లేదు. అసైన్డ్ భూములను, పేదల భూములను అన్యాయంగా లాక్కుని, కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పుతున్నది. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు పోరాటాలకు ముందుకు రావాలని సీపీఐ(ఎం) కోరుతున్నది.

రాష్ట్రంనుండి ఉన్న కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజరు ఇక్కడ కులగణనకు అనుకూలంగా మాట్లాడి, దేశంలో మాత్రం కుల గణనకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో లౌకిక భావాలను కాపాడడానికి, మనువాదాన్ని తిప్పికొట్టడానికి, రాజ్యాంగం హక్కులను నిలబెట్టుకోవడం కోసం లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని, బీజేపీని ఒంటరిపాటు చేయాలని సీపీఐ(ఎం) ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నది.



## అసమానతలు లేని సమాజ నిర్మాణమే
# అంబేద్కర్‌కు ఘనమైన నివాళి

**సింగరేణి భవన్‌లో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో సీఎండీ ఎన్.బలరామ్**

**ప్రత్యేక ప్రతినిధి, జనంసాక్షి :** భారత జాతిని ఏకతాటిపై నిలిపేందుకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శమని, ఆయన స్వప్నించిన సమ సమాజ నిర్మాణం కోసం అందరం కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి భవన్ లో సోమవారం జరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా మాట్లాడారు. స్వతంత్ర భారతదేశ ప్రగతికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిశా నిర్దేశం చేసిందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వల్లే ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛా, సమానత్వం, సమాన అవకాశాలు లభించాయన్నారు. కార్మికులకు, మహిళలకు హక్కులను కల్పించిన ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలోనే ప్రభావశీల వ్యక్తుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడు అని కొనియాడారు. అంబేద్కర్ చెప్పినట్లుగానే విద్య ద్వారానే అవకాశాలను దక్కించుకోగలుగుతామని, ప్రతీ ఒక్కరు చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ ప్రతినిధి బోడ భద్రు మాట్లాడారు. కార్యక్రమంలో సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను,పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఎమ్మెల్యేలు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మందుల సామేల్, వివిధ సంఘాల నాయకులు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ తదితరులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు ఎస్సీ అభివృద్ధి అధికారి లత, డిటిడిఓ శంకర్, డిఎం అండ్ హెచ్ఓ కోటాచలం, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, టీఎన్జీవో సెక్రెటరీ దున్న శ్యామ్, వివిధ సంఘాల నాయకులు చిన్న శ్రీరాములు, తప్పెట్ల శ్రీరాములు, అంజాద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూమ్స్ కేటాయించే వరకు పోరాడుతాం



- కూడు, గూడు కనీస హక్కుల కోసమే మా ప్రయత్నం
- వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు
- వరంగల్ జిడబ్ల్యూఎంసి వద్ద నిరసన దీక్ష

**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 14(జనంసాక్షి):** యూనియన్ సంఘాలకు అతీతంగా కూడు గూడు జర్నలిస్టుల హక్కుల కోసం చేస్తున్న నిరాహార దీక్షకు బిఆరెస్, బీజేపీ నాయకుల మద్దతుతో పాటు ఎవరు కలిసొచ్చినా స్వాగతిస్తామని తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు ముక్త కంఠంతో తెలిపారు. సోమవారం ఉదయం వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి బైక్ ర్యాలీతో దీక్షా శిబిరానికి చేరుకొని మరణించిన జర్నలిస్టులకు నివాళులు అర్పించి దీక్ష ప్రారంభించడం జరిగింది.నిరాహార దీక్షలో బిఆరెస్, బిజెపి, యూనియన్ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టు వక్తలు మాట్లాడుతూ డబుల్ బెడ్రూమ్స్ సాధించే వరకు న్యాయ పోరాటం, నిరసన దీక్షలు చేస్తామని అందులో భాగంగా సోమవారం మంగళవారం బుధవారం మూడు రోజుల దీక్షలు ఉంటాయని తెలిపారు. ఈ న్యాయ పోరాటం జర్నలిస్టుల దీక్షలో తప్పుడు ప్రచారం చేయడం హేయమైన చర్యగా పరిగణలోకి తీసుకుంటామని కనీస హక్కుల సాధన పోరాటంలో రాజకీయ రంగు కావాలని అంటిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కుల కోసం కలిసోచ్చే పార్టీలకు యూనియన్లకు అతీతంగా స్వాగతిస్తున్నామని అసత్య ప్రచారాలు బురదజల్లే ఆలోచనలు మానుకోవాలని కొందరి నాయకులకు దీక్ష శిభిరం నుండి సూచించారు. మా ప్రయత్నం ఫ్లాట్లు, డబుల్ బెడ్రూమ్స్, కనీస హక్కులు సాధన కోసమేనని అందులో ఎక్కడ పదవులు అధికారం లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమాలు వరంగల్ తూర్పు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం కన్నా విద్యాదానం గొప్పది

- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి
- దాతలు నిర్మించిన బోధన కేంద్ర భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**బిజినపల్లి ఏప్రిల్ 14 జనంసాక్షి :** ఆర్థిక సాయం అందించడం కన్నా విద్యాదానం చేసి ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు తోడ్పాటు అందించడం ఎంతో గొప్ప కార్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని మంగనూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళు అర్పించిన అనంతరం మంగనూర్ విజ్ఞాన వేదిక అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.9 లక్షలతో నిర్మించిన బోధన కేంద్ర భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని చిన్నారులు చదువులో వెనకబాటుకు గురవుతున్నారని గుర్తించి ప్రాథమిక స్థాయిలో బేసిక్స్ నేర్పితే భవిష్యతుల్లో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అలోచించి ఉచితంగా విద్యకేంద్రం ఏర్పాటు చేసి 8 నెలలుగా విద్యాబోధన చేపట్టిన నిర్వహకులను ఆయన అభినందిం చారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే కాకుండా రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించిన తూడి పుల్లా రెడ్డి, రూ.6 లక్షల సాయం అందించిన బొట్క కొండయ్యలను అభినందించారు. ప్రతి గ్రామంలో వీరిని ఆదర్శంగా తీసుకొని పిల్లల బంగారు భవిష్యతుకు బాటలు పర్చాలని సూచించారు. కార్యక్రమంలో మంగనూర్ విజ్ఞాన వేదిక అసోసియేషన్ సభ్యులు గూట వెంకటయ్య, టిశ్రీనివాసులు, గుడ్ల వెంకటయ్య, టిరాములు, శంకర్, వెంకటయ్య, సుధాకర్, తిరుపతయ్య, కృష్ణయ్య, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.




# మహనీయుల చరిత్రను చదవడం అవసరం


**టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం డా. బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమెతోపాటు ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహనీయుల చరిత్ర చదవాలని, మహనీయుల చరిత్ర వల్ల జ్ఞానం పెరుగుతుందని తెలిపారు.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసి ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ గారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని హితవు పలికారు.మహిళల అభివృద్ధి, సమానత్వం కోసం అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని ఆమె తెలిపారు. అన్ని వర్గాలలో సామాజిక రుగ్మతలను రూపుమాపడాన్నారు. సామాజిక వివక్ష లేని సమాజమే నిర్మించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా బిఆర్ అంబేద్కర్ అంటే ఎనలేని గుర్తింపు ఉందని ఆయన చేసిన సేవలు ఆయన పోరాటాల వల్ల అనేక అంతరాలు తొలగి పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, ఎస్సీఈడీ కార్పొరేషన్ అధికారి రామాచారి, బీసీ అభివృద్ధి అధికారి జగదీష్, గ్రంథాలయ సంస్థల అధ్యక్షుడు అంజయ్య, ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, డిఎస్‌పి సత్తయ్య గౌడ్, జిల్లా అధికారులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




# మా భూములు మాకివ్వండి





- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఫార్మాసిటీ భూసేకరణ రద్దు చేయాలి
- విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్
- ప్లకార్డులతో నిరసన చేపట్టి అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేసిన ఫార్మాసిటీ భూబాధిత రైతులు

**యాచారం, (జనం సాక్షి) :** యాచారం మండలం కురుమిద్ద గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఫార్మాసిటీ వ్యతిరేక పోరాటకమిటీ ఆధ్వర్యంలో జై భీమ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాలుగు గ్రామాల రైతులు రైతు కూలీలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విశ్రాంత జడ్జి, జస్టిస్ చంద్రకుమార్ హాజరయ్యారు. అంబేద్కర్ చేసిన రాజ్యాంగాన్ని ఆయన కృషికి జోహార్లు అర్పిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్నటువంటి చట్ట వ్యతిరేక చర్యలను ఖండిస్తూ జై భీమ్ జై రాజ్యాంగం అని ప్లకార్డ్స్ పట్టుకొని రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అని నినాదాలు చేయడం జరిగింది. చట్ట వ్యతిరేకమైన చర్యలు చేయడం మానుకోవాలని ప్రభుత్వానికి తెలపడం జరిగింది. సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఫార్మాసిటీ భూముల్లో కోర్టులో స్టే ఉండగా ఫెన్సింగ్ వేయడం గాని, ఎటువంటి చర్యలు చెయ్యటం కోర్టు ధిక్కరణ అవుతుందని, అట్టి చట్ట వ్యతిరేక చర్యలను శాంతియుతంగా అడ్డుకునే హక్కు రైతులకు ఉంది అని చెప్పారు. ఈ ఫార్మా కంపెనీలు ఎక్కడ పెట్టినా కూడా పూర్తి వినాశనం జరుగుతుంది కాబట్టి ఈ ప్రాంతంలో అటువంటి కంపెనీలు పెట్టకూడదని చెప్పారు. ప్రజల అంగీకారం లేనిదే భూసేకరణ చేయకూడదని. బలవంత భూసేకరణ చట్ట వ్యతిరేకమని చెప్పారు. ఎలక్షన్ల ముందు ఏమీ హామీ ఇచ్చారు ఆ మాటకి కట్టుబడి ఉండాలి. ఇచ్చిన మాట ప్రకారం ఫార్మా సిటీ రద్దు చేసి, రైతుల భూములు, రైతులకె ఇయ్యాలని ప్రభుత్వానికి తెలియచేసారు. రైతులే ఈ దేశానికి వెన్నుముకని తెలిపారు. మీ ఉద్యమానికి మేము అండగా ఉంటామని చెప్పారు. 2013 చట్టం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం యధావిధిగా 2013 చట్టం కొనసాగించాలి. రెండు పంటలు పండే భూములు అసలు తీసుకోవద్దని, కోర్టు స్టే ఆర్డర్ ను పోలీసు వాళ్లు గౌరవించాలని, రైతులను భయభ్రాంతులకు గురి చేయడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే అని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో ఫార్మాసిటీ పోరాట కమిటీ కన్వీనర్లు కవుల సరస్వతి, కుందారపు నారాయణ, మాజీ సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి, కనమోని గణేష్ ,మైపాల్ రెడ్డి సందీప్ రెడ్డి, శ్రీకాంత్ నాయక్, వినోద్ రెడ్డి, ఆరెపల్లి లింగం, సామా నిరంజన్, కొండల్ రెడ్డి, పంగ అనసూయమ్మ, నీలం రమేష్, జక్కుల వెంకటేష్, విస్లావత్ రాజు నాయక్, భగవంత్ రెడ్డి, సాయి రెడ్డి, నేనావత్ పంత్య, సోల్లెటి బాలమణి మరియు నాలుగు గ్రాముల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వీరభద్రేశ్వర జాతరకు మంత్రి దామోదర్‌కు ఆహ్వానం

**రాయికోడు, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** మండల కేంద్రమైన రాయికోడులోని ఈనెల 17 నుండి 22 వరకు కొనసాగుతున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి జాతర మహోత్సవాలలో పాల్గొనాలని దేవాలయ కమిటీ తరఫున సంగారెడ్డిలోని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ కు అహ్వాన పత్రం అందజేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నరసింహులు ల ఆధ్వర్యంలో వీరభద్ర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, కార్య నిర్వాణా అధికారి శివ రుద్రప్ప, తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ లు ఈనెల 18న జరగనున్న రథోత్సవ కార్యక్రమములో పాల్గొనాలని మంత్రికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, వీరభద్రేశ్వర దేవాలయ వైస్ చైర్మన్ భీమన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ వెంకటేశం ఎం శివకుమార్, పలురు అర్చకులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక సైట్‌లకు ఎస్‌బిఐ మద్దతు

## సీఎస్ఆర్ కింద యాదాద్రి ఆలయానికి రెండు ఎలక్ట్రిక్ వాహనాల విరాళం




**హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** తెలంగాణలోని ఆధ్యాత్మిక మైలురాయి అయిన యాదగిరిగుట్ట ఆలయాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) చైర్మన్ చల్లా శ్రీనివాసులు సెట్టి సందర్శించారు. బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) చొరవ కింద రెండు ఎలక్ట్రిక్ వాహనాలను విరాళంగా ఇవ్వడం ద్వారా సమాజ సంక్షేమానికి ఎస్ బీఐ నిబద్ధతను ప్రదర్శించారు. ఈ వాహనాలు ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్లు, మహిళలు, వికలాంగులకు సహాయం చేయడానికి ఉద్దేశించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలో నావిగేట్ చేసేటప్పుడు వారి సౌలభ్యం, సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది. చల్లా శ్రీనివాసులు సెట్టి సమాజంలోని విభిన్న వర్గాల అవసరాలకు తోడ్పాటు అందించడంలో, కలుపుకుపోవడానికి ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అర్థవంతమైన సీఎస్ఆర్ కార్యకలాపాల ద్వారా కమ్యూనిటీల శ్రేయస్సుకు దోహదపడటంలో ఎస్‌బిఐ పాత్ర పట్ల ఆయన గర్వపడుతున్నారు. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ విరాళం పర్యావరణ అనుకూల స్వభావాన్ని హైలైట్ చేశారు. ఈ బ్యాటరీతో నడిచే వాహనాలు ఆలయాన్ని సందర్శించే భక్తుల అనుభవాన్ని పెంపొందిస్తూ స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించాలనే ఎస్‌బిఐ దృష్టికి అనుగుణంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి (ఈఓ), ఏ.భాస్కరరావు, ఎస్ బీఐ వారి ఆలోచనాత్మకంగా సహకరించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ సందర్శకులపై, ప్రత్యేకించి అదనపు మద్దతు అవసరమయ్యే వారిపై ఈ వాహనాలు సానుకూల ప్రభావాన్ని చూపుతాయని ఆయన అంగీకరించారు. ఈ చొరవ సామాజిక బాధ్యత పట్ల ఎస్‌బీఐ అంకితభావాన్ని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. స్థిరమైన పరిష్కారాలతో ఆధ్యాత్మిక సైట్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా సంప్రదాయాన్ని ఆధునికతతో కలపడానికి బ్యాంక్ ప్రయత్నాలను కూడా ఇది నొక్కి చెబుతుందని అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జి రామకృష్ణ అన్నారు.





# వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**కౌడిపల్లి ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా కౌడిపల్లి సమీకృత సంక్షేమ బాలికల వసతిగృహంలో ఆదివారం ఉదయం అల్పాహారాన్ని తిన్న విద్యార్థినులు అస్వస్థతకు లోనయ్యారు, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునితాలక్ష్మరెడ్డి, సోమవారం ఉదయం బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యస్థితి గతులు స్వయంగా అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యాన్ని అందించేలా చెరవాణి లో జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు, అనంతరం అశుభ్రంగా దుర్వాసనతో ఉన్న మూత్ర శాలలను చూసి పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్ కి తెలియజేశారు. భోజనశాలను,స్టోర్ రూమ్, పర్యవేక్షించారు, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహారంలో నాణ్యతని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బారాసా శ్రేణులు సత్యం గౌడ్, షేక్ హుస్సేన్, ప్రసాద్, దుర్గారెడ్డి, బొడ్ల నవీన్ గుప్తా, సార రామాగౌడ్, కిషోర్ గౌడ్, కాంతా రావు, రాజు, ప్రతాప్ గౌడ్ ,రవి సాగర్, సమీర్ ,సాకేత్ గౌడ్, పొల నవీన్, సందీప్, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉంది

## ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరుడిపై ఉందని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఏఐసీసీ మరియు టీపీసీసీ సూచనల మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీనగర్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ పాదయాత్ర ను ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డిలు ప్రారంభించి యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి పౌరుడు ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. అహింస శాంతి సిద్ధాంతాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఏఐసీసీ జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని రూపొందించింది అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకుంటూ మహాత్మా గాంధీ మార్గదర్శకంలో నడుస్తూ రేపటి తరానికి గాంధీ వారసులుగా గాంధీ మరియు అంబేద్కర్ సిద్ధాంతాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు విస్తృతంగా తెలియచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టే విధంగా యాత్ర చేపట్టాలని వారిని కోరారు. డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద ఎత్తున ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ భారత రాజ్యాంగ రక్షణకై కంకణ బద్ధులై గాంధీ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు. అంతకుముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ కోణంగేరి హనుమంతు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజ్, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప,కోట్ల రవీందర్ రెడ్డి, యూత్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్,సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్, వకీల్ సంతోష్, గందే చంద్రకాంత్, యూసఫ్ తాజ్, పల్ల అనిల్, ఎరుకలి వెంకటయ్య, జొన్నల సుభాష్, మాజీ కౌన్సిలర్ వినోద్, రమేష్, కురువ మనోజ్, పవన్, గడ్డం వినోద్, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసిన అంబేద్కర్

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 14 జనంసాక్షి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ కూడలిలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో ఆనాటి కాలములో ఉన్న అస్పృశ్యత్య, అంటరానితనపై అలుపెరుగని పోరాటం చేయడమే కాకుండా భావి భారతదేశం ఏ విధంగా ఉండాలో ఊహించి ప్రపంచం మెచ్చిన భారత రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. కేవలం విద్య ద్వారానే సమాజంలో గౌరవం ఆర్థిక సమానతలు సాధించవచ్చని చాటి చెప్పారని కొనియాడారు. అంతటి మహనీయుడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఏడీ మల్లికార్జున రావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, సంఘ నాయకులు గంధం నాగరాజు, రాజా రామ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి



**మానవపాడు, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండలం.. జల్లాపురం గ్రామ శివారులోని ఆర్టిఏ చెక్పోస్ట్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. నాందేడ్ నుంచి పసుపులోడుతో కేరళకు వెళుతున్న లారీ టీస్ 59బీవీ 9325 జల్లాపురం శివారులోని ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద ఆగి ఉంది. అదే సమయంలో షాద్నగర్ నుంచి ఏపీలోని ఆళ్లగడ్డ వెళ్తున్న లారీ ఏపీ 16 టు 6838 అతివేగంతో వచ్చి ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనకాల లారీలో ఉన్న డ్రైవర్ కం ఓనర్ షేక్ హుస్సేన్ భాష, క్లీనర్ కదిరి వీరయ్య మృతి చెందారని ఎస్ఐ చంద్రకాంత్ తెలిపారు. ఈ ఘటనపై ఇంకా పిర్యాదు అందలేదని ఎస్ఐ పేర్కొన్నారు.

# అంబేద్కర్ జీవితమే మాకు స్ఫూర్తి

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న మోదీ సర్కార్ : కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




**హైదరాబాద్ (జనంసాక్షి) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించడం హాస్యాస్పదమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. "కాంగ్రెస్ తీరు ఎట్లుందంటే చంపినోడే సంతాప పెట్టినట్లుగా ఉంది"అని పేర్కొన్నారు. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిందే కాంగ్రెస్. ఆయనపై కుట్ర చేసి రెండుసార్లు ఓడించిందే కాంగ్రెస్. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా అవమానించడమే కాకుండా ఆయనను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ ప్రదానం చేసిందే కాంగ్రెస్. అట్లాంటి పార్టీ ఇయాళ అంబేద్కర్ జయంతిని పండుగలా నిర్వహించాలనడం సిగ్గుచేటు. తక్షణమే బడుగు, బలహీనవర్గాల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలి"అని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా 120 దేశాల్లో ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేయడమంటే ఆయన జీవిత చరిత్రను గుర్తు చేయడం, ఆయన బాటలో నడవడమే. అణగారిన వర్గాల ఆత్మగౌరవ పతాక అంబేద్కర్. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఒక్కపూట తింటూ ఉన్నత చదువు కోసం తన పదేళ్ల జీవితాన్ని బరోడా మహారాజ్ వద్ద ఫణంగా పెట్టి చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహెూన్నతుడు అంబేద్కర్. అంబేద్కర్ భిక్షవల్లే ప్రధాని కాగలిగానని మోదీ అన్నారంటే వారి గొప్పతనం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జీ, పార్టీ ముఖ్య నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

# అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి దిక్సూచి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు వేడుకల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని పలు చోట్ల డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దామరచర్ల మండల కేంద్రంలో వారి జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో ఒకరు కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని తెలియజేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని,అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, మన జీవన శైలిలో మార్పులు రావాలి మన భవిష్యత్తు మారాలి అంటే చదువు ఒక్కటే ఆయుధం అని బోధించిన మహనీయులు వారని, అంబేద్కర్ కేవలం ఒక జాతిలో ఒక కులానికో, ఒక మతానికో చెందిన వారు కాదని, మన భారత జాతి సంపద వారు మన దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి వారు ప్రతీ ఒక్కరు వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాయం ఉపేందర్ రెడ్డి, పొదిళ్ల శ్రీనివాస్, కొమ్ము శ్రీను చిలుకూరి బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, బెజ్జం సాయి, తలకొప్పుల సైదులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వరకర్త 'ఉషాకాంత్'కు ఘన నివాళి



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** స్వరమే ఆయుధంగా, సాహిత్యమే సాధనగా, సంగీతమే జీవనసారంగా భావించిన ఓ సంగీత సాధకుడి పయనం ఇది.. స్వరాల మేధావి. గుణగణాలు కలిగిన గురువు, మనసున్న మానవతావాది. ఆయనే 'ఉషాకాంత్'. ఆయన జీవితానికి, కళా ప్రస్థానానికి మహతి మ్యూజిక్ అకాడమీ ఈ సాయంత్రం మధుర సుమాంజలి ఘటిస్తుంది. ఆయన మధుర రాగాలు ఇంకా మనలో ధ్వనిస్తూనే ఉన్నాయి. ఆయన పాటలు తరతరాల కళాకారులను నడిపిస్తూనే ఉంటాయి. ప్రఖ్యాత సంగీతకారుడు 'ఉషాకాంత్' కు నివాళి అర్పించేందుకు బంజారా హిల్స్ లోని అలా లిబర్టీలో సంస్మరణ సభ నిర్వహించారు. స్వరార్చనతో ఆయనకు నమస్సుమాంజలి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారు ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ ఉషాకాంత్ విశిష్టమైన వ్యక్తన్నారు. ఆయన సంగీతానికి చేసిన కృషిని ఒక సంగీత కార్యక్రమం ద్వారా స్మరించడం గొప్ప గౌరవం అన్నారు. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సంగీతం అద్భుతమైన పాత్ర పోషిస్తుందన్నారు. తన తండ్రి సంగీత వారసత్వం పునాదిగా డాక్టర్ శ్రీకాంత్ సంగీతాన్ని, వైద్యాన్ని ముందుకు తీసుకెళ్తున్న విధానం అభినందనీయం అన్నారు

# వరి ధ్యాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే



**పినపాక, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గడ్డిగూడెం గ్రామం లో డీసీఎంఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధ్యాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్ష పాతి అని రైతుల కొరకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కింట సన్న రకం ధాన్యానికి 500 రూ బోనస్ ఇచ్చి రైతు కష్టానికి ప్రతిఫలం చూపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకూడదని రైతులంతా కూడా పండించినటువంటి పంట కొనుగోలు కేంద్రంలోని అమ్మి మంచి లాభాలను పొందాలని తెలియజేశారు. ఏ గ్రేట్ సన్న రకం ధాన్యానికి క్వింటాకు 2320 రూపాయలు, కామన్ గ్రేడ్ దొడ్డు రకం క్వింటాకు 2300 రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ఏడి తాతారావు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా పంజాబీ సాంస్కృతిక మహోత్సవం

## ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ప్రదర్శనలు

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** స్వరం సందడి చేసింది. నృత్యం నయనానందం కలిగించింది. హాస్యం నవ్వులతో హెూరెత్తించింది. అయితే, గానం గుండెలను, నాట్యం నయనాలను, హాస్యం హృదయాలను తాకిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ మేళవింపు ప్రేక్షకులకు మధుర క్షణాలను మిగిల్చింది. ఈ అపూర్వ సమ్మేళనం తెలంగాణ పంజాబీ సభ నిర్వహించిన బైశాఖి మేళాలో సాక్షాత్కరించింది. ఈ ఈవెంట్ నోవోటెల్ హెచ్ఐసీసీ వేదికగా జరిగింది. తెలంగాణ పంజాబీ సభ, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించిన ఈ ఈవెంట్‌కు హాస్పిటాలిటీ భాగస్వామిగా నోవోటెల్ వ్యవహరించింది. ఈ సాంస్కృతిక మహెూత్సవంలో ప్రముఖ పంజాబీ గాయకుడు గుర్దాస్ మాన్ తన సంగీత ప్రదర్శనతో ప్రేక్షకులను పరవశింపజేశారు. ఆయన గాత్రం, భావోద్వేగ భరితమైన పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. చండీగఢ్ కు చెందిన శశి ధీమాన్ హాస్య ప్రదర్శన ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. పాటియాలకు చెందిన నృత్య బృందం ప్రదర్శన ప్రేక్షకులతో కూడా నృత్యం చేయించింది. భంగ్రా, గిద్ధా నృత్యాలతో వేదికకు ఉత్సాహాన్ని నింపారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఈ ప్రదర్శనలు పంజాబీ సంస్కృతిని నగరానికి తీసుకొచ్చిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సందర్భంగా తెలంగాణ పంజాబీ సభ అధ్యక్షుడు రవీందర్ సింగ్ సర్నా మాట్లాడుతూ తెలంగాణ పంజాబీ సభ 1963లో స్థాపించబడిందన్నారు. ఆరు దశాబ్దాలుగా ఈ పంజాబీ సభ సాంస్కృతిక పరంగా, సమాజ సేవ పరంగా ఎంతో కృషి చేస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పంజాబీ సంస్కృతి, సంగీత విలువల ప్రోత్సాహం, సమాజంలో ఐక్యతకు కృషి చేస్తుందన్నారు. బైసాఖీ అనేది కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదని, ఇది కొత్త ఆరంభాలకు, శ్రేయస్సుకు, మా సాంస్కృతిక మూలాలను నిలబెట్టే ఒక ఉత్సవం అన్నారు. ఇది సామూహిక ఐక్యతను గుర్తు చేస్తుందని తెలిపారు. తెలంగాణ పంజాబీ సభ కేవలం సాంస్కృతిక సంస్థగా మాత్రమే కాకుండా, సేవా కార్యక్రమాలకు వేదికగా నిలిచిందన్నారు. విపత్తుల సమయంలో సహాయపడటం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం తదితర ఉన్నాయన్నారు. ఈ సాయంత్రం చాలా ప్రత్యేకం అన్నారు. ఎందుకంటే, ఇది మనందరిని ఒకే చోట చేర్చిందన్నారు.



# అంతరాలు లేని విద్యాసాధనే టీఎస్ యూటీఎఫ్ లక్ష్యం

**చేర్యాల (జనంసాక్షి) :** దేశంలోనూ, రాష్ట్రంలోనూ పేదలు ధనికుల మధ్య అంతరాలు లేని విద్యాసాధన లక్ష్యంగా, ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిరంతర పోరాటం చేస్తుందని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఆ సంఘం 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని అంగడి బజారులో చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి పిల్లి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల ఉపాధ్యక్షురాలు కాసం ఉమారాణి చే ఉద్యమ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో హక్కులు బాధ్యతలు నేత్రాలుగా భావించి ప్రాంతీయ, యాజమాన్యాలు, క్యాడర్లు మతాలు, కులాలను అధిగమించి చారిత్రక అవసరంగా సంఘం ఆవిర్భవించి మహనీయుల త్యాగాల వారసత్వంలో ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమానికి నిరంతరం టీఎస్ యుటిఎఫ్ పోరాడుతున్నదని అన్నారు. మండల ఉపాధ్యక్షులు బూరుగు సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పెండింగులో ఉన్న డిఏలు, పిఆర్సి,దీర్ఘకాలిక పెండింగ్ బిల్లులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, తరగతి గది ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కార్యదర్శి కాటం శ్రీనివాస్, నాయకులు బల్లా పురుషోత్తం, కత్తుల కనకారెడ్డి, కొంగరి ప్రసాద్, పుట్ట మల్లికార్జున్, పాక చంద్రమౌళి, బొల్లం సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# కమలాపూర్ పేపర్ కర్మాగారాన్ని పునః ప్రారంభించాలి

**ఏటూరునాగారం, ఏప్రిల్ 14(జనంసాక్షి)**




రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో2014 లో మూతపడ్డ కమలాపూర్ బిల్ట్ కర్మగారన్ని పునః ప్రారంభించాలని, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఏటూరు నాగారం ఐటీడీఏ నుండి కమలాపూర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు కార్మికులతో పాదయాత్రను నిర్వహించడం జరిగింది.1977 లో ఏపీ రేయాన్స్ గా మొదలై థాపర్ కు చెందిన ప్రైవేటు కంపెనీ (బల్లాపూర్ ఇండస్ట్రీ లిమిటెడ్) బిల్ట్ గా పరిణామం చెంది 1980 నుండి ఉత్పత్తిని ప్రారంభించింది. మూడున్నర దశాబ్దాల్లో కంపెనీ 9000 కోట్ల లాభాన్ని అర్జించింది. కానీ నష్టాలు వస్తున్నాయనే సాకుతో 2014లో బిల్టును మూసి వేయడం జరిగింది. దీంతో కంపెనీలోని దాదాపు 2000 మంది కార్మికులు (పర్మినెంట్,తాత్కాలిక) రోడ్డున పడ్డారు. తరువాత కార్మికుల పక్షాన జేఏసీగా ఏర్పడిన నాయకులు కంపెనీ యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులకు న్యాయపరంగా రావలసిన వేతనాలను రాకుండా చేసి, కార్మికులను ప్రలోభ పెట్టి అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి కార్మికులకు రావలసిన బకాయి పడ్డ వేతనాల్ని రాకుండా మోసం చేయడం జరిగింది. దీనిపై కార్మికులు హైకోర్టును ఆశ్రయించగా వారికి రావలసిన జీతభత్యాలను వెంటనే చెల్లించాలని ఆదేశించినప్పటికీ యాజమాన్యం, జేఏసీ నాయకులు, రాజకీయ నాయకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ వారి జీతభత్యాలు అందలేరు. కంపెనీకి చెందిన జనగాం దగ్గరలోని రఘునాథపల్లి వద్ద గల 64 ఎకరాల భూమిని అమ్మి కార్మికులకు బకాయి పడ్డ వేతనాల్ని చెల్లించాలని పోరాటం చేసిన ఫలితం లేకుండా పోయింది. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం బిల్ట్ కర్మాగారాన్ని తెరిపించి న్యాయం చేస్తామని హామీలు ఇచ్చినప్పటికీ ఆచరణ రూపం దాల్చలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే బిల్ట్ కర్మాగారాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినప్పటికి అమలు కాకపోగా కంపెనీకి సంబంధించిన యంత్ర సామాగ్రిని తరలించుకుపోవడం జరిగింది. దీనిపై ప్రశ్నించిన కార్మికులపై కంపెనీ యాజమాన్యం కుట్రపూరితంగా వ్యవహరించి అక్రమ కేసుల్ని బనాయించి భయభ్రాంతులకు గురిచేసింది. ప్రముఖ రాజకీయ నాయకుడొకరు కంపెనీకి చెందిన భూముల్ని కాజేయాలని ప్రయత్నం చేశాడే కానీ కార్మికుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయలేదు.

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్మికులకు రావలసిన పాత బకాయిల్ని వెంటనే చెల్లించి కంపెనీని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పునః ప్రారంభించాలని, కార్మికులందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బాధావత్ రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పొద్దునూరు యాదగిరి, ప్రధాన కార్యదర్శి వి దిలీప్, జిల్లా ఉపాధ్యక్షులు హనుమాన్ ప్రసాద్, పద్మజ, పాలకుర్తి శ్రీనివాస్, లవ కుమార్, కర్ణాటక సమ్మయ్య, యుగేందర్, శంకర్, కరీంనగర్ జిల్లా బాధ్యులు మధు, అచ్యుత్, సదానందం, ఖమ్మం జిల్లా బాధ్యులు ఆదినారాయణ, బెల్ట్ కార్మికులు యాదగిరి, వెంకటనారాయణ, విజయరావు, వెంకటేశ్వర్లు, చౌదరి, బుచ్చిరెడ్డి, చిటికెల కుమారి, లక్ష్మి, అన్నపూర్ణ తోపాటు 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

# భారతరత్న బీఆర్ అంబేద్కర్ అందరివారు

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## జిల్లావ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (జనంసాక్షి)**



: భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న బీఆర్ అంబేద్కర్ అందరివారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న అంబేద్కర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి గ్రామం, పట్టణంలోనే కాకుండా పలు దేశాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణం అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లో ఈ స్థాయికి ఎదిగానని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని, రాష్ట్ర శాసనసభలో బీసీ బిల్లును బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రవేశపెట్టారని, దానిని బలపరిచే అవకాశం బీసీ బిడ్డగా తనకు రావడం మర్చిపోలేని మంచి అనుభూతి అని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూడా అమలు కానుందని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్మాణానికి ఒక ఎకరం భూమి, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఎస్సీల సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజా మనోహర్ రావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు విజయలక్ష్మి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, దళిత సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో నాకు న్యాయం చేయండి

## పార్టీలు మార్చే వారికి ప్రాధాన్యత ఇస్తే నేను ఊరుకోను

## అధిష్టానానికి అల్టిమేటం జారీ చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 14 (జనంసాక్షి) :**



కాంగ్రెస్ పార్టీ పదేళ్లు అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీని పట్టుకొని కార్యకర్తలకు అండగా ఉన్నానని, కష్టకాలంలో పార్టీని పట్టుకుని పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన నాకు కాదని పార్టీలు మార్చే వారికి మంత్రి పదవులు ఇస్తే ఊరుకోనని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్ పేర్కొన్నారు. సోమవారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్క ప్రారంభించారు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అక్కడ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ర్యాలీగా తీయగా ఆ ర్యాలీలో భట్టివిక్రమార్క పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభ లో ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్క , ఐటీ మినిష్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అప్పటి సీఎల్పీ లీడర్స్,ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పాదయాత్ర చేపట్టినప్పుడు రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లిలో మహాసభ ఏర్పడినప్పు దగ్గరుండి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేశారని ప్రేమసాగర్ పేర్కొన్నారు. పాదయాత్రలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఇతర కాంగ్రెస్ పెద్దలు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాను అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఆ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే మొదటి నుండి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆదివాసీ గిరిజనులు కాంగ్రెస్ పార్టీ కి పూర్తిస్థాయిలో మద్దతిచ్చారని మంత్రివర్గ విస్తరణలో వారికి అన్యాయం చేయకూడదని అధిష్టానానికి సూచన చేశారు. మంత్రివర్గ విస్తరణలో నాకు అన్యాయం చేస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ గిరిజనులకు అన్యాయం చేసినట్లే అని పేర్కొన్నారు. మంత్రివర్గ విస్తరణలో పార్టీలు మార్చే వారికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, బెల్లంపెల్లి ఎమ్మెల్యే వినోద్ లను ఉద్దేశించి పరోక్షంగా మంత్రివర్గంలో చోటు కల్పిస్తే నేనుసహించబోనని అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు. మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా తనకు స్థానం కల్పించాలని తనకు అన్యాయం చేయొద్దని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పేర్కొన్నారు గతంలో తనకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మంచిర్యాల నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నానని దానికి ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు పూర్తిగా సహకరిస్తున్నారని పేర్కొన్నారు.

# రైతులకు తక్షణమే నష్ట పరిహారం అందించాలి

**ఏటూరునాగారం, ఏప్రిల్ 14(జనంసాక్షి)**



భారీ వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు సుమారు 1000 ఎకరాలు వరి పంట కింద పడిపోయి వడ్లు రాలిపోయి నష్టపోయినట్టు రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంట పండిస్తే తీర చేతికందే సమయానికి కురిసిన అతి భారీ వర్షానికి వరి పంట.నష్టపోయినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు పంట నష్టపోయిన రైతులకు వెంటనే తక్షణ సహాయం కింద ఎకరానికి 30 వేల రూపాయల పంట నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పోరిక గోవింద నాయక్, తాడూరి రఘు, తక్కల్ల పెల్లి మోహన్, గోవిందరావుపేట మాజీ జడ్పిటిసి తుమ్మల హరిబాబు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, వావిలాల ముత్తయ్య, రైతులు ఎస్కె హస్సేన్, బాలయ్య, ఎండి అబ్బార్, కొండగుర్ల ముత్తయ్య, హరిబాబు, ఇస్మాయిల్, అజార్, బండి లక్ష్మి, కొప్పుల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీల వద్ద వసూళ్ల పర్వం లారీ డ్రైవర్ల ఆవేదన

**కాళేశ్వరం, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొంత కాలంగా ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఇసుక క్వారీలలో పర్యటించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశారు. జాతీయ రహదారిపై ఇసుక లారీల తనిఖీలు చేస్తూ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడంతో కొంతకాలంగా ఇసుక క్వారీలలో అక్రమాలు తగ్గుముఖం పట్టాయి. ఇసుక క్వారీలలో అక్రమాలు చోటు చేసుకోకుండా పోలీస్, రెవిన్యూ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అయితే అధిక ఆదాయం రావట్లేదనే ఆలోచనతో ఇసుక క్వారీల యజమానులు వసూళ్ల పర్వానికి తెరలేపారు .భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని తొమ్మిది ఇసుక క్వారీలలో గత వారం రోజులుగా తిరిగి అక్రమ వసూళ్లకు క్వారీ యజమానులు పాల్పడుతున్నారు అని లారీల డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 500 రూపాయలు లోడింగ్ చార్జి, 200 రూపాయలు జెసిబి డ్రైవర్ కు, 200 రూపాయలు కాంటా పేరుతో వసూలు చేస్తున్నట్లు డ్రైవర్లు పేర్కొంటున్నారు. దీనికి తోడు లోకల్ పేరిట లారీలను లోడ్ చేసి పంపి తమను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని లోడింగ్ వచ్చిన తరువాత 500 రూపాయలు లోడింగ్ చార్జ్ ఇవ్వకపోతే తమ లారీలను పక్కకు పెట్టి ఉంచుతున్నారని రోజుల తరబడి తాము లోడింగ్ కోసం వేచి చూడాల్సి వస్తుందని లారీల డ్రైవర్లు తెలిపారు. కొన్ని క్వారీలలో ప్రైవేటు మరియు ప్రభుత్వ కాంటాల పేరుతో దోపిడి నిర్వహిస్తున్నారని వీటిని అడ్డగించేవారు ఎవరూ లేకపోవడంతో క్వారీలలో అక్రమ వసూళ్లు ఎక్కువయ్యాయని ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు దారితీస్తుంది. మండలంలోని ఆయా ఇసుక క్వారీలలో టీజీఎండిసి ఎండి, జిఎం, మైనింగ్ షాపు అధికారులు గుట్టు చప్పుడు కాకుండా గుప్తంగా పర్యటనలు చేస్తున్నట్లు తెలిసింది. శని ఆదివారాలలో టీజీఎండిసి ఎండి మరియు జిఎం మైనింగ్ శాఖ అధికారులు క్వారీలలో పర్యటనలు చేసి, మండలంలో కొత్తగా నిర్వహించే ఇసుక క్వారీల కోసం పరిశీలన చేసినట్లు తెలిసింది. మండలంలో ఉన్నతాధికారుల పర్యటనలు సైతం బయటికి తెలియకుండా గుప్తంగా పర్యటనలు నిర్వహించడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# టీఎన్జీవో భవన్లో అంబేద్కర్ జయంతి వేడుకలూూ



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ అందరివాడని నేడు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను టీఎన్జీవో భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మాట్లాడుతూ...బడుగు బలహీన అణగారిన వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే బాగా చదువుకోవడమే ఏకైక మార్గమని అందరికీ విద్య అందుబాటులో ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకున్నారన్నారు. అణగారిన వర్గాల వారికి ఆలయ ప్రవేశం, పాఠశాలల్లో చదువు, త్రాగునీరు అందించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తీవ్రంగా కృషి చేశార న్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని అన్నా రు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, కార్యదర్శి డా.అరవింద్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, టీఎన్జీవోల సంఘం పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్,పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)**



:ప్రజా వాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారం. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 04 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని చట్టప్రకారంపరిశీలించవలసిందిగా సి ఐ, ఎస్సై లకు సూచించారు.భూ తగాదాల కు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానేపరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాం టి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ గారు సూచించారు. బాధి తులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారు లకు ఫోన్ ద్వారా తెలియజే యాలని ఎస్పీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు.ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగు తున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఐటి శాఖ మంత్రి



## ముత్తారం మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**ముత్తారం ఏప్రిల్-14(జనంసాక్షి):**

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన మాతంగి రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం రోజున గ్రామంలోని ప్రధాన చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు పరిష్కరిం చారు.దానితోపాటు మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ముత్తారం మండలం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయిం చామని అన్నారు.ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో, ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో, మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు.వాహన దారులకు ప్రయాణికులకు సులభంగా ఉండే విధంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ, ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. సమగ్ర వర్గాల అభివృద్ధి ధ్యేయంగా, అందర్నీ కలిపి మందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత ఆర్ అండ్ బి ఎస్. ఇ. కిషన్ రావు,ఈ ఈ భావ్ సింగ్ ,ఆర్డీవో సురేష్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి,ఎంపీడివో సురేష్,విద్యుత్ శాఖ మండలంధికారి సంతోష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్,కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, పిఏసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మైనారిటీ సేల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా,మహిళ అధ్యక్షురాలు గోవిందుల పద్మ,కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్,బిసి సేల్ మండల అధ్యక్షుడు కుమారస్వామి,మాజీ ఎంపిటిసి దొడ్డ గీత రాణి,మాజీ సర్పంచులు వేల్పూరి సంపత్ రావు,మేడగొని సతీష్, తాటిపాముల వకులరాణి శంకర్ నాయకులు,తాళ్ళపెల్లి కుమార్, పంజాల కుమారస్వామి దుండే రాజేందర్,మండల రమేష్, గోస్కుల రమేష్ బక్కతట్ల కుమార్, బచ్చం రావు, సాతిని రాకేష్,దాసరి చంద్రమౌళి,జంగ మోహన్ రెడ్డి,తాళ్ళపెల్లి విష్ణు,పర్శ శ్రీనివాస్ కొల విజయ్,అకోజు అశోక్ చారి దొంతరవేని రాకేష్, చిలువేరు లక్ష్మణ్,తోపాటు అంబేద్కర్ యువజన సంఘంనాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘ నాయకుడు బొంకూరి మాదన్న, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు లంక సదానందం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల రాజేశం, అంబేద్కర్ నాయకులు ఇరికిల్ల శంకరయ్య,కల్వల రమేష్, బూడిద ఎల్లయ్య,ఇరికిల్ల యశ్వంత్,స్వామి, రాహుల్,మాతంగి భూమయ్య, మాతంగి రాజు, పులిపాక పెద్ద ఓదెలు, కార్తీక్, శివకుమార్, రమేష్, బూడిద క్రాంతికుమార్,రమేష్, కొంకటి రాజలింగు,ఇరికిల్ల రఘు తోపాటు పాల్గొన్నారు



# ఖమ్మం కార్పొరేషన్‌లో ప్రచ్ఛన్న యుద్ధం

- మేయర్‌కు, అసిస్టెంట్ కమిషనర్‌కు పెరిగిన దూరం
- నలిగిపోతున్న ఉద్యోగులు, కార్పొరేటర్లు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి) :** ఖమ్మం కార్పొరేషన్ అనేక వివాదాలకు కేరాఫ్ అడ్రస్.. ఇది అందరికీ తెలిసిన విషయమే.. వాటికి కొనసాగింపుగా మరో వివాదం ముదురుతున్నట్లు సమాచారం.. ప్రధానంగా ఖమ్మం మున్సిపల్ కు ప్రథమ పౌరురాలు మేయర్ కొత్తపల్లి నీరజకు, అసిస్టెంట్ కమిషనర్ షఫీయుల్లా ఖాన్ కు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం నడుస్తోంది. వీరి మధ్య పెరిగిన దూరం అటు కార్పొరేషన్ ఉద్యోగులను, ఇటు కార్పొరేటర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. మేయర్ మాటలు అసిస్టెంట్ కమిషనర్ ఖాతరు చేయడం లేదని స్వయంగా కార్పొరేటర్లే బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని అభివృద్ధి పనులు, ఇతర బిల్లులకు సంబంధించి తీవ్ర నిర్లక్ష్యం, అలసత్వం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయింది కార్పొరేషన్.


### అసిస్టెంట్ కమిషనర్ గుప్పెట్లో ఉద్యోగులు

కార్పొరేషన్ లోని వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులను తన కనుసన్నల్లో పనిచేసేలా అసిస్టెంట్ కమిషనర్ పట్టు సాధించినట్లు తెలుస్తోంది. మేయర్ చెప్పే ప్రతి పనికి ఉద్యోగులు అడ్డు తగులుతూ సహకరించడం లేదు. కార్పొరేషన్ కమిషనర్ సైతం అసిస్టెంట్ కమిషనర్ చెప్పిన మాటకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే చర్చ కార్పొరేషన్ వర్గాల్లో వినిపిస్తోంది. అసిస్టెంట్ కమిషనర్ వ్యవహార శైలి మేయర్ కు తలనొప్పిగా మారింది. కక్కలేక, మింగలేక కాలం వెల్లదీస్తున్నా కార్పొరేషన్ లో రోజువారి సాధారణ కార్యకలాపాలను కూడా ఆమె నియంత్రించలేకపోతున్నారు. కిందిస్థాయి ఉద్యోగులను కూడా నియంత్రించలేని స్థితిలో మేయర్ ఉన్నారు. దీంతో మేయర్ ను నమ్ముకున్న ఉద్యోగులు ఇబ్బందుల పాలవుతున్నారు. వివిధ విభాగాల్లో డిప్యూటేషన్ల కోసం మేయర్ దగ్గరకు వెళ్లినప్పటికీ వారికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో తిరిగి కార్పొరేషన్ లో చక్రం తిప్పే ఉద్యోగుల వద్దకే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

### ఆయన రూటే సపరేట్

ఖమ్మం కార్పొరేషన్ లో అసిస్టెంట్ కమిషనర్ మోనార్ లా తయారయ్యాడు. ఎవరిని లెక్కచేసే స్థితిలో ఆయన లేడు. కనీసం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో డివిజన్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేటర్ల ఫోన్ నెంబర్లు సైతం ఆయన ఫోన్లో లేకపోవడం ఆశ్చర్యకరం. సంస్థలో పనిచేసే ఏ ఉద్యోగైన ఆయన ఛాంబర్ కు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి కార్యాలయంలో ఉంది. మీరు మాటను కనీసం లెక్కచేయకుండా ఉండడంతో, ఆమె పలుమార్లు కార్పొరేటర్ల వద్ద తన ఆవేదనను వెలిబుచ్చినట్లు తెలిసింది. డిప్యూటీ సీఎం పిలిస్తేనే రాను.. నేర్పిస్తే వస్తానా అంటూ అహంకారంగా మాట్లాడిన మాటలను మేయర్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ అసిస్టెంట్ కమిషనర్ పై ఇప్పటివరకు దృష్టి సారించకపోవడం గమనార్హం. అసిస్టెంట్ కమిషనర్ గత మూడు నెలల క్రితం హైదరాబాద్ బదిలీ అయ్యాడు. అతను వెళ్ళిపోతాడని అనుకున్న అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇంతలో పిడుగు లాంటి వార్త. ఖమ్మం కుర్చీని వదిలేది లేదు.. అంటూ ఇక్కడే తన దర్జా వెలగబెడుతున్నాడు. గత మూడు రోజుల క్రితం ఆయనకు ప్రమోషన్ లభించింది. స్వయంగా ఆయనే స్వీట్లు పంచి తనకు ప్రమోషన్ వచ్చిందని సంతోషాన్ని వెలిబుచ్చాడు. దీంతో మేయర్ తో సహా ఉద్యోగులు కూడా బదిలీపై వెళుతున్నందుకు ఆనందపడ్డారు. ఈ ఆనందమైనా వారికి దక్కుతుందో.. లేక ప్రమోషన్ వచ్చిన ఇక్కడే కొనసాగేటట్లు ఆర్డర్ ఏమైనా తెచ్చుకొని వారి ఆనందాన్ని ఆవిరి చేస్తాడేమో అనే ఆందోళనలో ఉద్యోగులు ఉన్నారు.







# తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి
- కడప జిల్లాలో ముగ్గురు..జనగామలో ముగ్గురు దుర్మరణం

**జనగామ/కడప, ఏప్రిల్14 (జనంసాక్షి):** తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒంటిమిట్ట నడింపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢ కొట్టింది. ప్రమాదంలో జీపులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఘటన స్థలంలోనే మృతి చెందారు. మూడు వాహనాలు ఢీ కొని ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీసు రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులను నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డితోపాటు- డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణలోని జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ శివారు జాతీయ రహదారిపై లారీని వెనక నుంచి కారు ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ కియా కారు వెళు తున్నట్లు- పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు

## చరిత్రలో నిలిచిపోయేలా
# బీఆర్ఎస్ రజతోత్సవ సభ

- ఈ నెల 27న వరంగల్ లో జరిగే సభను విజయవంతం చేయాలి
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఈ నెల 27న వరంగల్ లో చరిత్రలో నిలిచిపోయేలా జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సూర్యాపేట నియోజకవర్గ ముఖ్య నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుతో స్వచ్ఛందంగా తరలివెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నారని అన్నారు. మాజీ సీఎం స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారని అన్నారు.అతి తక్కువ సమయంలో వైఫల్యం చెందిన ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి పాలన ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందన్నారు.అన్ని రంగాల ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు.రైతుబంధు, రైతు భరోసా, రైతు బీమా లేదని, రుణమాఫీ పూర్తి కాలేదన్నారు.ఆసరా పింఛన్లు పెంచలేదని, ఉన్న పింఛన్లను సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు.అన్ని రంగాల ప్రజల నోట నేడు కేసీఆర్ మాటలే వినిపిస్తున్నాయని అన్నారు.నీళ్లు లేక ఎండిన పంటలు,చేతికొచ్చిన ఎంతో కొంత పంటకు మద్దతు ధర లేక అన్నదాతల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, రైతాంగం ఇలా అన్ని రంగాలలో ఎవరి నోట విన్న నేడు కేసీఆర్ మాటే వినిపిస్తుందని, గత పదేండ్లు బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రశాంత వాతావరణాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఉద్యమ సమయంలోనే అందరి కష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ దే అని కొనియాడారు.ఆయన నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధితో మన రాష్ట్రాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నామని అన్నారు.ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అంతా నమ్ముతున్నారని అన్నారు.అందుకే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ మాటల కోసం ప్రజలంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ కలలుగన్న సమసమాజం
# కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం ఎమ్మెల్యే బాలు నాయక్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రముఖ భారత స్వాతంత్రోద్యమ వీరుడు డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల పెంపు వంటి సాహసోపేత నిర్ణయాలతో అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమన్నారు. అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. వారివెంట నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పట్టణ అధ్యక్షుడు ఎంఏ కైసర్ ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, నీలం శ్రీనివాస్ యాదవ్, చందా ధనుంజయ, గడ్డం శ్రీరాములు, రవి నాయక్, మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్, ఎండి నజీర్ మౌలానా, వస్కుల బక్కలయ్య, అందుగుల లింగయ్య, లాలు నాయక్ మాడ్గుల యాదగిరి, మంగ్యా నాయక్, విప్పలపల్లి జితేందర్ యాదవ్ మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి

- కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు



**తిరుమల, ఏప్రిల్14 (జనంసాక్షి) :** ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ.. తొలుత ఆమె శ్రీభూవరాహస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అన్యమతస్థురాలు కావడంతో మొదట అతిథిగృహంలో డిక్లరేషన్‌పై సంతకం చేశారు.

# అంబేద్కర్ కృషితోనే ప్రజలందరికీ రాజ్యాధికారం

- కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాడాలి
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ టౌన్ ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** దేశ ప్రజలందరికీ రాజ్యాధికారం హక్కు కల్పించిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మాదిగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు కులాలు,మతాలు,వర్గాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు దేశ ప్రజలందరికీ అందేలా రాజ్యాంగం రచించిన మహానేత అంబేద్కర్ ఆయన రాసిన రాజ్యాంగం ఆధారంగానే పరిపాలన జరిగిందని ఇటీవల అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్రంలో పరిపాలన కొనసాగుతుందని తమ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎదుర్కొంటామన్నారు.అంబేద్కర్ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ మంచి రాజ్యాంగం రాశారని ఆ రాజ్యాంగాన్ని పాటిస్తేనే ఆయనకు ఘనమైన నివాళు లు అందుతాయి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు దామోదర్ రాజనర్సింహ ,ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, శ్రీధర్, తుమ్మల నాగేశ్వరరావు,సీతక్క ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీ కుల గణన లకు కృషి చేశారని వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమానికి పార్టీలకతీతంగా ముందుకు వచ్చి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.కోదాడ అంబేద్కర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయాలని దళిత ఐక్యవేదిక నాయకులు కోరగా అంచనాలు వేయించి సిద్ధం చేస్తే వెంటనే మంజూరు చేస్తానన్నారు.మున్సిపాలిటీలో తొలగించిన కామాటీలను తిరిగి తీసుకునేందుకు రాష్ట్ర సచివాలయంలో అధికారులతో మాట్లాడుతున్నారని త్వరలో తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. కోదాడలో బస్టాండ్ నిర్మాణానికి చిలుకూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆకుపాములలో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయడంతో పాటు కోదాడలో అండర్ డ్రైనేజీ సిస్టం నిర్మాణానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 450 కోట్లు మంజూరు చేయించారని వెల్లడించారు.ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.సభాధ్యక్షులు చింత బాబు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, కంభంపాటి శ్రీను,గంధం యాదగిరి, కత్తి వెంకటేశ్వర్లు, చీమ శ్రీను,గంధం పాండు,పంది తిరపయ్య, గంధం బంగారు,నెమ్మది సురేష్,పిడమర్తి బాబురావు,ఎర్రుల చిన్ని,పారా సీతయ్య,వంటిపులి వెంకటేష్ కుడుముల లక్ష్మీనారాయణ,గాలి శ్రీనివాస్ నాయుడు,సత్తిబాబు, ఓరుగంటి ప్రభాకర్,కర్ల విజయరావు,ఏపూరి సత్యరాజు,సోమపంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రాజకీయ దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

- అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్ష
- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



**తుంగతుర్తి ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేద్కర్ ఒక గొప్ప రాజకీయ సామాజిక దార్శనికుడు న్యాయ కోవిదుడు అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పోరాటబంత బహుజనుల రాజ్యాధికారం కోసం సాగిందని అన్నారు. బహుజనులకు రాజ్యాధికారమే కాకుండా సంపదను సమత ను సమ సమాజ నిర్మాణాన్ని కలిగించాలని బలంగా నమ్మే వ్యక్తి అని అన్నారు. బహుజనులు బానిసలుగా బతుకుద్దని పాలకులుగా బతకాలని చెప్పిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు. అంబేద్కర్ త్యాగ జీవితమే మనకు దిక్సూచి అని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరు అని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వలన నేను ఎమ్మెల్యేగా ఉన్నానని ప్రతి ఒక్కరూ ఆయన వ్రాసిన రాజ్యాంగం ద్వారా లబ్ధి పొందాలని అన్నారు. అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసి బహుజనులకు రాజ్యాధికారం దక్కే విధంగా రాజ్యాంగం రచించిన మహానుభావుడు అని కొనియాడారు. రాజ్యాంగాన్ని రచించి దేశానికి అద్భుతమైన మార్గం నిర్దేశించిన అంబేద్కర్ను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు భారత రాజ్యాంగ రూపకల్పనలో లౌకిక సామ్యవాద ప్రజాస్వామ్య భావాలను వ్యక్తీకరించాడని అన్నారు. అంబేద్కర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం సహకారమైందన్నారు. దేశ భవిష్యత్తుకు దశ దిశ చూపిన మార్గదర్శి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షుడు గంగరి గోవర్ధన్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబా. మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు కత్తుల నరేష్. అంబేద్కర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కొండగడుపుల ప్రశాంత్. దేవాలయ కమిటీ చైర్మన్ అనగందుల సంజీవ. కాంగ్రెస్ నాయకులు కాసర్ల గణేష్. మాచర్ల అనిల్. దాసరి శ్రీనివాస్. కొండరాజు. పెదబోయిన అజయ్ కుమార్. సృజన్ కుమార్ కలకోట్ల మల్లేష్. ఉప్పుల రాంబాబు బొంకూరి రమేష్ పాల్గొన్నారు.

# విపణి


## ‘మివి’ ఇక విస్తృతంగా..

- రూ.1,000 కోట్లు టార్గెట్..
- హైదరాబాద్‌లో తయారీ కేంద్రం


**జనంసాక్షి:**హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌ఉత్పత్తుల సంస్థ ‘మివి’ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2025-26) రూ.1,000 ఆదాయాన్ని సాధించాలన్న లక్ష్యాన్ని పెట్టుకుంది. మరిన్ని విభాగాల్లో ఉత్పత్తులను ఆవిష్కరించడంతోపాటు మరిన్ని ప్రాంతాలకు కార్యకలాపాలను విస్తరించడం, కొత్త తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, మార్కెటింగ్ వ్యూహాల అమలు ద్వారా దీన్ని సాధించనున్నట్టు మివి సహ వ్యవస్థాపకులు మిధుల దేవభక్తుని, విశ్వనాథ్ కందుల ప్రకటించారు. ఈ సంస్థ 2024-25లో రూ.300 కోట్ల ఆదాయాన్ని నమోదు చేయడం గమనార్హం. 1,500 మందికి ఉపాధి కల్పిస్తోంది. కంపెనీ విస్తరణ ప్రణాళికల గురించి ఓ వార్తా సంస్థతో సహ వ్యవస్థాకులు వివరాలు పంచుకున్నారు. ఐవోటీ డివైజ్‌లు, స్మార్ట్ వేరబుల్స్, స్మార్ట్ సీసీటీవీ కెమెరాలు, స్పీకర్లలోని ప్రవేశించనున్నట్టు చెప్పారు. అలాగే, ప్రస్తుత ఆడియో, మొబైల్ యాక్సెసరీల కార్యకలాపాలను మరింత విస్తరించనున్నట్టు తెలిపారు. ఇయర్ బడ్స్‌ను విడుదల చేయడం ద్వారా తొలుత ఇయర్‌ఫోన్లలోకి ప్రవేశించనున్నట్టు మిధుల ప్రకటించారు. ఏఐ ఆధారిత ప్లాట్‌ఫామ్ ‘మివి ఏఐ’ని కంపెనీ ఇటీవలే ఆవిష్కరించడం గమనార్హం. తన ఉత్పత్తులకు ఏఐ టెక్నాలజీని జోడించడం ద్వారా కస్టమర్లకు మెరుగైన అనుభవం ఇచ్చే లక్ష్యంతో ఉంది. ఈ ఏఐ ప్లాట్‌ఫామ్ సాయంతో తమ ఆదాయాలను రెట్టింపు చేసుకోనున్నట్టు కంపెనీ వ్యవస్థాపకులు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ప్రజల నుంచి నిధులు (ఐపీవో) సమీకరించనున్నట్టు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న తయారీ కేంద్రం జూన్ నాటికి కార్యకలాపాలు మొదలు పెడుతుందని మివి ప్రమోటర్లు ప్రకటించారు. 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటయ్యే ఈ సదుపాయం ద్వారా విడిభాగాల తయారీపై దృష్టి సారిస్తామని, అంతర్జాతీయ బ్రాండ్లతో భాగస్వామ్యాలను కుదుర్చుకోనున్నట్టు తెలిపారు. యూఎస్, మధ్యప్రాచ్యం, యూరప్ మార్కెట్లలోకి విస్తరించనున్నట్టు చెప్పారు.




# కళల దొంగ.. ఏఐ




**జనంసాక్షి:**సాంకేతికత పెరుగుతున్న కొద్దీ కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తున్నాయి. మొన్నటికిమొన్న ఓపెన్‌ఏఐ తీసుకొచ్చిన ఏఐ జనరేటివ్ ఆర్ట్ జీబ్లీ టూల్ ఎంత పాపులర్ అయిందో అందరికీ తెలిసిందే. ఒక సంస్థ ప్రజల్లో ఆదరణ పొందే సర్వీసును అందుబాటులోకి తీసుకొస్తే పోటీ కంపెనీలు కూడా తమ యూజర్లను కాపాడుకునేందుకు ఎలాగైనా అదే తరహా, అంతకంటే మెరుగైన సేవలు అందించేందుకు పావులు కదుపుతాయి. అందులో భాగంగానే గూగుల్, గ్రోక్‌ఏఐ వంటి సంస్థలు కూడా ఏఐ ఆర్ట్ జనరేషన్ ఇమేజ్‌ను అందిస్తున్నాయి. కానీ ఇది నిజమైన కళాకారుల కళలను అనుసరిస్తూ, కాపీ రైట్ ఆందోళనలకు దారితీస్తుందని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏఐ నమూనాలు శిక్షణ కోసం చాలాసార్లు కాపీరైట్ చేసిన కంటెంట్ డేటాసెట్లపై ఆధారపడతాయి. స్పష్టమైన అనుమతి లేకుండా ఇటువంటి కంటెంట్‌ను ఉపయోగించడం కాపీరైట్ ఉల్లంఘన కిందకు వస్తుందని కొందరు ఆందోళన చెందుతున్నారు. దాంతో కృత్రిమ మేధ సృష్టించిన ఆర్ట్ కంటెంట్ ఓనర్‌షిప్ ఎవరనే దానిపై సందిగ్ధత నెలకొంటుంది. ఏఐ ఆర్ట్ జనరేటర్లు నిర్దిష్ట కళాత్మక శైలులను అనుకరిస్తాయి. ఇది మానవ కళాకారుల ఒరిజినాలిటీని బలహీనపరుస్తుంది. ఏఐ ఆర్ట్ కంటెంట్ మానవ కళాకారుల పనిని తగ్గిస్తుంది. ఇది వారిని ఆర్థిక ఊబిలోకి నెట్టివేస్తుందనే అభిప్రాయాలున్నాయి. ఏఐ జనరేటెడ్ ఆర్ట్ ఒక కళాకారుడి శైలిని ప్రతిబింబించగలదేమో కానీ తన విలువలను, ఉద్దేశాలను తెలుపలేదు. ఉదాహరణకు, హయావో మియాజాకి (శాంతికి సంబంధించిన కళాకండాలు వేసే చిత్రకారుడు) వంటి కళాకారుడి శైలికి విరుద్ధంగా సైనిక, హింసాత్మక చిత్రాలను ఏఐ సృష్టిస్తోంది. కృత్రిమ మేధ చారిత్రక విషాదాలు లేదా సాంస్కృతిక సంఘటనలు వంటి సున్నితమైన అంశాలను చిత్రాల రూపంలో స్టైలిష్‌గా చూపుతుంది. కొన్నిసార్లు విచిత్రమైన రీతిలో వాటిని ప్రదర్శిస్తుంది. ఇది ఆయా సంఘటనల వల్ల ప్రభావితమైన వారికి ఎంతో భావోద్వేగాన్ని కలిగిస్తుంది. ప్రముఖ కంపెనీల ఏఐ ఆర్ట్ జనరేటివ్ ఇమేజింగ్ వ్యవస్థలు సృష్టిస్తున్న కంటెంట్‌కు పరిమితులుండాలని కొందరు అంటున్నారు. ఎదుటివారి మనోభావాలు, ఆర్థిక, సామాజిక స్థితి దిగజారకుండా ఉండేంతవరకు పరిమితులకు లోబడి ఏఐ కంటెంట్ ఉండే సరిపోతుందని తెలుపుతున్నారు. అందుకు సమగ్ర విధానాలు రూపొందించడానికి ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేయాలని సూచిస్తున్నారు.




## అకౌంట్‌లను వెంటనే ఫ్రీజ్ చేసే అధికారాలు కావాలి

**జనంసాక్షి:**న్యూఢిల్లీ: అక్రమ లావాదేవీలకు వీలు కల్పిస్తున్న మ్యూల్ ఖాతాలను వెంటనే స్తంభింపజేసేందుకు (ఫ్రీజ్) బ్యాంక్ సిబ్బందికి అధికారాలు ఇవ్వాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వర్కింగ్ గ్రూప్ ఆర్‌బీఐకి ఈ మేరకు ప్రతిపాదన చేయనున్నట్టు తెలిపింది. సైబర్ నేరస్థులు ఈ మ్యూల్ ఖాతాల ద్వారానే నిధులు తరలిస్తుంటారన్నది గమనార్హం. కొంత కమీషన్ ముట్టచెప్పి వేరే వారి ఖాతాలను లావాదేవీలకు వినియోగించుకుంటూ ఉంటారు. కొన్ని సందర్భాల్లో ఖాతాదారుల ప్రమేయం లేకుండా కూడా వారి ఖాతాలను వినియోగిస్తుంటారు. అంతర్గత వ్యవస్థలు ఈ తరహా లావాదేవీల గురించి హెచ్చరించిన వెంటనే ఖాతాలను నిలిపివేసే అధికారం ఇవ్వాలని కోరనున్నట్టు వర్కింగ్ గ్రూప్ తెలిపింది. ప్రస్తుతం ఏదైనా ఖాతాను ఫ్రీజ్ చేయాలంటే కోర్టు లేదా దర్యాప్తు సంస్థల ఆదేశాలతోనే బ్యాంక్ సిబ్బంది చేయగలరు. మరోవైపు అక్రమ లావాదేవీలకు అవకాశం ఉన్న ఖాతాలను గుర్తించేందుకు బ్యాంక్‌లు సైతం తనిఖీ చేయాలన్నది మరో ప్రతిపాదన.




## ఐటీకి అనిశ్చితి కొంతకాలమే: టీసీఎస్ సీఈవో

**జనంసాక్షి:**ముంబై: ప్రపంచ దేశాల మధ్య టారిఫ్‌ల కారణంగా తలెత్తిన అనిశ్చితి స్వల్పకాలమే కొనసాగనున్నట్లు సాఫ్ట్‌వేర్ సేవల దిగ్గజం టీసీఎస్ సీఈవో, ఎండీ కె.కృతివాసన్ పేర్కొన్నారు. వెరసి ఐటీ సేవల పరిశ్రమకు కొంతకాలమే అనిశ్చితి సవాళ్లు సృష్టించనున్నట్లు అభిప్రాయపడ్డారు. కొద్ది నెలల్లోనే పరిష్కారం లభించనున్నట్లు అంచనా వేశారు. 39 బిలియన్ డాలర్ల విలువైన కంపెనీ ఆర్డర్ బుక్ భవిష్యత్ ఆదాయ ఆర్జనకు హామీ ఇస్తున్నట్లు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. డీల్ పైప్‌లైన్ పటిష్టంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులతో కొంతమంది క్లయింట్ల నుంచి విచక్షణ వ్యయాలు నిలిచిపోతున్నట్లు వెల్లడించారు. అయితే ధరల విషయంగా ఒత్తిడిలేదని స్పష్టం చేశారు. నిజానికి వార్షికంగా, త్రైమాసికవారీగా ధరలు స్వల్పంగా మెరుగుపడినట్లు తెలియజేశారు. గతేడాదికి 30 బిలియన్ డాలర్ల ఆదాయం సాధించిన కంపెనీ విచక్షణ వ్యయాల వాటాపై వివరణ ఇవ్వని సంగతి తెలిసిందే. ఇవి ఆదాయంలో కీలకమే అయినప్పటికీ ప్రస్తుత ట్రెండ్‌వల్ల కంపెనీపై ప్రతికూల ప్రభావం పడలేదని యూఎస్‌లో పరిస్థితులు సర్దుకుంటే ఉత్తర అమెరికా బిజినెస్‌లో తిరిగి పురోభివృద్ధి అందుకోగలమన్నారు

## ఎట్టకేలకు బంగారానికి బ్రేకులు..

### ధరల పెరుగుదల నుంచి కాస్త ఉపశమనం



**జనంసాక్షి:**వరుసగా ఐదు రోజులుగా దూసుకెళ్తున్న పసిడి ధరలకు బ్రేక్ పడింది. దేశంలో బంగారం ధరలు నేడు కాస్త దిగొచ్చాయి. స్వల్పంగా రూ. 150-రూ.160 మేర తగ్గుదల నమోదైంది. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. నేటి బంగారం ధరలు ఏయే ప్రాంతాల్లో ఎలా ఉన్నాయనేది ఇప్పుడు తెలుసుకుందాం .హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 87,550 వద్ద, 24 క్యారెట్ల పసిడి రేటు రూ. 95,510 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు వరుసగా రూ.150, రూ.160 చొప్పున తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.95,660 వద్ద, 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,700 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.160, రూ.150 చొప్పున తగ్గుదలను నమోదు చేశాయి.

**అప్పుపై వడ్డీ తగ్గించిన ప్రముఖ బ్యాంక్**

చైన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 87,550 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 95,510 వద్దకు వచ్చాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.150, రూ.160 చొప్పున క్షీణించాయి. బెంగళూరు, ముంబై ప్రాంతాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా వెండి ధరల్లోనూ నేడు స్వల్ప తగ్గుదల నమోదైంది. క్రితం రోజుతో పోలిస్తే వెండి ధర కేజీకి రూ.100 క్షీణించింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ రూ.1,09,900 వద్ద ఉండగా ఢిల్లీలో రూ. 99,900 వద్దకు దిగివచ్చింది.

## విదేశాల్లో ఛోక్సీ స్టోరీలు అంతా ఇంతా కాదు

### ఓసారి కిడ్నాప్.. మరోసారి హనీట్రాప్



**జనంసాక్షి:** వజ్రాల వ్యాపారి, ఆర్థిక నేరగాడు మెహుల్ ఛోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అతడి కదలికలపై భారత ఏజెన్సీలు కొన్ని నెలలుగా నిఘా పెట్టి, ఆ సమాచారాన్ని విదేశీ ఏజెన్సీలతో పంచుకున్న నేపథ్యంలో ఈ అరెస్టు చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో అతడి కిడ్నాప్, హనీట్రాప్ స్టోరీలు మరోసారి వెలుగులోకి వచ్చాయి పీఎన్‌బీ బ్యాంకును రూ.13,500కోట్లకు మోసగించిన కేసులో ప్రధాన నిందితుడైన ఛోక్సీ.. 2018లో భారత్ నుంచి ఆంటిగ్వాకు పారిపోయాడు. పెట్టుబడులు పెట్టడం ద్వారా ఆ దేశ పౌరసత్వాన్ని పొందాడు. 2021లో ఆంటిగ్వాలో అదృశ్యమైన అతడు రెండు రోజులకు పక్కనే ఉన్న డొమినికాలో ప్రత్యక్షమయ్యాడు. అక్రమంగా దేశంలోకి ప్రవేశించాడన్న కారణాలతో ఆ దేశ పోలీసులు ఛోక్సీని అరెస్టు చేశారు. అప్పుడు ఆ అదృశ్యంపై అనేక వార్తలు వచ్చాయి. క్యూబా పారిపోయేందుకు అక్రమంగా డొమినికాలో ప్రవేశించాడని, అక్కడి పోలీసులు తెలిపారు. కానీ ఛోక్సీ న్యాయవాదులు మాత్రం అతడిని కిడ్నాప్ చేసి వేధింపులకు గురిచేసి, బోట్‌లో బలవంతంగా డొమినికాకు తీసుకొచ్చారని చెప్పారు. దాని వెనక భారత ఏజెంట్ల పాత్ర ఉందని ఆరోపించారు. ఇక ఇదే సమయంలో హనీట్రాప్ వార్తలు వచ్చాయి. 2020లో హంగేరియన్ జాతీయురాలైన బార్బరా జబారికా.. ఛోక్సీని వలపువలలోకి దించిందని అతడి భార్య ప్రీతి ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను జబారికా తోసిపుచ్చింది. “నేను ఛోక్సీ గర్ల్‌ఫ్రెండ్‌ను. నాకంటూ ఆదాయం ఉంది. అతడి డబ్బు, నగలు, హోటల్ బుకింగ్స్..ఇలాంటివేవీ నాకు అవసరం లేదు. ఆగస్టు 2020లో రాజ్ (ఛోక్సీని ఉద్దేశించి) నాకు పరిచయం అయ్యాడు. నా నంబర్ అడిగాడు. అక్కడే మా స్నేహం ప్రారంభమైంది. మళ్లీ మనం క్యూబాలో కలుస్తామేమో అని అన్నాడు” అని ఆమె వెల్లడించింది. అప్పుడు అతడు క్యూబాకు మకాం మార్చాలనుకున్నాడని దానిని బట్టి తెలుస్తోంది. తనను కొట్టి, ఆంటిగ్వా నుంచి డొమినికాకు తీసుకెళ్తున్నప్పుడు ఆమె తనకు ఎలాంటి సహాయం చేయలేదని తర్వాత ఛోక్సీ ఆరోపించాడు. తన కిడ్నాప్ ప్లాన్‌లో బార్బరా ఒక భాగమని ఆమె ప్రవర్తించిన తీరును బట్టి అర్థమైందన్నారు. మొత్తంగా అతడిని భారత్‌కు రప్పించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఇప్పుడు బెల్జియంలో అరెస్టయ్యాడు. ఛోక్సీ అప్పగింత కోసం భారత్ అభ్యర్థన చేసిందని బెల్జియం తొలిసారి వెల్లడించింది. దానిని పరిశీలిస్తున్నట్లు తెలిపింది. భారత్-బెల్జియం మధ్య అప్పగింతకు సంబంధించిన ఒప్పందం ఉంది. దాని ప్రకారం.. నేరానికి పాల్పడిన పారిపోయిన వ్యక్తి తమ దేశంలో ఉంటే అప్పగించడానికి వీలు ఉంది. సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ శిక్ష విధించే నేరం, ఆర్థిక నేరాలు, మోసం, పన్నులు ఎగవేత, ఆదాయానికి సంబంధించిన నేరాలు కూడా ఈ ఒప్పందం కిందికి వస్తాయి. అయితే ఈ అప్పగింతను వ్యతిరేకించడానికీ అవకాశాలున్నాయి. రాజకీయ, మిలిటరీ సంబంధిత నేరాలు లేక జాతి, మతం, జాతీయత, రాజకీయ అభిప్రాయాలు ఆధారంగా సదరు వ్యక్తిని అప్పగించాలన్న అభ్యర్థన వస్తే వాటిని తిరస్కరించొచ్చు. ప్రస్తుతం ఛోక్సీపై కుట్ర, మోసం, అవినీతి అభియోగాలు నమోదై ఉన్నాయి.

### బెల్జియంలో వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ అరెస్టు

దీంతో, ఛోక్సీని తర్వలోనే భారత్‌కు అప్పగించే అవకాశం ఉంది. ఇక, పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేసిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ విదేశాలకు పారిపోయిన సంగతి తెలిసిందే. దీంతో, అతడిని భారత్‌కు రప్పించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అయితే, అతడు బెల్జియంలో ఉన్నట్లు ఇటీవల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది. ఈ నేపథ్యంలో సీబీఐ అభ్యర్థన మేరకు అతడిని బెల్జియం అధికారులు అరెస్ట్ చేశారు. ఇక, ఛోక్సీని అరెస్టు చేస్తున్నప్పుడు ముంబై కోర్టు జారీ చేసిన రెండు ఓపెన్-ఎండ్ అరెస్ట్ వారెంట్లను పోలీసులు ప్రస్తావించినట్టు తెలుస్తోంది.

# జాతీయం అంతర్జాతీయం

## అత్యాధునిక యుద్ధనౌక నిర్మాణంలో ఉత్తరకొరియా తలమునకలు

**జనంసాక్షి:**ఉత్తర కొరియా నౌకాదళం ఓ అతిపెద్ద నౌకను తయారుచేసే పనిలో తలమునకలైంది. ఈ విషయాన్ని మాక్సర్ టెక్నాలజీస్, ప్లానెట్ ఉపగ్రహాలు పసిగట్టాయి. ప్రస్తుతం ఆ దేశ నౌకాదళంలో ఉన్న వార్‌షిప్‌ల కంటే ఈ కొత్తది దాదాపు రెండింతలు ఉండనుంది. ప్రస్తుతం ఆ యుద్ధ నౌకపై ఆయుధ, అంతర్గత వ్యవస్థలను నిర్మిస్తున్నారు. దీని పనులు ఆ దేశ ఉత్తర తీరంలో జరుగుతున్నాయి. డిజైన్ ఆధారంగా బహుశా ఇది గైడెడ్ మిసైల్ ఫ్రిగెట్ కావచ్చొని చెబుతున్నారు. ఇది వర్టికల్ లాంచ్ ట్యూబ్‌ల ద్వారా క్షిపణలను మోసుకెళ్లనుంది. దీని పొడవు సుమారు 140 మీటర్లుగా అంచనా వేశారు. కిమ్ అధికారం చేపట్టాక సైనిక దళాలను అత్యంత వేగంగా ఆధునికీకరిస్తున్నారు. అమెరికాకు చేరే స్థాయి ఖండాంతర క్షిపణులను ఇప్పటికే ఉత్తర కొరియా సమకూర్చుకొంది. ఈ ఆయుధాల తయారీకి అవసరమైన టెక్నాలజీ, పరికరాలను ఎవరూ ఉత్తరకొరియాకు విక్రయించకుండా ఐరాస ఆంక్షలు విధించింది. రష్యాతో మంచి సంబంధాలు ఉండటంతో ఆంక్షల ప్రభావం లేకుండా చూసుకొంది. ఆ ఫ్రిగెట్ నిర్మాణానికి అవసరమైన టెక్నాలజీ మాస్కో నుంచి అంది ఉంటుందని దక్షిణ కొరియా నిపుణులు చెబుతున్నారు. కాకపోతే టెక్నాలజీ పరంగా ఈ నౌక బలహీనంగా ఉండొచ్చని అమెరికా నిపుణులు చెబుతున్నారు. కమ్యూనికేషన్లు, అకోస్టిక్ సెన్సర్లు, ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించినవి తయారుచేయడం సవాళ్లతో కూడుకున్న పనిగా పేర్కొంటున్నారు.



## కేంద్రానికి ఆర్‌బీఐ ఈసారీ భారీగానే..

### 2026 ఆర్థిక సంవత్సరంలోనూ సుమారు రూ.3.5 లక్షల కోట్లు ఇచ్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం

**జనంసాక్షి:**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తన వద్ద ఉన్న మిగులును కేంద్రానికి బదిలీ చేయడం పరిపాటిగా మారింది. 2025 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రభుత్వానికి భారీగానే ఆర్‌బీఐ డివిడెండ్ రూపంలో ముట్టజెప్పిందని ఆర్థికవేత్తలు తెలుపుతున్నారు. గడిచిన ఏడాదిలో ఆర్‌బీఐ కేంద్రానికి ఇచ్చిన మొత్తం ఏకంగా రూ.2.5 లక్షల కోట్లకు మించి ఉంటుందని అంచనా వేస్తున్నారు. గత ఏడాది రికార్డు చెల్లింపులతో పోలిస్తే 2026 ఆర్థిక సంవత్సరంలోనూ అంతకుమించి సుమారు రూ.3.5 లక్షల కోట్లు ఇచ్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. అసలు ఆర్‌బీఐకి ప్రధాన ఆదాయవనరుగా ఉన్న మార్గాలేమిటో తెలుసుకుందాం. పెద్ద ఎత్తున లిక్విడిటీ కార్యకలాపాల ద్వారా వచ్చే వడ్డీ రిజర్వ్ బ్యాంక్‌కు ప్రధాన ఆదాయ వనరుగా ఉంటుంది. లిక్విడిటీ అడ్జస్ట్‌మెంట్ ఫెసిలిటీ (ఎల్‌ఏఎఫ్) కింద రెపో ఆపరేషన్ల ద్వారా బ్యాంకులకు నిధులు ఇస్తుంది. బ్యాంకులు ప్రభుత్వ సెక్యూరిటీలను తాకట్టు పెట్టి ఆర్‌బీఐ నుంచి అప్పు తీసుకుంటాయి. ఆర్‌బీఐ ఈ రుణాలపై వడ్డీని సంపాదిస్తుంది. ఎల్‌ఏఎఫ్ మాదిరిగానే మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (ఎంఎస్‌ఎఫ్) ద్వారా బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి కొంచెం అధిక వడ్డీ రేటుతో అదనపు నిధులను పొందడానికి అనుమతిస్తుంది. లిక్విడిటీ నిర్వహణ కోసం ఆర్బీఐ బహిరంగ మార్కెట్లో ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేసి విక్రయిస్తుంది. దీన్ని ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ (ఓఎంఓ) అంటారు. లిక్విడిటీ నియంత్రణ దీని ప్రాథమిక లక్ష్యం అయితే, ఈ లావాదేవీలు వడ్డీని సమకూరుస్తాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నుంచి ప్రభుత్వానికి మిగులు బదిలీ అనేక విధాలుగా




ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ప్రతికూల ప్రభావాలను కూడా కలిగిస్తుంది. మిగులు బదిలీ కోసం ఆర్‌బీఐ తన ఆకస్మిక నిల్వలనువాడుకునే ప్రమాదం ఉంది. ఇది ఆర్థిక సంక్షోభాలకు సమర్థవంతంగా స్పందించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ప్రతిసారి పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి మిగులు బదిలీ చేస్తుంటే కేంద్రం డిమాండ్‌కు ఆర్‌బీఐ ప్రభావితమవుతుందనే భావన కలుగుతుంది. ఇది దాని స్వయంప్రతిపత్తి, విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. మిగులు బదిలీలు తక్షణ ఆర్థిక ఉపశమనాన్ని అందించినప్పటికీ అవి స్థిరమైన ఆదాయ-ఉత్పాదక చర్యలను అమలు చేయకుండా ప్రభుత్వాన్ని నిరుత్సాహపరుస్తాయి. ఇది దీర్ఘకాలిక ఆర్థిక సవాళ్లకు దారితీస్తుంది.

## అగ్నిప్రమాదం.. బతుకు చిద్రం

### చరిత్రలోని భారీ అగ్నిప్రమాదాలు

***జనంసాక్షి:***ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా కైలాసపట్నంలోని ఒక బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది సజీవ దహనమయ్యారు. ఇటువంటి విషాద ఘటనలు దేశంలో గతంలోనూ చోటుచేసుకున్నాయి. బాణసంచా తయారీలో సరైన జాగ్రత్తలు తీసుకోని కారణంగానే ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత మూడు దశాబ్దాల్లో భారత్‌లో చోటుచేసుకున్న భారీ అగ్ని ప్రమాదాలివే..

***1. దబ్వాలి, హర్యానా:*** *1995, డిసెంబర్ 24న హర్యానాలోని దబ్వాలిలో డీఏవీ స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వెదురు బొంగుల వేదికపై అగ్ని ప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 400 మంది మృతిచెందారు. 160 మంది గాయపడ్డారు.*

***2. బరిపద, ఒడిశా:*** *1997, ఫిబ్రవరి 23న ఒడిశాలోని బరిపదలో ఒక మతపరమైన సమావేశంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 176 మంది మరణించారు. ఇది ఒడిశాలో జరిగిన అత్యంత ఘోరమైన అగ్ని ప్రమాదాలలో ఒకటిగా నిలిచింది.*

***3. ఉపహార్, ఢిల్లీ:*** *1997 జూన్ 13న ఢిల్లీలోని ఉపహార్ సినిమా థియేటర్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 60 మంది మరణించారు. 103 మంది గాయపడ్డారు. థియేటర్‌లో సరైన ఎగ్జిట్ ద్వారాలు లేకపోవడం, భద్రతా నిబంధనలను పాటించకపోవడం ప్రమాద తీవ్రతను మరింతగా పెంచాయి.*

***4. కుంభకోణం, తమిళనాడు:*** *2004,జూలై 16న తమిళనాడులోని కుంభకోణంలో ఒక పాఠశాలలో అగ్ని ప్రమాదం సంభవించింది. సరైన వెంటిలేషన్ లేకపోవడం వల్ల అగ్ని అంతటా వేగంగా వ్యాపించింది. ఈ ఘటనలో 94 మంది పాఠశాల విద్యార్థులు మృతిచెందారు.*

***5. శ్రీరంగం, తమిళనాడు:*** *2004, జనవరి 23న తమిళనాడులోని శ్రీరంగంలో గల పద్మప్రియ మ్యారేజ్ హాల్‌లో వివాహ వేడుకలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వీడియో కెమెరాకు సంబంధించిన ఎలక్ట్రిక్ వైర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 57 మంది అతిథులతో పాటు వరుడు కూడా మృతి చెందాడు..*

***6. మీరట్, ఉత్తరప్రదేశ్:*** *2006, ఏప్రిల్ 10న ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో నిర్వహించిన ‘బ్రాండ్ ఇండియా’ కన్స్యూమర్ గూడ్స్ ఫెయిర్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 65 మంది మృతిచెందారు. 150 మందికి పైగా జనం గాయపడ్డారు.*

***7. జైపూర్, రాజస్థాన్:*** *2009 అక్టోబర్ 29న జైపూర్‌లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆయిల్ డిపోలో భారీ అగ్ని ప్రమాదం సంభ వించింది. రెండు ట్యాంకుల మధ్య ఇంధన బదిలీ సమయంలో సుమారు 1,000 టన్నుల పెట్రోల్ లీక్ అయి, ఆవిరి మేఘం ఏర్పడి పేలుడుకు దారితీసింది. ఈ ప్రమాదంలో 12 మంది మరణించారు. 150 మంది గాయపడ్డారు.*

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
15 ఏప్రిల్ 2025

## ఎస్సీ,ఎస్టీ సంఘాల ఉద్యోగులు ఐక్యమత్యంతో ఉండాలి



**నస్పూర్, ఏప్రిల్ 14, (జనంసాక్షి):**

ఎస్సీ,ఎస్టీ సంఘాల ఉద్యోగులు కలిసిమెలిసి ఐక్యమత్యంతో ఉండాలని శ్రీరాంపూర్ ఏరియా హెచ్ఎంఎస్ నాయకులు అన్నారు.సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి హెచ్ఎంఎస్ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో అంబేద్కర్ వాదులంతా ఒక్కతాటిపైకి రావాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సీ,ఎస్టీ సంఘాలలో అనేక గ్రూపులు ఉండడం వల్ల సింగరేణిలోని కొంతమంది అధికారులు దళిత కార్మికులపై వేధింపులు, సస్పెండ్లు,చార్జి షీట్లు,కులం పేరుతో దూషించడం వంటి అనేక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎస్సీ,ఎస్టీ సంఘాల ముఖ్య నాయకులను సింగరేణి అధికారులు తమకు అనుకూలంగా చేసుకొని దళిత కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్నారని కాబట్టి నిస్వార్ధంగా ఎస్సీ,ఎస్టీ సంఘాల బలోపేతం కోసం, హక్కుల సాధన కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు తిప్పారపు సారయ్య, కంబాల నరసయ్య,ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి,ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం లక్ష్మణ్, నాయకులు కొల్లూరి శ్రీనివాస్,కొట్టే సురేష్,మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లు వల్ల ముస్లింలకు తీవ్ర నష్టం

**పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవ చారీ**

**మహబూబ్ నగర్, ఏప్రిల్14 (జనంసాక్షి)**

:కేంద్రం తీసుకు వచ్చిన బిల్లు వల్ల ముస్లింలకు రాజ్యాంగ బద్ధంగా కల్పించిన హక్కులను హరిస్తుందని, దీన్ని రద్దు పరిచే వరకు ప్రజాస్వామిక వాదులు పోరాటం కొనసాగించాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవ చారీ పిలుపునిచ్చారు.సోమవారం జేఏసీ ఆధ్వర్యములో జరిగిన ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ మాట్లాడుతూ టీటీడీ రామ మందిర ట్రస్ట్ లో అన్యమతస్తులకు సభ్యత్వం లేనప్పుడు వక్ఫ్ బోర్డు లో ఎలా కల్పిస్తారని, ఇది ద్వంద నీతి కాదా అని ప్రశ్నించారు. కేవలం వక్ఫ్ భూముల గురించి మాట్లాడే ఈ నాయకులు లక్షల ఎకరాల దేవాదాయ భుముల గురించి ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. రాలి క్లాక్ టవర్ నుంచి అశోక్ టాకీస్ మీది నుంచి తెలంగాణ చౌరస్తా వరకు సాగి అక్కడే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బైతుల్ ఖైర్ అధ్యక్షుడు ముహమ్మద్ తఖీ అధ్యక్షత వహించగా, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ షేక్ ఫరీద్, ఆల్ మేవా జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ అయ్యుబ్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖాదర్, సీరాజ్ ఖాన్, వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ నిజాముద్దీన్, కార్యదర్శి షేక్ హాబీభ్ ,డీటీఎఫ్ అధ్యక్షుడు వామన్ కుమార్.అన్వర్ పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రభుత్వ పాలన

**మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి)**

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధన దిశగా ప్రభుత్వం పని చేస్తోందని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, అధికారులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మానకొండూరు ఎమ్మెల్యే కొవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాన్ని తమ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ పథకాలు అందడం కోసం అనేక చట్టాలను రూపొందిస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా యువతకు వివిధ పోటీ పరీక్షల్లో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. సివిల్ సర్వీసెస్ లో మెయిన్స్ కి అర్హత సాధించిన వారికి లక్ష రూపాయల ఉపకార వేతనం అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. 30 సంవత్సరాల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున అమలు చేయడం గొప్ప విషయమని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి, కబ్జాల నియంత్రణకు



ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున అమలు చేయడం మరో మంచి విషయమని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి కల్పించనున్నామని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ ల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ యువత చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... కుల మత వర్ణ లింగ భేదాలను చదువు ద్వారానే రూపుమాపవచ్చన్న అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. భారత భవిష్యత్తును ముందుగా ఆలోచించి ఆయన రాసిన పుస్తకాలు భవిష్యత్తు తరాలకు ఎన్నో మార్గాలు చూపాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ... 70 సంవత్సరాల తర్వాత కూడా దేశ పౌరులంతా ఐక్యంగా ఉన్నారంటే అందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచనలే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, పలువురు ప్రజా సంఘాల నేతలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహనీయులను అర్థం చేసుకోకపోతే మోసపోతూనే ఉంటాం

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, (జనంసాక్షి)**



బారత రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా మంథని పట్టణంలోని రాజగృహ నుంచి మహనీయుల స్ఫూర్తి దీక్షాపరులతో కలిసి ఆయన అంబేద్కర్ శోభాయాత్రను ప్రారంభించారు. ప్రధాన చౌరస్తా, అంబేద్కర్ నగర్లోని అంబేద్కర్, బుద్దుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే తన తల్లిని కోల్పోయినా బారత రాజ్యాంగం, మహనీయుల గురించి చెప్పుకునే అవకాశం లభించడం అదృష్టమని, ఆ తల్లి జన్మనివ్వడం మూలంగానే ఈ అవకాశం దొరికిందన్నారు. మంథని నియోజకవర్గంలో మహనీయుల స్ఫూర్తి దీక్ష 15మందితో ప్రారంభమై ఈ ఏడాది 45మందికి చేరిందని, అగ్రవర్ణాల్లోని నాయకులు సైతం దీక్ష తీసుకోవడం అంటే అంబేద్కర్ను అర్థం చేసుకున్నారనే సందేశం ఉందని, వచ్చే ఏడాది దీక్షాపరుల సంఖ్య పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ నివాసంలో దీక్షాపరులతో కలిసి ఆయన సహపంక్తి బోజనం చేశారు.

## సంతలో ఉపాధ్యాయుడు వినూత్న ప్రచారం

**యవతను చైతన్యం చేయడమే లక్ష్యంగా...**



**పాలకుర్తి, ఏప్రిల్ 14(జనంసాక్షి)**

మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై సూర్యాపేట జిల్లా, మద్దిరాల మండలం, గోరంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాద్యాయుడు.సామాజిక కార్యకర్త, రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నాడు. సోమవారం మండల కేంద్రంలోని వారాంతపు సంతలో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు – అనర్థాలపై ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు, వాల్ పోస్టర్ల ద్వారా యువతకు సం దేశమిచ్చారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ దూమపానం, మద్యపానంతో పోలిస్తే డ్రగ్స్ వందల రేట్లు ప్రమాదకర మైనవని అన్నారు. డ్రగ్స్కు అలవాటు పడితే వారిని మాన్పించడం చాలా కష్టమన్నారు. డ్రగ్స్ కు బానిసలుగా మారిన వ్యక్తులు నేరాలకు పాల్పడుతారని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రజలు చైతన్యవంతులై డ్రగ్స్, గంజాయికి యువతను దూరంగా ఉంచాలని కోరారు. తాను రాష్ట్ర వ్యాప్తంగా

# గుడుంబాపై చర్యలు తప్పవు

**ములుగు బ్యూరో,ఏప్రిల్14(జనం సాక్షి)**

ప్రజల ప్రాణాలకు హాని కలిగించే నాటు సారా(గుడుంబా)ను తయారుచేసినా, ప్రజలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 2024 జనవరి నుండి డిసెంబర్ వరకు నాటు సారా(గుడుంబా) తయారుచేసిన, సరఫరా చేసిన, మరియు విక్రయించే వారి పైన 184 కేసులు నమోదు చేశామని, 3023 లీటర్ల నాటుసారా(గుడుంబా) స్వాధీనం చేసుకున్నామని, అట్టి కేసులలో 216 మందిని అరెస్టు చేశామని తెలియజేశారు. అలాగే 2025 జనవరి నుండి ఏప్రిల్ 10 వరకు వరకు నాటు సారా(గుడుంబా) తయారుచేసిన, సరఫరా చేసిన, మరియు విక్రయించే వారి పైన 62 కేసులు నమోదు చేశామని,1426 లీటర్ల నాటు సారా(గుడుంబా)ను స్వాధీనం చేసుకున్నామని, అట్టి కేసులలో 62 మందిని అరెస్టు చేశామని తెలియజేశారు.ఎవరైనా అక్రమంగా,నాటు సారా(గుడుంబా)ను



తయారుచేసినా,సరఫరా చేసినా, విక్రయించినా వారిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ప్రజలు నాటు సారా(గుడుంబా)పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని, నాటు సారా(గుడుంబా)తాగి ప్రజలు తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని, ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి తెలియజేశారు. ఎవరైనా ఇటువంటి నేరాలకు పాల్పడితే వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని సూచించారు.

## అంబేద్కర్ చేసిన కృషి మరవలేనిది

**నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని, (జనంసాక్షి)**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని.ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అని కొనియాడారు. ఎస్సీ దళిత సోదరులు కమిటీ హాల్ చాలా చిన్నదిగా ఉన్నదని మంత్రి శ్రీధర్ బాబు కి విన్నవించగా తక్షణమే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు కోటి రూపాయలతో అత్యాధునిక అంగులతో కమ్యూనిటీ హాల్, స్టడీ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# ఉద్రిక్తతల మధ్య అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**కొల్చారం, ఏప్రిల్ 14 (జనంసాక్షి)**

మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో తీవ్ర ఉద్రిక్తతల మధ్య సోమవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది. మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ వద్ద గ్రామంలోకి వెళ్లే రోడ్డుపై అర్ధరాత్రి కొంతమంది గడ్డ కింది హరిజనవాడకు చెందిన దళితులు గద్దెను నిర్మించి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ ఏర్పాటు కోసం గద్దె నిర్మాణం చేసేటప్పుడు పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు అడ్డుకోకపోవడంతోటే రోడ్డు నడుమధ్యలో విగ్రహం ఏర్పాటు చేశారని, తాము కూడా నడిరోడ్డుపైనే చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అనుమతి ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేశారు. దాంతో పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి నడిరోడ్డుపై అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం భవిష్యత్తులో సమస్యలు వస్తాయని పంచాయతీ కార్యదర్శి, ఎస్సై లు అంబేద్కర్ విగ్రహం



ఏర్పాటు చేసినవారిని, మరోచోట విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని పలు స్థలాలను చూయించి సముదాయించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంత నచ్చ చెప్పినా వినలేదు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాట్లో వివాదాన్ని కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన గడ్డ కింది హరిజనవాడ కు చెందిన దళితులు పూలదండలు, కొబ్బరికాయలు, టపాసులు తీసుకొని వచ్చారు. ఎస్సై మమ్మద్ గౌస్, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, గిర్దవర్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య లు పైతర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మరెల్లి అనిల్ తో చర్చలు జరిపి భవిష్యత్తులో సమస్యలు రాకుండా వారిని ఒప్పించాలని తెలిపారు. వారు అందుకు అంగీకరించకుండా ఒక్కసారి గా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలదండలు వేసి కొబ్బరికాయలు కొట్టి, టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో దోమకొండ సత్యనారాయణ, దోమకొండ శేకులు, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజిగారి కృష్ణ, బొల్లి శేకులు, నీరుడి శివయ్య, చౌటకూరి రాజు, బొల్లి రాజు, నీరుడి అనిల్, సోక్కొల్లా మహేందర్, బొల్లి పోచయ్య, బొల్లి యేసు, నీరుడి శంకర్, నీరుడి అశోక్, నీరుడి మహేష్ , దోమకొండ సిద్దిరాములు, నరేష్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అవకాశం వదులుకొని కాంగ్రెస్ లోకి వచ్చా

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సమక్షంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మంత్రి పదవి అంటూ ఇస్తే నాకే ఇవ్వాలని పదేళ్ల నుండి పార్టీని పట్టుకుని ఉన్నానని పార్టీలు మార్చే వారికి ఇస్తే ఊరుకునేది లేదని అధిష్టానానికి బహిరంగసభ ద్వారా హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రేమ్ సాగర్ రావు వ్యాఖ్యలకు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి స్పందించారు. పార్టీలు మారడం అనేది సమస్య కాదని, ప్రజలకు ఏమేరకు సేవ చేస్తున్నాం అనేదే ముఖ్యం అని పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు పార్టీ మారిన వాళ్ళకు మంత్రి పదవి ఇవ్వకూడదని ఆరోపణలకు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ కౌంటర్ ఇచ్చారు. కాక కుటుంబం అంటేనే సేవ చేసే కుటుంబమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తించారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాక కుటుంబం ద్వారానే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తన ఇంటికి వచ్చి కాంగ్రెస్ లో చేరాలని కోరారని అన్నారు. అప్పటి చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ ధైర్యం ఉంటే నాపై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరితే నన్ను పోటీలో దింపారని పేర్కొన్నారుసవాళ్లను స్వీకరించి 22 రోజులలోనే ప్రచారం చేసి సుమన్ చిత్తుగా ఓడించి సత్తాచూపేనని తెలిపారు.గడ్డం ఫ్యామిలీ నుంచి పోటీ చేస్తేనే ఈ ప్రాంతం లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు.స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నన్ను కాంగ్రెస్ పార్టీ లో రమ్మన్నారని తెలిపారు. నేను బిజెపి లో యూనియన్ మినిస్టర్ అయ్యే అవకాశం ఉన్న కూడా నేను కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యాను అన్నారు.నేను న్యాయం కోసం పని చేస్తా చట్ట పరిధిలో పనులకే నా మద్దతు నా అండా ఉంటుందని, కొందరు పోలీసులను అడ్డుపెట్టుకొని బ్లాక్మెయిల్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. అలాంటి రాజకీయాలు అంటే నాకు అసహ్యం అని పేర్కొన్నారు, నియోజకవర్గం లో ఏ నాయకుడు ఏం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.



**ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు**
**పార్టీలు మారడం కాదు ప్రజలకు సేవ ముఖ్యం**
**చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.**

## సొంత ఖర్చులతో కాళేశ్వరం నీటిని తెచ్చుకున్న మల్కాపూర్ రైతులు

**9 కిలోమీటర్లు కాల్వ తీసిన గ్రామస్తులు రైతులు**

**తూప్రాన్ ఏప్రిల్ 14 (జనం సాక్షి ):**



మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలోని ప్రధాన చెరువులు, కుంటలు కాళేశ్వరం జలాలతో కలకలలాడుతున్నాయి. నెల రోజులపాటు రైతులు తమ సొంత ఖర్చులతో కాళేశ్వరం జలాల కోసం సమిష్టిగా చేసిన కృషి ఫలించడంతో రైతుల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. తొమ్మిది కిలోమీటర్ల కాలువ పనులను హిటాచి, జెసిబి యంత్రాలతో కంటిమీద కునుకు లేకుండా రైతులు రాత్రింబవళ్లు శ్రమించారు. దీంతో చెరువులు నిండడంతోపాటు పంట పొలాలను ఎండిపోకుండా కాపాడుకున్నామని రైతులు హర్షం వ్యక్తం చేశారు. మూడు చెరువులు అలుగు పారతుండడంతో సోమవారం శనిగచెరువు వద్ద వేద పండితులతో గంగా మాతకు ప్రత్యేక పూజలు చేశారు. సాగునీటి కోసం ప్రత్యేక చొరవ చూపిన రైతులను ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్లు జి న్నస్వామి, మామిళ్ల నర్సింలు, రైతులు చెన్నయ్య, కృష్ణ, నాగరాజు, చంద్రయ్య, స్వామి,వేణు, పెంటా రెడ్డి, అశోక్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కసితో సాధన చేస్తే ఒలింపిక్స్‌లో గెలవచ్చు

### తెలంగాణలో ప్రతిభ కలిగిన రెజ్లర్లు ఉన్నారు : రవి కుమార్ దహియా



బంజారాహిల్స్, ఏప్రిల్ 14: మరింత సాధనతో పాటు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడితే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే సత్తా తెలంగాణ రెజ్లర్లలో ఉందని ప్రముఖ భారత రెజ్లర్, ఒలంపిక్ పతక విజేత రవి కుమార్ దహియా అన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న తెలంగాణ కేసరి కుస్తీ పోటీలను తిలకిచ్చేందుకు వచ్చిన రవికుమార్ దహియా సోమవారం జూబ్లీహిల్స్‌లోని డైమండ్ స్టోర్‌లో సందడి చేశారు. ఇటీవల గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించిన వజ్రాభరణాన్ని రవి కుమార్ దహియా తిలకించారు. ఈ సందర్భంగా రవికుమార్ దహియా మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ పోటీల్లో భారత తరఫున అత్యధికంగా పతకాలు సాధిస్తున్న క్రీడాకారులు హర్యానా రాష్ట్రం నుంచే వస్తున్నారని అన్నారు. తెలంగాణ, మహారాష్ట్రలో కూడా ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నప్పటికీ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలనే కసి తక్కువగా ఉండడంతో పాటు రాష్ట్ర స్థాయిలో గెలిస్తే చాలు అనే ధోరణిలోనే ఉంటున్నారని తెలిపారు. ఇక్కడి నుంచి కూడా అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా కసితో సాధన చేస్తే త్వరలోనే తెలంగాణ నుంచి కూడా కుస్తీలో ఒలంపిక్ పతక విజేత వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పరంగా కూడా కుస్తీకి ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.

# భవిష్యత్ స్టార్‌గా ఆయుష్



లక్నో సూపర్ జెయింట్స్‌తో సోమవారం సీఎస్కే తలపడనుంది. ఇప్పటికే ఉత్తరప్రదేశ్ చేరుకున్న చెన్నై ఆటగాళ్లు పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. తొలుత అయోధ్యలోని శ్రీ హనుమాన్ గర్హీ దేవాలయంలో పూజలు చేసిన క్రికెటర్లు అనంతరం రామమందిరాన్ని సందర్శించారు.

- చెన్నై జట్టులో 17 ఏళ్ల కుర్రాడు
- ఆయుష్ మహాత్రే రాకతో కొత్త ఆశలు
- రుతురాజ్ గైక్వాడ్ గాయం: జట్టుపై ప్రభావం

చెన్నై: ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) జట్టు కొత్త ఆటగాడితో సంచలనం సృష్టించింది. రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా టోర్నమెంట్ నుంచి తప్పుకోవడంతో, 17 ఏళ్ల ముంబై ఓపెనర్ ఆయుష్ మహాత్రేను జట్టులోకి తీసుకుంది. ఈ యువ ఆటగాడి రాక జట్టు అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది.

ఆయుష్ మహాత్రే ఇప్పటికే దేశవాళీ క్రికెట్‌లో తన ప్రతిభను చాటాడు. 9 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో 504 పరుగులు, రెండు సెంచరీలతో సహా 458 పరుగులు 7 లిస్ట్-ఏ మ్యాచ్‌లలో సాధించాడు. అతడి గరిష్ఠ స్కోరు నాగలాండ్‌పై 181 పరుగులు. 2024 అక్టోబర్‌లో ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఈ యువ బ్యాట్స్‌మన్, మహారాష్ట్రపై 176 పరుగుల ఇన్నింగ్స్‌తో రంజీ ట్రోఫీలో సత్తా చాటాడు. చెన్నై జట్టు అతడిని ట్రయల్స్ కోసం ఆహ్వానించగా, అక్కడ అద్భుత ప్రదర్శనతో సెలెక్టర్లను ఆకట్టుకున్నాడు.

రుతురాజ్ గైక్వాడ్ మోచేయి ఫ్రాక్చర్‌తో బాధపడుతుండటంతో, ఎంఎస్ ధోనీ మళ్లీ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. అయితే, జట్టుకు ఓపెనర్ అవసరం కావడంతో ఆయుష్‌ను ఎంపిక చేశారు. అతడు ఏప్రిల్ 20, 2025న ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో వాంఖడే స్టేడియంలో అందుబాటులో ఉంటాడు. సీఎస్కే ఈ సీజన్‌లో వరుస ఓటములతో సతమతమవుతున్న నేపథ్యంలో, ఆయుష్ రాక జట్టుకు కొత్త ఊపిరి లభిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

ఆయుష్ మహాత్రే బ్యాటింగ్ శైలి వేగవంతమైన స్కోరింగ్‌కు, సాంకేతికతకు పెట్టింది పేరు. ముంబై క్రికెట్ వర్గాల్లో అతడు భవిష్యత్ స్టార్‌గా పరిగణించబడుతున్నాడు. చిన్న వయసులోనే అతడు చూపిన పరిపక్వత, ఆట పట్ల అంకితభావం అతడిని ఐపీఎల్ వేదికపై నిలబెట్టాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే, ఆయుష్ భారత క్రికెట్‌లో పెద్ద పేరు సంపాదించే అవకాశం ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ ఈ యువ ఆటగాడి ద్వారా తమ బ్యాటింగ్ లైనప్‌ను బలోపేతం చేయాలని భావిస్తోంది.



# రాణించిన చెన్నై


- ధోనీ మ్యాజిక్... విజయానికి ఫినిషింగ్ టచ్
- రిషభ్ పంత్ ఫిఫ్టీ వృధా... ఎల్ఎస్‌జీ పోరాటం
- అదరగొట్టిన యువ సంచలనం ఆయుష్ మహాత్రే

చెన్నై: లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన 30వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), రిషభ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఎల్ఎస్‌జీ 166/7 స్కోరుతో బ్యాటింగ్ పూర్తి చేయగా, సీఎస్కే ఛేదనలో 170/4 స్కోరుతో ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగినప్పటికీ, సీఎస్కే యువ ఆటగాడు ఆయుష్ మహాత్రే, అనుభవజ్ఞుడు ఎంఎస్ ధోనీల ప్రదర్శనలు జట్టును విజయతీరాలకు చేర్చాయి. సీఎస్కే రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మోచేయి గాయంతో టోర్నమెంట్ నుంచి తప్పుకోవడంతో, 17 ఏళ్ల ముంబై ఓపెనర్ ఆయుష్ మహాత్రే జట్టులోకి వచ్చాడు. అరంగేట్రం మ్యాచ్‌లోనే అతడు 48 బంతుల్లో 76 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. రచిన్ రవీంద్ర (34)తో కలిసి 82 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నమోదు చేసిన ఆయుష్, ఎల్ఎస్‌జీ బౌలర్లైన అవేశ్ ఖాన్, రవి బిష్ణోయ్‌లను ధీటుగా ఎదుర్కొన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో 9 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో 504 పరుగులు, రెండు సెంచరీలతో ఆకట్టుకున్న ఆయుష్, ఈ మ్యాచ్‌లో తన సామర్థ్యాన్ని నిరూపించాడు. అతడి వేగవంతమైన బ్యాటింగ్, సాంకేతిక నైపుణ్యం సీఎస్కే ఛేదనను సులభతరం చేశాయి. ముంబై క్రికెట్ వర్గాలు ఆయుష్‌ను భవిష్యత్ స్టార్‌గా భావిస్తున్నాయి, ఈ ఇన్నింగ్స్ ఆ విశ్వాసాన్ని బలపరిచింది.

ఎల్ఎస్‌జీ కెప్టెన్ రిషభ్ పంత్ 49 బంతుల్లో 63 పరుగులతో జట్టు స్కోరును గౌరవప్రదంగా నిలబెట్టాడు. ఐపీఎల్ 2025లో ఇప్పటివరకు బ్యాటింగ్‌లో స్థిరత్వం కోల్పోయిన పంత్, ఈ మ్యాచ్‌లో తన ఫామ్‌ను తిరిగి పొందినట్లు కనిపించాడు. అబ్దుల్ సమద్‌తో (20) కలిసి 53 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన అతడు, సీఎస్కే బౌలర్లైన మతీషా పతిరానా, రవీంద్ర జడేజాలను ధాటిగా ఆడాడు. అయితే, నికోలస్ పూరన్ (12), ఐడెన్ మార్క్‌రమ్ (4) విఫలమవడంతో ఎల్ఎస్‌జీ పెద్ద స్కోరు సాధించలేకపోయింది. జడేజా (2/24), నూర్ అహ్మద్ (0/13) అద్భుత బౌలింగ్‌తో ఎల్ఎస్‌జీని కట్టడి చేశారు. ధోనీ వికెట్ కీపింగ్‌లో చురుకైన ప్రదర్శనతో పంత్‌ను ఒకసారి అవుట్ చేయడానికి దగ్గరగా వచ్చాడు, కానీ అది సఫలం కాలేదు. సీఎస్కే ఛేదనలో ఆయుష్ మహాత్రే ఆకట్టుకున్నా, ఎంఎస్ ధోనీ మళ్లీ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 167 పరుగుల లక్ష్య ఛేదనలో ధోనీ 18 బంతుల్లో 28 పరుగులతో (2 సిక్సర్లు, 1 ఫోర్) అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు.

ఈ మ్యాచ్‌లో సీఎస్కే బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ సమతూకం ప్రదర్శించింది. ఆయుష్ మహాత్రే స్థిరమైన ఆరంభాన్ని అందించగా, ధోనీ ఫినిషింగ్ టచ్ జట్టును గెలిపించింది. ఎల్ఎస్‌జీ విషయంలో పంత్ ఒంటరి పోరాటం చేసినప్పటికీ, టాప్ ఆర్డర్ వైఫల్యం జట్టును దెబ్బతీసింది. హెడ్-టు-హెడ్ రికార్డులో ఎల్ఎస్‌జీ 3-1తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, ఈ మ్యాచ్‌లో సీఎస్కే విజయం రెండు జట్ల మధ్య ఉన్న పోటీని మరింత రసవత్తరం చేసింది. సీఎస్కే తమ ఇంటి మైదానంలో రాబోయే మ్యాచ్‌లలో ఈ జోరును కొనసాగించాలని భావిస్తోంది, అయితే ఎల్ఎస్‌జీ తమ బ్యాటింగ్ లోపాలను సరిచేయాల్సి ఉంది.

## గాయంతో స్టార్ పేసర్ ఔట్



సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓటమిపాలైన పంజాబ్ కింగ్స్‌కు పెద్ద షాక్. ఆ జట్టు ప్రధాన పేసర్ లాకీ ఫెర్గూసన్ టోర్నీ మొత్తానికి దూరం కానున్నాడు. ఉప్పల్ మైదానంలో బౌలింగ్ చేస్తుండగా కండరాల నొప్పితో ఫెర్గూస్ మైదా నం వీడాడు. అయితే.. ఈ స్పీడ్‌స్టర్ ఎప్పుడు అందుబాటులోకి వస్తాడో తెలియదని అంటోంది పంజాబ్ యాజయాన్యం. దాంతో, పంజాబ్ తర్వాతి మ్యాచ్‌లకు ఈ పేస్ గన్ దూరమయ్యే అవకాశం ఉంది. ఫెర్గూసన్ మళ్లీ జట్టుతో కలిసి మైదానంలోకి దిగేది ఎప్పుడనేది చెప్పలేం. కనీసం ఆఖరి మ్యాచ్‌లకు అయినా అతడు అందుబాటులో ఉండడం అసాధ్యం అనిపి స్తోంది. సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో ఫెర్గూసన్ పెద్ద గాయమే చేసుకున్నాడు' అని సోమవారం పంజాబ్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ జేమ్స్ హెూప్స్ వెల్లడించాడు. ఈ సీజన్‌లో 4 మ్యాచుల్ ఆడిన ఈ కివీ పేసర్ 5 వికెట్లు పడగొట్టాడు. అతడికి ప్రత్యామ్నాయంగా గ్జావియర్ బార్ట్‌లెట్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్‌ల పేర్లను పరిశీలిస్తోంద ని సమాచారం.



## ఫార్ములా వన్ పియాస్ట్రీ బహ్రెయిన్ గ్రాండ్ ప్రీలో విజయం

ఆస్ట్రేలియా రేసర్ ఒస్కార్ పియాస్ట్రీ ఫార్ములా వన్ 2025 సీజన్‌లో బహ్రెయిన్ గ్రాండ్ ప్రీలో తన రెండో విజయాన్ని సాధించాడు. బహ్రెయిన్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో జరిగిన ఈ రేస్‌లో పియాస్ట్రీ అద్భుత వేగంతో పోటీదారులను వెనక్కి నెట్టాడు. అతడి వ్యూహాత్మక డ్రైవింగ్, సమయానుసారమైన పిట్ స్టాప్‌లు విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఈ సీజన్‌లో పియాస్ట్రీ ఫామ్‌లో ఉండటంతో అతడు ఛాంపియన్‌షిప్ రేసులో బలమైన పోటీదారుగా మారాడు. ఫార్ములా వన్ అభిమానులు అతడి ప్రదర్శనను ప్రశంసిస్తున్నారు.



## అదరగొట్టిన అల్కరాజ్

యువ టెన్నిస్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ మొనాకోలో జరిగిన మాంటే కార్లో మాస్టర్స్‌లో అద్భుత విజయం సాధించాడు. టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన అతడు ఫైనల్లో ఇటలీ ప్లేయర్ లొరెంజో ముసెట్టిని ఓడించి టైటిల్ కైవసం చేసుకున్నాడు. తొలి సెట్‌లో 4-6తో వెనుకబడినప్పటికీ, అల్కరాజ్ రెండో సెట్‌ను 6-3, మూడో సెట్‌ను 6-2తో గెలుచుకున్నాడు. ఈ విజయంతో అతడు తన కెరీర్‌లో ఆరో ఏటీపీ మాస్టర్స్ 1000 టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. గత ఏడాది ఇండియన్ వెల్స్ మాస్టర్స్ గెలిచిన తర్వాత, ఇది అతడికి మరో గొప్ప విజయంగా నిలిచింది. అల్కరాజ్ ఆటతీరు అభిమానులను ఆకట్టుకోగా, అతడి వేగవంతమైన సర్వ్‌లు, ఖచ్చితమైన షాట్‌లు ముసెట్టిని చెమటలు పట్టించాయి. గ్రాండ్‌స్లామ్‌లతో కలిపి ఇది అతడి 18వ టైటిల్. ఈ విజయం అతడి ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచనుంది. టెన్నిస్ నిపుణులు అతడిని భవిష్యత్ గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్‌గా అభివర్ణిస్తున్నారు. అల్కరాజ్ తదుపరి ఫ్రెంచ్ ఓపెన్‌పై దృష్టి సారించనున్నాడు.

## మానవత్వం చాటుకున్న శుభమన్ గిల్

### 35 లక్షల ఖరీదైన వైద్య పరికరాలు ఆస్పత్రికి విరాళం



మొహాలీ: భారత క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన సామాజిక బాధ్యతను చాటుకున్నాడు. మొహాలీలోని ఫేజ్ 4 సివిల్ ఆసుపత్రికి సుమారు 35 లక్షల రూపాయల విలువైన వైద్య పరికరాలను విరాళంగా అందజేశాడు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా గిల్ ఈ విరాళాన్ని నిశ్శబ్దంగా అందించాడు. స్థానిక వైద్య సేవలను మెరుగుపరిచే లక్ష్యంతో అతడు ఈ సహాయం చేశాడు. విరాళంగా ఇచ్చిన పరికరాల్లో వెంటిలేటర్లు, ఐసీయూ బెడ్‌లు, ఆపరేషన్ థియేటర్ టేబుల్స్, సీలింగ్ లైట్లు, సిరంజి పంపులు, ఎక్స్-రే మెషీన్లు ఉన్నాయని సివిల్ సర్జన్ డాక్టర్ సంగీత జైన్ తెలిపారు. గిల్ ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆసుపత్రి అవసరాలకు అనుగుణంగా ఈ పరికరాలను వినియోగిస్తామని ఆమె పేర్కొన్నారు. మొహాలీతో గిల్‌కు గాఢమైన అనుబంధం ఉంది. ఈ నగరంలోనే అతడు క్రికెట్ శిక్షణ పొందాడు, ప్రస్తుతం అక్కడే ఇంటిని నిర్మించుకుంటున్నాడు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**ఖమ్మం (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపి, మాధవ్ చౌదరి, సీవీఆర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని జడ్పీ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను భారత రాజ్యాంగ పితా మహుడిగా పిలుస్తారని, ఏప్రిల్ 14న మహనీయుని జయంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. 1932లో పూనా ఒప్పందంపై సంతకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఇది దళితులకు శాసన సభలలో ప్రాతినిధ్యం వహించడానికి వీలు కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నేతలు జిల్లా నేతలు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ పాషా, కెవి, సాగర్, దిశా మూర్తి, అంజాద్, కెమెరామెన్లు అర్షద్, జాకీర్, ఫయాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**వక్ఫ్ సవరణ చట్టంను వెంటనే ఉపసంహరించుకోవాలి : టీడబ్ల్యూజేఎఫ్**

వక్ఫ్ సవరణ చట్టం 2025ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగ విరుద్ధమైన ఈచట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెట్టడం అత్యంత దురదృష్టకరం, ఎండోమెంట్, గురు ప్రబంధం కమిటీ, క్రైస్తవ మిషనరీలు, టీటీడీ, కాశీ బోర్డులకు వ్యతిరేకంగా బిల్లు రూపకల్పన జరిగిందని ఇది అశాస్త్రీయం అని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. దేశంలో వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆరోపించారు. ఇతర మత ధార్మిక బోర్డులలో లేని విధంగా వక్ఫ్ సవరణ చట్టం ప్రకారం వక్ఫ్ బోర్డులో ముస్లిం మేతరులకు స్థానం కల్పించడం చట్టవిరుద్ధమని అన్నారు. ఇది ఆర్టికల్ 14, 25, 26, 29కు వ్యతిరేకం అన్నారు. లిమిటేషన్ ఆక్ట్ చేర్చడంను తప్పు పట్టారు. అనంతరం ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపునిచ్చిన ప్రకారం ఈ అంశంపై ప్రణాళికబద్ధంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.




## ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, భారత రాజ్యాంగ నిర్మాతగా నిలిచిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరిలోని అంబేద్కర్ చౌరస్తాలో 134వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ అక్షాంక్ష్ యాదవ్, అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే స్వాతంత్ర్యానంతరం సంక్షేమ పథకాలతో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. సమాన విద్య, సమానత్వం, ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచారని, శాస్త్రీయ దృక్పథంతో మూఢనమ్మకాలను తొలగించారని తెలిపారు. విద్యార్థులు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని, చదువును ఆయుధంగా సామాజిక మార్పుకు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ విదేశాల్లో చదువుకొని, విజ్ఞానంతో దేశ రాజ్యాంగాన్ని రూపొందించారని, అణగారిన వర్గాల హక్కుల కోసం అవిరళ కృషి చేశారని కొనియాడారు. ఈ రాజ్యాంగం వల్లే ఈ రోజు స్వేచ్ఛ, స్వాతంత్ర్యంతో జీవిస్తున్నామని, అంబేద్కర్ ఆలోచనలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, జేపీసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, సంక్షేమ శాఖ అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం





- నిరుపేదలు ఆర్థికంగా బలపడేందుకే స్వేరోస్ కృషి
- భయం అనే దిష్టి బొమ్మను దహనం
- హాజరైన ఇతర రాష్ట్రాల,జిల్లాల స్వేరోస్ నాయకులు
- భీమ్ దీక్ష ముగింపు సమావేశంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**తలకొండపల్లి ఏప్రిల్ 14(జనంసాక్షి):**

స్వేరోస్ వ్యవస్థాపక అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని నిరుపేద దళిత బహుజన వర్గాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి, వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు స్వేరోస్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన భీమ్ దీక్ష ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి అనేక మంది స్వేరోస్ సభ్యులు హాజరయ్యారు.

ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గత దశాబ్దంగా స్వేరోస్ రాష్ట్రంలో స్వచ్ఛందంగా, ఎలాంటి వేతనాలు లేకుండా పనిచేస్తూ, దళిత బహుజన మహనీయుల జీవిత చరిత్రల నుంచి స్ఫూర్తి పొంది, జ్ఞాన సముపార్జన ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రజలను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రతి ఏటా మార్చి 15 నుంచి ఏప్రిల్ 13 వరకు భీమ్ దీక్షలు నిర్వహించి, అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని ముగిస్తామని తెలిపారు.

బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించినట్లు సమాజ మార్పుకు రాజ్యాధికారం లక్ష్యమైనప్పటికీ, ఆర్థిక స్వావలంబన లేకపోవడం సవాళ్లను తెచ్చిపెడుతోందని, అందుకే చిన్న వ్యాపారాల నుంచి పెద్ద స్థాయి వరకు వాణిజ్య రంగంలో జ్ఞానంతో ముందుకు సాగాలని సూచించారు. భయాన్ని అధిగమించి, నైపుణ్యాలను వెలికితీసి, జ్ఞానం ద్వారా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. స్వేరోస్ ద్వారా నిరుపేద దళిత విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని, ఇదంతా జ్ఞాన సముపార్జన వల్లే సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను ప్రశంసిస్తూ, వ్యాపార రంగంలో స్ఫూర్తిదాయక వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని కృషి చేయాలని సూచించారు.

**భయం దిష్టిబొమ్మ దహనం**

తలకొండపల్లిలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో 'భయం' దిష్టిబొమ్మను దహనం చేసి, స్వేరోస్ సభ్యులకు ధైర్యం నింపారు. భయాన్ని వీడి కొత్త జీవితాన్ని ప్రారంభించాలని, మనసులోని భయాన్ని తొలగించుకోవాలని పిలుపునిచ్చారు. .ఈ కార్యక్రమంలో స్వేరోస్ నెట్వర్క్ సభ్యులు ఉత్తర భారతదేశం నుండి జస్వంత్ సింగ్,ఎగ్జిక్యూటివ్ కన్వీనర్ దుర్గయ్య,కర్ణాటక నుంచి సురేష్ బాబు,ఆంధ్ర ప్రదేశ్ నుంచి కన్వీనర్ శివ,తెలంగాణ నుంచి చీఫ్ కన్వీనర్ దుర్గయ్య,రాష్ట్ర కళాకారుల సంఘం నాయకులు ఏపూరి సోమన్న,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మాజీ ఎంపీపీ తిర్మణి నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,భీమ్ దీక్ష ప్రోగ్రాం చీఫ్ కన్వీనర్ మామిడాల ప్రవీణ్,తలకొండపల్లి మండల నాయకులు బండగల చందు,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైలారం జగన్,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ నాగేష్,జిల్లా అధ్యక్షులు దిద్దుల శివకుమార్,మాజీ సర్పంచులు పెరుమండ్ల లలిత జోతయ్య,యాదయ్య,శంకర్ నాయక్,దళిత నాయకులు దరువుల శంకర్,తూర్పు శ్రీను,రమేష్,యాదయ్య,లింగం,పెరుమండ్ల సురేష్ స్వేరోస్,కొప్పు మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసాగా అంబేద్కర్ జయంతి వేడుకలు





- అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఉద్రిక్తత
- మాజీమంత్రి ఎర్రబెల్లిని అడ్డుకున్న కాంగ్రెస్ శ్రేణులు
- బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట

**పాలకుర్తి/దేవరుప్పుల, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :**

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు రసాబాసాగా సాగాయి, దళిత సంఘాలు, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా, దేవరుప్పుల మండల కేంద్రంలోని చౌరస్తాలో సోమవారం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఉద్రిక్తత చోటు చేసుకుంది, బస్టాండ్ సెంటర్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా అక్కడికి పార్టీ శ్రేణులతో కలిసి చేరుకోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య కొద్దిసేపు తీవ్రస్థాయిలో వాగ్వివాదం తోపులాట జరిగింది, విగ్రహాన్ని ఆవిష్కరించే క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి, బిఆర్ఎస్ కార్యకర్త లను మాజీ మంత్రి దయాకర్ రావును విగ్ర ఆవిష్కరణకు వెళ్లకుండా అడ్డుపడ్డారు, బిఆర్ఎస్ కార్యకర్తలు కఠినంగా వ్యవహరించడంతో కాంగ్రెస్ కార్యకర్తలు దయాకర్ రావు గోబ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అడ్డుకున్నారు, బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా ప్రతి నినాదాలు చేస్తూ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ముందుకు సాగుతుండగా పోలీసులు అడ్డుకున్నారు, దీంతో పోలీసులు బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలకు పోలీసులకు తోపులాట జరిగింది, గతంలో మంత్రిగా దయాకర్ రావు ఉన్న సమయంలో విగ్రహానికి అయ్యే ఖర్చులు భరించారని, ఇది అధికారిక కార్యక్రమం కానప్పటికీ విగ్రహా ఆవిష్కరణకు వస్తున్న దయాకర్ రావును మీరు ఎందుకు అడ్డుకుంటున్నారని దళిత సంఘాలు బిఆర్ఎస్ శ్రేణులు పోలీసులను నిలదీశారు, ఏదేమైనా విగ్రహాన్ని ఆవిష్కరించే ఇక్కడ నుండి వెళ్లాలని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు దళిత సంఘాల నాయకులు బిఆర్ఎస్ శ్రేణులు తేల్చి చెప్పారు, దీంతో పోలీసులకు దళిత సంఘాలు బిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం తోపులాట జరిగింది, ఓ సమయంలో దయాకర్ రావును పోలీసులు నెట్టి వేసేందుకు ప్రయత్నించారు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల అప్రమత్తతతో ఎలాంటి ఘటనలు జరగలేదు, ఎట్టకేలకు పోలీసుల వలయాన్ని చేదించి అంబేద్కర్ విగ్రహాన్ని మాజీమంత్రి దయాకర్ రావు ఆవిష్కరించారు, దీంతో గొడవ సద్దుమణిగింది, ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల లాగా పోలీసులు పనిచేస్తున్నారని, మీ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు, తోపులాటకు బాధ్యులైన ఏసీపీ నరసయ్య, సిఐ మహేందర్ రెడ్డి ల పై దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని,మీరు ప్రజల కోసం పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం కాదని హితవు పలికారు, పోలీసుల తీరులో మార్పు రాకుంటే బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు, పోలీసుల తీరులో మార్పు రాకుంటే డీజీపీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తానని హెచ్చరించారు, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే తాను ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీగా మంత్రిగా కూడా పని చేశానని గుర్తు చేశారు, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖునీ చేస్తుందని విమర్శించారు,

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
15 ఏప్రిల్ 2025

# రాజీవ్ యువ వికాస పథకం ద్వారా డైరీ, కూరగాయలు, ఫ్లవర్స్ సాగు బెస్ట్

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : రాజీవ్ యువ వికాశ పథకం ద్వారా కుటీరా పరిశ్రమలు, పాల ఉత్పత్తి కోసం డైరీ, కూరగాయల పెంపకం, ఫ్లోరీ కల్చర్ వంటి వ్యాపారాలు చేయడం వల్ల యువతకు ఎంతో ఉపయోగం అని, తద్వారా ఆర్థిక లాభాలు ఉంటాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. సోమవారం నాంపల్లి ఎగ్జిబీషన్ గ్రౌండ్స్ లో జరిగిన తెలంగాణ రైతుల మహోత్సవం – రైతు మేళా ముగింపు కార్యక్రమంలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ మహానగరం హైదరాబాద్ కు ప్రతి రోజుకు ఒక లక్ష లీటర్ల పాల సరఫరా కొరత ఉందని, పాల డైరీ తో లాభాలు ఆర్జించవచ్చని అన్నారు. కూరగాయలు కొరత, ఫ్లవర్స్ కొరత హైదరాబాద్ కు తీవ్రంగా ఉన్నాయని, వాటి సరఫరాపై యువత దృష్టిని సారిస్తే ఆర్థిక స్థోమత పెరుగుతుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రతి రోజు ఇతర రాష్ట్రల నుంచి ఇవన్నీ హైదరాబాద్ కు సరఫరా అవుతున్నాయని అన్నారు. రాజీవ్ యువ వికాశ పథకం ద్వారా యువత ప్రభుత్వం అందించె సబ్సిడీని ఈ వ్యాపారాల లాభాలు సాధించ వచ్చని చిన్నారెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ కోణంలో అధికారులు దృష్టి పెట్టాలని, యువతను సమాయాత్త చేయాలని అన్నారు. మొక్క జొన్న, గోధుమలతో వాల్యూ యాడెడ్ ఉత్పత్తి వ్యాపారం, పౌల్ట్రీ, గుడ్ల వ్యాపారం, చిరు దాన్యాల సాగు మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ రాజీ రెడ్డి, అగ్రికల్చర్ హార్టికల్చర్ సొసైటీ కార్యదర్శి జీ వీ రంగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన పోస్టర్లు




వాజేడు, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : అడవుల్లో బాంబులు, ఆదివాసుల గుండెల్లో గుబులు, మావోయిస్టులారా సిగ్గు సిగ్గు .. మావోయిస్టులారా.. ఆదివాసుల హక్కులపై ఆంక్షలా.. అంటూ ఆదివాసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్రం పేరుతో సోమవారం వాజేడు మండలంలో మురుమూరు గ్రామపంచాయతీ పరిధిలోగల కొప్పుసురు గణపురం కాలనీ మధ్యలో గల కల్వర్టుపై గోడపత్రికలు దర్శనమిచ్చాయి. చత్తీస్గడ్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల అటవీ ప్రాంతమైన కర్రెగుట్టపై రావద్దు వస్తే చచ్చిపోతారు అనే మావోయిస్టుల కరపత్రాలు వెలసి వార్తల్లోకి వచ్చిన విషయం విధితమే. ఈ విషయంపై వ్యతిరేక దిశలో ఆదివాసుల హక్కులకు భంగం కలిగించే లాగా మావోయిస్టుల ప్రవర్తన ఉందని ఆదివాసి యువజన సంఘం పేరుతో గోడ పత్రికలు చూడడంతో ఆదివాసి గుడాల్లో గుబులు మొదలైంది. గోడ పత్రికలో ఇంకెన్నాళ్లు మీ అరాచకాలు ఆదివాసి ప్రజలు తిరగబడే రోజులు ఆసన్నమైనాయని తెలపడం గ్రామాల్లో చర్చనీయాంశమైంది. అసలు ఆదివాసి యువజన సంఘం నాయకులు ఎవరు? గోడ పత్రికలు ఎవరు అతికించారు అంటూ ప్రజలు గుసగుసలాడుతు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇది ఇలా ఉండగా కొంతమంది ఈ కరపత్రాలకు పోలీసు వారి హస్తముంటుందని మాట్లాడుకునేవారు లేకపోలేరు. ఏది ఏమైనా ఆదివాసి గిరిజన గ్రామాల్లో అలజడి మొదలైందని చెప్పవచ్చు.

# నేడు సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్పి భేటీ

- ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేయనున్న రేవంత్



హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : ఈ నెల 15న మంగళవారం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు. శంషా బాద్‌లోని నోవాటెల్‌లో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు సమాచారమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రాధాన్యం సంతరించుకున్న సందర్భంలో కాంగ్రెస్ శాసనసభ పక్షం కీలక సమావేశం జరపడం కీలకంగా మారింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ శాసనపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు కీలక ప్రజాహిత పథకాలపై సమీక్ష జరుగనుంది. ఈ సీఎల్పీ సమావేశంలో భూభారతి పథకం, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు పథకం, ఎస్సీ అండ్ ఎస్టీ వర్గీకరణ క్యాటగరైజేషన్ పై చర్చించనున్నారు. ఈ విషయాలే కాక , రాష్ట్రంలో నెలకొన్న ఇతర ప్రాధాన్యమైన అంశాలపై కూడా ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అభిప్రాయాలు పంచుకోనున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశర చేయనున్న ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో విశేష ప్రాధాన్యం కలిగినదిగా భావిస్తున్నారు.

# సన్నబియ్యంతో ఊరంతా పండగ

- వచ్చిన బియ్యంతో వండి వార్చిన ఇల్లాలు
- అందరికీ కడుపారా భోజనం పెట్టిన లక్ష్మి
- సిద్దిపేట జిల్లా ఘటనపై సిఎం రేవంత్ ఆనందం
- ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్



హైదరాబాద్, ఏప్రిల్14 (జనంసాక్షి) : ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో సంతోషంలో ఓ ఇల్లాలు తన చుట్టుపక్కల వారికి బంతి భోజనం పెట్టి ఆనందాన్ని ప్రకటించింది. ఇది కాస్తా సిఎం రేవంత్ దృష్టిలో పడడంతో ఆయన ఆ ఇల్లాలును అబినందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీ అమల్లోకి వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల భద్రాచలంలో సిఎం ఒ పేద ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం రుచి చూశారు. తాజాగా సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా తన చుట్టుపక్కల వారికి బంతిభోజనం పెట్టింది. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళకు రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చింది. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. అంతటితో ఆగకుండా తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టింది. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ తెలియజేశారు. 'సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మికి నా ప్రత్యేక అభినందనలు. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మి చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.

# రౌడీషీటర్ దారుణ హత్య

హైదరాబాద్, ఏప్రిల్14 (జనంసాక్షి) : హైదరాబాద్ పాతబస్తీలో ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని నడిరోడ్డుపై కత్తులతో పొడిచి హత్యచేశారు. ఫలక్‌నుమా రౌడీ షీటర్ మసీయుద్దీన్‌ను గుర్తు తెలియని వ్యక్తి హత్యచేశారు. ఆదివారం రాత్రి రెయిన్ బజార్‌లో అతనిపై కత్తులతో దాడిచేసి చంపేశారు. అయితే పాత కక్షల కారణంగా అతడి ప్రత్యర్థులే యుద్దీన్‌ను హత్యచేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కాగా, మసీయుద్దీన్‌కు మూడు రోజుల క్రితమే పెండ్లి అయినట్టు తెలుస్తున్నది.

# ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

- మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి



హైదరాబాద్, ఏప్రిల్14 (జనంసాక్షి) : అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం చేశామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేద.. తమ ప్రభుత్వం వచ్చాకే వర్గీకరణ పూర్తైందని అన్నారు. సోషల్ జస్టిస్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనే దానికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కేబినెట్ కమిటీ-వేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిస్పాక్షింగా రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ-రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ

# దేవుడి గుళ్లపై అన్యమత రాతలు

- ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడి



శ్రీకాకుళం, ఏప్రిల్14 (జనంసాక్షి): శ్రీకాకుళం జిల్లా జలుమూరులో గుడి గోడలపై అన్యమత ప్రచార రాతలకు సంబంధించి ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్పందించారు. జలుమూరు మండలంలో నాలుగు గుళ్ల పైన అన్యమత సూక్తులు, గుర్తులు రాశారని.. టెక్నికల్ టీమ్స్ తో పాటు తొమ్మిది బృందాలును ఏర్పాటు చేసి విచారణ చేశామన్నారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ముగ్గురు నిందితులు పగోటి ఈశ్వరరావు (బుడితి గ్రామం), మామిడి అజయ్ (కాకినాడ జిల్లా), చందక దేవుడు నాయుడు (బుడితి గ్రామం) అని తెలిపారు. చందక దేవుడు బుడితిలో పాస్టర్ గా పని చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి 9:30 నుంచి 11 మధ్య రెక్కీ నిర్వహించారని.. బైక్స్ పెయింట్ చేయటానికి ఉపయోగించే పెయింట్ తో రాశారని వెల్లడించారు. అజయ్, ఈశ్వర్ రావు జాన్ పీటర్ అనే పాస్టర్ ప్రోద్భలంతో చేశారు.. యలమంచిలి లో కొత్త చర్చి కట్టేందుకు ప్లాన్ చేశారు.. దాన్ని అడ్డుకునేందుకు ఈ విధంగా చేశారు.. చర్చి కట్టేందుకు ఉన్న ల్యాండ్ దగ్గర క్రాస్ సింబల్ వేశారు.. ముగ్గురు కావాలనే చర్చ నిర్మాణాన్ని ఆపేందుకు ఇలా చేశారు.. మత ఘర్షణలకు ఎవరు ప్రోత్సహచకూడదు.. అలా చేస్తే వాళ్ళ పైన కఠిన చర్యలు తీసుకుంటాం. -టె-ంపుల్స్ దగ్గర సీసీ కెమెరాలు లేకపోవడం వలన కేసు చేదించడం లేట్ అయింది.. ప్రతి గుడి, చర్చ, మసీదుల దగ్గర ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్పష్టం చేశారు.

# బిజెపి ప్రభుత్వం దళిత పేద వర్గాల వ్యతిరేక ప్రభుత్వం

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ, పాదయాత్ర




స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : బిజెపి ప్రభుత్వం దళిత, పేద వర్గాల ప్రజల వ్యతిరేక ప్రభుత్వమని, భారత రత్నా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన గొప్ప రాజ్యాంగం వల్లనే భారత దేశంలో నేటికి ప్రజాస్వామ్యం పదిలంగా ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఏఐసిసి,పిసిసి ఆదేశాల మేరకు నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి, జిల్లా కోఆర్డినేటర్ లకావత్ దన్వంతి తో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ జెండా చేత పట్టుకొని పాదయాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ భారత దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అని పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయాల్లో అందరికీ సమాన అవకాశాలు అందించడానికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలియజేసారు. రాజ్యాంగ కల్పించిన రిజర్వేషన్లుతోనే నేను ఈ రోజు ఉపముఖ్యమంత్రి స్థాయికి ఎదగగలిగానని వెల్లడించారు. రిజర్వేషన్ల వల్లనే మనందరికి సమాన అవకాశాలు లభిస్తున్నాయన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు,అందరి ఆరాధ్యదైవం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ అంబెద్కర్ గారిని ప్రపంచ మేధావిగా గుర్తిస్తే కేంద్రంలో ని బీజేపీ ప్రభుత్వం అంబెద్కర్ ని అస్థాయిలో గుర్తించ డం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని, కుల వ్యవస్థను పాటిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని, అంబెద్కర్ ని గొప్ప నాయకుడిగా చూడలేకపోతున్నారని అన్నారు. భారత దేశంలో రోజు రోజుకు దళితుల పైన, బడుగు బలహీన వర్గాలపైన, మహిళల పైన, మైనార్టీల పైన దాడులు పెరుగుతున్నాయని, గాంధీని, అంబెద్కర్ ని అవమానిస్తున్నారని ఇది దేశానికి ఎంతమాత్రం మంచి ది కాదనిసూచించారు.అందుకే కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చూట్టార ని స్పష్టం చేశారు. ఆంగ్లేయులతో అహింసా పద్దతిలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయులు మహాత్మా గాంధీకి దేశంలో అవమానం జరుగుతుందని,ఇదిదుర్మర్గమైన చర్యఅన్నారు. శ్రీరాముడు అందరికీ దేవుడే కానీ దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన అంబెద్కర్ కూడా దేవుడని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళిత, పేదవర్గాల వ్యతి రేక ప్రభుత్వమని ఆరోపించారు. రాజ్యాంగంలోని రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.కేంద్రప్రభుత్వ విపరీత వైఖరి ని తిప్పికొట్టాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం ఒక పార్టీకో, ప్రాంతానికో సంబంధించింది కాదని ఇది బారత దేశ భవిష్యత్తుకు సంబంధించిన నినాదం అని వెల్లడించా రు.ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి, జిల్లా కోఆర్డినేటర్ లకావత్ దన్వంతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట శిరీష్ రెడ్డి, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి, పురమాని రజాక్ యాదవ్,గట్టు రమే ష్ గౌడ్, సింగపురం వెంకటయ్య, మారపాక వసంత్, నీల నరసింహులు, రాపోలు మధుసూదన్ రెడ్డి, నీల శ్రీధర్, ఐలోని సుధాకర్, చాడ రాజ్ కుమార్, నీల వెంకటేశ్వర్లు, యాకూబ్ పాషా, జీడి ప్రసాద్, గోనెల వెంకన్న, గోనెల ఎల్లయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భార్యను రోకలిబండతో బాదిన మొగుడు

- భార్యత మృతి..అడడ్డువ చ్చిన అత్తకు తీవ్ర గాయాలు
- నిందితుడుని అదుపులోకి తీసుకున్న పోలీసులు

సంగారెడ్డి, ఏప్రిల్14 (జనంసాక్షి) : కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, భార్యా భర్తల మధ్య మధ్య చిచ్చుపెడుతున్నాయి. దీని కారణంగా చావడమో లేదా చంపడమో చేస్తున్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. పటాన్ చెరు మండలం పెద్ద కంజర్ల గ్రామంలో దారుణ ఘటన వెలుగుచూసింది. ఓ భర్త భార్యపై విచక్షణా రహితంగా దాడి చేసి అంతమొందించాడు. అడ్డు వచ్చిన అత్తపై కూడా దాడికి పాల్పడ్డాడు. ప్రమీల(26) రమేష్ (32) ఇద్దరు భార్యాభర్తలు. కొంతకాలం వరకు సాఫీగానే సాగిన వీరి కాపురంలో కలహాలు మొదలయ్యాయి. భార్యభర్తల మధ్య మనస్పర్ధలతో గత కొంత కాలంగా భర్తకు దూరంగా వుంటుంది ప్రమీల. దీంతో ఆగ్రహానికి లోనైన భర్త రమేష్ భార్య ప్రమీలను రోకలిబండతో కొట్టి చంపాడు. అంతటితో ఆగకుండా అడ్డు వచ్చిన అత్త కవితపై దాడి చేశాడు. ఈ దాడిలో భార్య ప్రమీల అక్కడికక్కడే మృతిచెందింది. అత్త కవితకు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్నారు స్థానిక సీఐ వినాయక్ రెడ్డి, సిబ్బంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర గాయాలపాలైన అత్త కవితను సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించారు. నిందితుడు రమేష్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# ఇద్దరు దొంగల అరెస్ట్



ఖానాపూర్ ఏప్రిల్ 14 (జనం సాక్షి) : ఇటీవల ఆలయాల్లో జరిగిన చోరీకి సంబంధించి ఇద్దరు దొంగలను అరెస్టు చేసి సొత్తును స్వాధీనపరచుకున్నట్లు సిఐ అజయ్ తెలిపారు. సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఘటన వివరాలను సి ఐ వెల్లడించారు. ఇటీవల పట్టణ పొలిమేరలోని కొమరం భీమ్ చౌరస్తా వద్ద గల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం తాళాలు పగలగొట్టి వెండి తో పాటు హుండీ లోని బంగారు నగదును దొంగిలించారని అలాగే కొత్త తర్లపాడు గ్రామ శివారులో దారిని ఆనుకొని ఉన్న అగ్గిమల్లన్న ఆలయ తాళాలు పగలగొట్టి వెండి తో పాటు హుండీ లోని నగదు వెండిని దొంగిలించినట్లు వివరించారు. కామోజీ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టామని అన్నారు. హనుమకొండ జిల్లా కడిపికొండ గ్రామానికి చెందిన ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న మనుపాటి రాజు, పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని తెలుగువాడకు చెందిన బొజ్జ రాజశేఖర్ లను అదుపులోకి తీసుకొని విచరించినట్లు తెలిపారు. ఇరువురు మద్యానికి అలవాటు పడి డబ్బులు సరిపోక దొంగతనాలకు అలవాటు పడినట్లు గుర్తించామన్నారు. పట్టుబడ్డ ఇరువురి వద్ద నాలుగు గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండి, రూ.9000/లు నగదు, ఒక ఎక్సెల్ బైక్, ఒక సెల్ఫోన్ స్వాధీనపరచుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. సిఐ వెంట ఎస్సై రాహుల్ గైక్వాడ్ తోపాటు సిబ్బంది ఉన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370